www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

బుధవారం | 7-3-2018 | పేజీలు: 16 + 16 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 236 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: షష్ఠి రా. 2.01 తదుపరి సప్తమి; నక్షత్రం: విశాఖ రా. 10.34 తదుపరి అనూరాధ; వర్జ్యం: రా. 2.56-4.41; దుర్ముహూర్తం: మ. 12.03-12.50; అమృతఘడియలు: మ. 1.14-2.56; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.34; సూర్యాస్తమయం: 6.20 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

కోటా కొట్లాట



త్రిపురలోని బెలోనియాలో లెనిన్ విగ్రహాన్ని బుల్‌డోజర్‌తో కూల్చివేస్తున్న దృశ్యం; (ఇన్‌సెట్) తమిళనాడులోని వెల్లూరులో ధ్వంసమైన ద్రవిడ ఉద్యమ నేత రామస్వామి పెరియార్ విగ్రహం

త్రిపురలో లెనిన్ విగ్రహాల కూల్చివేత

చెలరేగిన హింస.. సీపీఎం కార్యకర్తలపై దాడులు

- ఇది బీజేపీ పనే: సీపీఎం.. ప్రధానికి ఫిర్యాదు
- లౌకిక శక్తులు చేతులు కలపాలి: ఏచూరి
- విదేశీయులవి ఇక్కడెందుకు: కేంద్ర మంత్రులు
- ఓ ప్రభుత్వం పడితే మరోటి తీసుంది: గవర్నర్
- లెనిన్ ఎందరినో చంపిన ఉగ్రవాది: స్వామి
- అవును.. మనం మారాల్సిందే: రాంమాధవ్
- ఇక పెరియార్ వంతు అన్న తమిళ బీజేపీ నేత

అగర్తల, మార్చి 6: త్రిపురలో బీజేపీ ప్రభుత్వం ఇంకా కొలువుదీరలేదు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఇంకా మాణిక్ సర్కారే కొనసాగుతున్నారు. అప్పుడే అక్కడ సిద్ధాంత రాద్ధాంతాలు మొదలయ్యాయి. దక్షిణ త్రిపుర జిల్లాలోని బెలోనియాలో

మిగతా 16వ పేజీలో...

తమిళనాడులో పెరియార్ విగ్రహం ధ్వంసం

పవర్ గ్రూప్‌లకు పవర్ కట్!

- తెలంగాణ జాగృతి శాఖలన్నీ రద్దు.. కవిత మళ్లీ లోక్‌సభకే పోటీ
- ఢిల్లీ బాటలో మంత్రి హరీశ్‌రావు.. అప్పటివరకు శాఖకే పరిమితం
- ఒక్క కేటీఆర్ చుట్టే పవర్ వైపై.. అధికార పార్టీలో విస్తృత ప్రచారం
- కేసీఆర్ 'జాతీయ' ప్రకటనతో రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలు



కోదాడ సభలో కేటీఆర్

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానంటూ సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనతో అధికార పార్టీలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో ఆయన తనయుడు, మంత్రి కేటీఆర్ అధికారానికి, రాబోయే రోజుల్లో ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి ఏ స్థాయిలోనూ అడ్డంకులు లేకుండా చేసే చర్యలు చాప కింద నీరులా సాగిపోతున్నాయనే చర్చ నడుస్తోంది. ఇందులో భాగంగానే టీఆర్ఎస్‌లో మిగిలిన పవర్ గ్రూప్‌లన్నింటికీ ఒక పద్ధతి ప్రకారం చెక్ పెట్టే ప్రక్రియ కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌తో కేసీఆర్ 2001లో టీఆర్ఎస్‌ను

మిగతా 6వ పేజీలో...

ఢిల్లీతో టీఆర్ఎస్ యుద్ధం

రిజర్వేషన్లపై అధికారం రాష్ట్రాలకే ఇవ్వాలని డిమాండ్



పార్లమెంటుఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలు

- ఒకే దేశం.. ఒకే నీతి కోసం డిమాండ్
- తొలుత గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన
- పార్లమెంట్‌లో ప్లకార్డులు చూపిన ఎంపీలు
- 2వ రోజూ సభను స్తంభింపజేసిన టీఆర్ఎస్
- వెల్‌లోనే టీడీపీ, తృణమూల్, అన్నాడీఎంకే
- వందమందికిపైగా నిరసనలూ, నినాదాలు
- క్షణం కూడా సాగని సభ.. రేపటికి వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రిజర్వేషన్లపై అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వాల్సిందేనని రెండో రోజూ టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో నినదించారు. ఒక దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ఒకే విధానం ఉండాలంటూ నిరసనను ఉద్ధృతం చేశారు. రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా రిజర్వేషన్ల విషయంలో మార్పులు చేసుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకే ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసనకు దిగారు. రెండో విడత బడ్జెట్ సమావేశాలు రెండో రోజు ప్రారంభం కావడానికి ముందే టీఆర్ఎస్ ఎంపీలు జితేందర్ రెడ్డి, బి.వినోద్‌కుమార్, కవిత, బూర నర్సయ్య గౌడ్,

మిగతా 6వ పేజీలో...

తెరపైకి సోనియా



- 13న ప్రతిపక్షాలతో విందు భేటీ
- మోదీ వ్యతిరేక కూటమే లక్ష్యం
- టీడీపీ, తృణమూల్ సహా పలు పార్టీలకు ఆహ్వానం

6

మేం కాంగ్రెస్ వెంటే



- పొత్తును ముందే ఖరారు చేసుకున్న జార్ఖండ్ పార్టీ
- రాహుల్- హేమంత్ సోరెన్ మధ్య కుదిరిన ఒప్పందం
- రెండు రోజుల్లోనే మాట మార్చిన జేఎంఎం నేత

6

మమత ఫోన్.. పచ్చి అబద్ధం



- కేసీఆర్ ఫోన్ చేశారు
- సోరెన్ కలుస్తాననడం అసత్యం
- కాంగ్రెస్ యాత్రతో ఓటమి భయం
- 'ఢిల్లీ' రాజకీయం పేరిట డ్రామా
- బీజేపీతో కేసీఆర్ కుమ్మక్కు: ఉత్తమ్

2

27 పీజీ సీట్లు పెరిగాయ్

- రాష్ట్రంలోని 4 వైద్య కళాశాలల్లో పెంపు
- నాన్‌క్లినికల్ కోర్సులకు ఎంసీఐ అనుమతి నిరాకరణ
- అధ్యాపకులు, మౌలిక వసతుల కొరతే కారణం

2



16

రాజకీయంగా బలి చేశారు

- ఏ ప్రశ్న అడిగినా కార్తి చెప్పే జవాబిదే!
- సీబీఐ కస్టడీ మరో 3 రోజులు పొడిగింపు

ఎగిసి.. పడ్డ సెన్సెక్స్

- గంటలోనే 430 పాయింట్లు డౌన్
- రూ.2 లక్షల కోట్ల సంపద కనుమరుగు
- 5 రోజుల్లో 4.3 లక్షల కోట్ల నష్టాలు
- కొచ్చర్, శిఖా శర్మకు ఎస్ఎఫ్ఐవో సమన్లు
- సమన్లతో వణికిపోయిన బ్యాంకింగ్ షేర్లు



12

భారత స్టాక్ మార్కెట్ బీటలువారుతోంది. మార్కెట్‌లో అమ్మకాల హోరు మంగళవారమూ కొనసాగింది. రోజంతా లాభాల్లో ఉన్న సెన్సెక్స్, నిఫ్టీ మధ్యాహ్నం 2.30 తరువాత గంటలో జరిగిన అమ్మకాల హోరుతో నేల చూపులు చూశాయి. సెన్సెక్స్ ఆ గంటలోనే 400 పాయింట్లు నష్టపోవడంతో మూడు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. మెహుల్ చోక్సీ నాయకత్వంలోని గీతాంజలి గ్రూపుకు ఇచ్చిన రూ.5,000 కోట్ల రుణాలపై ప్రశ్నించేందుకు తీవ్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఎస్ఎఫ్ఐఓ) ఐసీఐసీఐ బ్యాంక్ సీఈవో చందా కొచ్చర్, యాక్సిస్ బ్యాంక్ సీఈవో శిఖా శర్మలకు సమన్లు జారీ చేసిందన్న వార్తలు, బ్యాంకింగ్ షేర్లను భారీ నష్టాల్లోకి నెట్టాయి. ఇతర కారణాలు కూడా తోడవడంతో మంగళవారం ఒక్కరోజే ఇన్వెస్టర్లు దాదాపు రూ.2 లక్షల కోట్లు నష్టపోయారు. ఐదు రోజుల మార్కెట్ పతనాన్ని పరిగణనలోకి తీసుకుంటే స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ.4.3 లక్షల కోట్లు నష్టపోయినట్టు అంచనా.



మన నీళ్లపై కేంద్రం పెత్తనం

కావేరికి గోదారి!

- రాష్ట్రం వద్దంటున్నా బేఖాతరు
- ఇచ్చేది ఛత్తీస్‌గఢ్ నీళ్లేనని వాదన
- సర్వే ఒప్పందం కోసం ఒత్తిడి
- మోదీ సర్కారు ముసాయిదా
- రగిలిపోతున్న తెలంగాణ ప్రభుత్వం

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గోదావరి చిచ్చు రగులుతోంది. రాష్ట్రం వద్దంటున్నా... గోదావరి నీటిని కావేరికి తరలించడానికి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అడుగులు వేస్తున్నది. తెలంగాణ సర్కారు గోదావరి మీద ప్రాజెక్టులు నిర్మిస్తుంటే ఒక రకంగా లెక్కలు వేసి నీటి లభ్యత లేదని కొర్రీలు వేసిన కేంద్రం ఇప్పుడు ఖమ్మం జిల్లా అనికేపల్లి దగ్గర తమిళనాడు కోసం ప్రాజెక్టు కట్టడానికి నీటి లభ్యత పెరిగేవిధంగా కొత్త లెక్కలు చెబుతోంది.

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): నదుల అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా ఖమ్మం జిల్లా అనికేపల్లి వద్ద నిర్మించే బ్యారేజీ, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌ను రూపొందించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ డీపీఆర్ రూపకల్పన కోసం పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని తెలంగాణకు సూచించింది. ఒప్పందాన్ని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోపు పూర్తి చేయాలని కూడా స్పష్టం చేసింది. ఒప్పంద ముసాయిదా పత్రాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. రాష్ట్రం కోటాను తేల్చకుండా గోదావరి నీటిని తరలించడాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని పక్కన పెట్టాలని నిర్ణయించింది. కేంద్రానికి ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ లేఖ రాయాలని నిర్ణయం తీసుకుంది. నదుల అనుసంధానంలో భాగంగా గోదావరిలోని 247 టీఎంసీల నీటిని కావేరికి తరలించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఖమ్మం జిల్లా అనికేపల్లి వద్ద ప్రత్యేక బ్యారేజీని నిర్మించి, అక్కడి నుంచి నీటిని ఎత్తిపోసి, కృష్ణా బేసిన్‌లోకి తీసుకురానున్నారు. ఇలా

మిగతా 5వ పేజీలో...



కాంగ్రెస్‌లో వర్గ పోరు

- 'పాలమూరు' చిచ్చు ఉత్తమ్ మెడకు ఉచ్చు
- జైపాల్, డీకే మధ్య నలుగుతున్న నేత
- టీపీసీసీ చీఫ్‌కు తలనొప్పిగా నాగం అంశం
- ఒకే సామాజికవర్గం చేరికలపై బీసీల ఆగ్రహం
- వారిని తెచ్చేందుకు ముఖ్యనేత యత్నం
- జడ్చర్ల నుంచి పోటీకి నిలిపేలా పావులు
- ఎంపీ సీటు బీసీలకే ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాంగ్రెస్‌లో పాలమూరు పంచాయితీ రాజుకుంది. పార్టీలో పలువురు సీనియర్ నేతలు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఉండటంతో అక్కడ వర్గ పోరు తీవ్ర స్థాయిలో

మిగతా 5వ పేజీలో...



నాకు యమదర్శనం కావాలి



యమధర్మరాజు.. అనే పేరు వినగానే ప్రాణాలు భయంతో విలవిలలాడుతాయి. అయినా, మన ఇంట్లో జరిగే శుభాశుభ కార్యక్రమాలకు ఆయన్ను ఆహ్వానించి ఉపచారాలు చేస్తాం. ఆయన సాక్షాత్తూ సూర్యభగవానుని పుత్రుడు. నచికేతుని ద్వారా కఠోపనిషత్తును వెలువరించి వేదాంతసారాన్ని విశ్వానికి అందించిన గొప్ప వేదాంతి. పాండవాగ్రజుడైన ధర్మరాజు యముని వరమే. యముడికి సాధుసంయుతః, సంయమని పతిః, పితృగణస్వామి అనే బిరుదులున్నాయి. 'నృణాం పుణ్యకృతాం శుభావహ వపుః పాపేయసాం దుఃఖకృత్'.. అంటే యమదర్శనం కలిగినంతమాత్రానే పాపాత్ములు అసంకల్పితంగా మలమూత్రాదులను విడుదస్తారు. పాపులను భయపెట్టే యముడు.. ఆత్మజ్ఞానులు, భక్తులు, తపస్సంపన్నులు, పుణ్యాత్ములు, ధర్మపరాయణులు, భూతసేవాపరులతో మిత్రుడివలె వ్యవహరిస్తాడని గరుడపురాణం చెబుతోంది. అయితే.. 'భాభర్తి దండం దండాయ పాపినాం శుద్ధి హేతవే'.. అంటే యముడు దండధరుడై పాపులను శుద్ధిచేయబడిన బంగారంలాగా మార్చడానికి ప్రయత్నిస్తాడు తప్ప మరో తత్వం తెలియనివాడని దీని అర్థం. అట్టి ధర్మదేవత, సర్వజ్ఞుడు అయిన యమదర్శనం మరణాంతమున కలుగుగాక అని ప్రార్థించాలి. సత్సాంగత్యముతో ధర్మజీవితం గడిపి, నైతికంగా పరిఢవిల్లి రోగరహితంగా జీవించమని గరుడపురాణం ద్వారా బోధించిన వ్యాసులవారి ఆదేశం ప్రకారం నిష్కళంగా జీవించి.. మరణించాక యముని మిత్ర ఆతిథ్యం స్వీకరించి బ్రహ్మలోకానికి వెళ్లాలి.

- వేదాంతం జగన్నాథాచార్య

Paramjyothi
పరంజ్యోతి

లోకం తీరు



సార్ కోసమని 'ప్రత్యేకం'గా గుంటూరు మిర్చి వేసి చేశాను అంతే..

ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నిజామాబాద్	38.1	22.3
వరంగల్	38.0	20.0
ఖమ్మం	38.0	19.0
ఆదిలాబాద్	37.9	16.1
హైదరాబాద్	36.7	20.1



హింసను ప్రేరేపించడమే రవిశంకర్ లక్ష్యం

శ్రీశ్రీ రవిశంకర్‌కు రాజ్యాంగంపై నమ్మకం లేదు. అందరికన్నా తనే గొప్పోన్నని, తను ఏది చెబితే అది ప్రతి ఒక్కరూ వినాల్సిందేనని భావిస్తున్నారు. దేశంలో హింసాకాండను ప్రేరేపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. అందుకు ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేయాలి.

- అసదుద్దిన్ ఒవైసీ, లోక్‌సభ సభ్యుడు



ఎవరినీ బెదిరించడం లేదు

నేనెవరినీ బెదిరించడం లేదు. హెచ్చరిక చేస్తున్నానంతే. న్యాయస్థానం కనుక మందిరానికి వ్యతిరేకంగా తీర్పు చెబితే రక్తపాతం తప్పదు. తమకు వ్యతిరేక తీర్పు వస్తే ముస్లింలు న్యాయ వ్యవస్థపై నమ్మకం కోల్పోతారు. అందుకే ఇచ్చి పుచ్చుకోవడమే సమస్యకు పరిష్కారం.

- శ్రీశ్రీ రవిశంకర్, ఆధ్యాత్మిక గురువు

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.76.66	పాత ధర 68.40
కొత్త ధర రూ.76.66	కొత్త ధర 68.40
మార్పులేదు	మార్పులేదు



వెన్నెముకకు హెల్మెట్ రక్ష

వాషింగ్టన్, మార్చి 6: హెల్మెట్ పెట్టుకోండి.. ప్రాణాలు కాపాడుకోండి.. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్రవాహన చోదకులకు ప్రభుత్వం చెబుతున్న సలహా ఇది. తలకు దెబ్బ తాకకుండా హెల్మెట్ రక్షణగా నిలుస్తుంది. అయితే, దాని వల్ల మరో లాభం కూడా ఉందంటున్నారు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్ శాస్త్రవేత్తలు. ప్రమాదాలు జరిగినపుడు వెన్నెముకకు భారీ దెబ్బలు తగలకుండా హెల్మెట్ కాపాడుతుందని తెలిపారు. వెన్నుపూసలు దెబ్బతినకుండా రక్షణగా నిలుస్తుందని, అయితే, పూర్తి రక్షణ ఇస్తుందని చెప్పలేమని వెల్లడించారు. 2010-2015 మధ్య జరిగిన రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించిన వారు, ధరించనివాళ్ల డేటాను పరిశీలించగా హెల్మెట్ పెట్టుకున్నవాళ్ల వెన్నెముకకు గాయాలు తక్కువగా అయినట్టు తేలిందన్నారు.

బయోస్టాటిస్‌తో చావు వాయిదా

వాషింగ్టన్, మార్చి 6: ప్రమాదంలో మృతిచెందిన వారిని ఆస్పత్రికి తీసుకెళ్తే 'ఓ అరగంట లేదా ఓ గంట ముందు తీసుకొచ్చి ఉంటే బతికించేవాళ్లం' అని వైద్యులు అనడం మనం వింటూనే ఉంటాం. యుద్ధ భూమిలో సైనికులకు ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా ఎదురవుతుంటాయి. చావుకు, బతుకుకు మధ్య ఆ స్వల్పకాలం చాలా కీలకం. అందుకే, ఆ సమయంలో చావును వాయిదా వేసేందుకు 'బయోస్టాటిస్(జీవక్రియను నెమ్మదించేలా చేయడం)' అనే సరికొత్త విధానాన్ని అమెరికా డిఫెన్స్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ఏజెన్సీ అభివృద్ధి చేస్తోంది. శరీరంలో పరమాణు స్థాయి నుంచే జీవ రసాయన చర్య నిరంతరం జరుగుతుంది. ఎలాంటి అపాయం కలుగకుండా ఈ చర్యల వేగాన్ని తగ్గించేందుకు, ప్రొటీన్ల స్థాయిలో కణాల సామర్థ్యాలను నియంత్రించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పరిశోధకులు తెలిపారు.

పీజీ వైద్య విద్యలో పెరిగిన సీట్లు

- తెలంగాణలో 27, ఏపీకి ఒకే ఒకటి

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా 27 పీజీ వైద్యవిద్య సీట్లను భారతీయ వైద్యమండలి కేటాయించింది. గాంధీ ఆస్పత్రిలోని అనస్థీషియా విభాగంలో 2, పలమనరీలో ఒక సీటు పెరగ్గా.. కాకతీయ మెడికల్ కాలేజీలో ఒక డెర్మటాలజీ, గైనకాలజీ విభాగంలో 5, రేడియాజిస్టులు 3, ఈఎన్‌టీ ఒకటి, అప్తామాలజీ విభాగంలో ఒకటి పెరిగాయి. నిమ్స్‌లో అనస్తీషియాలో 6 సీట్లు పెరగ్గా, ఉస్మానియాలో ఈఎన్‌టీ 3, గైనకాలజీ విభాగంలో 4 సీట్లు పెరిగాయి. కాగా, దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో 72 కాలేజీల్లో కొత్తగా 600 పీజీ సీట్లు పెరగ్గా.. అందులో తెలంగాణకు 27 సీట్లు దక్కాయి. ఏపీలో మాత్రం ఒకే ఒక్క సీటు పెరిగింది. తెలంగాణలో అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఇప్పటివరకు 677 పీజీ సీట్లు ఉండగా తాజాగా 27 సీట్లు పెరిగాయి. ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో సదుపాయాలు మెరుగుపరచడంతోనే సీట్ల పెంపు సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో మరిన్ని వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. సీట్లు పెరగటానికి కృషి చేసిన అధికారులు, వైద్య సిబ్బందిని మంత్రి అభినందించారు.

కొత్త కోర్సులకు నో..

తెలంగాణలో పెరిగిన సీట్లన్నీ క్లినికల్ విభాగానివి కాగా.. నాన్ క్లినికల్ విభాగంలో కొత్త కోర్సులకు అధ్యాపకుల కొరతతో ఎంసీఐ కోతేసింది. నిజామాబాద్ మెడికల్ కాలేజీకి సంబంధించి ఎండీ అనాటమీ, మైక్రోబయోలజీ, కమ్యూనిటీ మెడిసిన్, పాథాలజీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ కోర్సులకు ఎంసీఐ అనుమతి నిరాకరించింది. అలాగే గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎండీ ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్, ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎండీ ఎమర్జెనీ మెడిసిన్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ కోర్సులకు అనుమతి లభించలేదు. అలాగే వరంగల్‌లోని కేఎంసీలో ఎండీ ఎమర్జన్సీ మెడిసిన్, ఇమ్యూ నో హెమటాలజీ కోర్సులకూ అనుమతిని నిరాకరించింది. అలాగే నిమ్స్ ఆస్పత్రికి కూడా ఎండీ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్, ఇమ్యూనో హెమటాలజీ కోర్సులకు అనుమతి లభించలేదు. కాగా, నాన్ క్లినికల్ విభాగాల్లో కొత్త కోర్సులు చేసేందుకు యువ వైద్యులు ఆసక్తి చూపడం లేదు.





బస్సు యాత్ర సందర్భంగా నిర్మల్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సభకు అధిక సంఖ్యలో హాజరైన జనం

మమత ఫోన్.. పచ్చి అబద్ధం

- బీజేపీతో కుమ్మక్కై కేసీఆర్ నాటకం : ఉత్తమ్
- కాంగ్రె‌స్‌కు పూర్వ వైభవం : జానారెడ్డి
- నిర్మల్, జగిత్యాలలో సాగిన బస్సు యాత్ర

నిర్మల్/నిజామాబాద్/జగిత్యాల, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు విషయంలో కేసీఆర్‌కు మమతాబెనర్జీ ఫోన్ చేసి అభినందించడం.. పచ్చి అబద్ధమని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ముందుగా మమతకు ఎంపీ కేశవరావు ఫోన్ చేసి కేసీఆర్ మాట్లాడతారని చెప్పగా, ఆ తర్వాత కేసీఆరే ఫోన్ చేసి మాట్లాడారని తెలిపారు. ఇదే విషయాన్ని బెంగాల్ పత్రిక 'టెలిగ్రాఫ్' ప్రచురిందని వెల్లడించారు. హేమంత్ సోరెన్ ఫోన్ చేశారని చెప్పడం మరో అసత్యమని, కాంగ్రె‌స్‌తోనే కలిసి నడుస్తానని ఢిల్లీలో ఆయన ప్రకటించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఛత్తీస్ గఢ్ సీనియర్ నేత అజిత్‌జోగి ఫోన్ చేశారని ప్రచారం చేసుకోవడం.. తప్పు దోవ పట్టించడమేనని తెలిపారు. ఫెడరల్ ఫ్రంట్ విషయంలో కేసీఆరే అందరికీ ఫోన్లు చేస్తూ పత్రికల్లో పతాక శీర్షికలకు ఎక్కుతున్నారని విమర్శించారు. నిర్మల్ జిల్లాలో మంగళ వారం ప్రారంభమైన బస్సు యాత్ర రాత్రికి జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో ఉత్తమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బస్సు యాత్ర మొదలు పెట్టగానే సీఎం కేసీఆర్ రూటు మార్చారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో థర్డ్‌ఫ్రంట్ అంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. బీజేపీతో కేసీఆర్ కుమ్మక్కైన విషయం ఇప్పటికే పలు సందర్భాల్లో బహిర్గతమైం దన్నారు. వచ్చే ఎన్ని కల్లో రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ మెజా రిటీ సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రూ.3వేల చొప్పున భృతి ఇస్తామని, పంట బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించే విధానం తీసుకొస్తామని ఉత్తమ్ ప్రకటించారు. కాంగ్రె‌స్‌కు పూర్వ వైభవం లభిస్తోందనడంలో సందేహం లేదని సీఎల్పీ నేత జానారెడ్డి అన్నారు. బంగారు తెలంగాణ పేరిట కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతోందని ధ్వజమెత్తారు. రాజ్యసభ సీటును సంతోష్‌కు కేటాయించడం అమరుల కుటుంబాలను కించపర్చడమేనన్నారు. మైనారిటీలను సీఎం కేసీఆర్ మోసం చేశారని సీనియర్ నాయకుడు షబ్బీర్‌అలీ ఆరోపించారు. కాగా, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్‌ప్రాజెక్టును నేతలు పరిశీలించారు. బస్సుయాత్రను అడ్డుకునేం దుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో ఆరోపించారు.

ఖుంటియా ఎక్కడ?



హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రామచంద్ర ఖుంటియా ఏమయ్యారు? బస్సు యాత్రలో ఎందుకు కనిపించడంలేదు? ఇది.. ప్రస్తుతం పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చ. బస్సు యాత్ర వెంటే ఉంటానని, టీఆర్ఎ‌స్‌ను గద్దె దింపడమే తమ అభిమతమని చెప్పిన ఖుంటియా.. ఆ తర్వాత కనిపించకుండా పోవడంపై కొందరు నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఖుంటియాను 'ఆంధ్రజ్యోతి' ఆరా తీయగా ఏఐసీసీ కార్యదర్శిగా తాను ఢిల్లీలో ప్లీనరీ పనుల్లో బిజీగా ఉన్నందుకే రాలేకపోయానని చెప్పారు. వీలైతే బుధ, గురువారాల్లో సభలకు వస్తానని స్పష్టం చేశారు. మరోవైపు బస్సు యాత్రకు ఇతర కీలక నేతలు గైర్హాజరు కావడంపై పార్టీలో చర్చ జరుగుతోంది.

వివేక్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు సీఎం హాజరు



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపీ గడ్డం వివేకానంద(వివేక్), సరోజ దంపతుల కుమారుడు వంశీ వివాహ రిసెప్షన్ మాదాపూర్‌లోని హైటెక్స్‌లో మంగళవారం జరిగింది. గవర్నర్ నరసింహన్ దంపతులు, సీఎం కేసీఆర్, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ పలువురు ప్రముఖులు విచ్చేసి వధూవరులు వంశీ, రోషిణిలను ఆశీర్వదించారు.

- మాదాపూర్/హైదరాబాద్

'సీపీఎస్ రద్దు'పై అసెంబ్లీలో తీర్మానం చేయాలి: జేఏసీ



సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికుల జేఏసీ నాయకులు

హైదరాబాద్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేసేందుకు ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు, కార్మికుల జేఏసీ డిమాండ్ చేసింది. పలు డిమాండ్లతో ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సకల ఉద్యోగుల మహాసభకు ఉద్యోగులు భారీగా హాజరు కావాలని పిలుపునిచ్చింది. 'సకల ఉద్యోగుల మహాసభ.. చలో సరూర్‌నగర్' పేరిట రూపొందించిన పోస్టర్‌ను జేఏసీ నేతలు మంగళవారం ఆవిష్కరించారు. జేఏసీ ఛైర్మన్ కారం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ కారణంగా 1.62 లక్షల మంది ఉద్యోగులు అభద్రతభావానికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు మమత, మహిపాల్‌రెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మఠం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

1.69 కోట్లతో గవర్నర్‌కు కొత్త బెంజ్ కారు



తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్‌కు తెలంగాణ ప్రభుత్వం కొత్త కారు సమకూర్చింది. రాజ్‌భవన్ విజ్ఞప్తి మేరకు రూ.1.69కోట్లతో మెర్సిడెస్ బెంజ్ ఎస్‌క్లాస్ 450కారును ప్రభుత్వం ప్రత్యేకంగా కొనుగోలు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. సాధారణ పరిపాలన శాఖ(ప్రొటోకాల్) అదనపు కార్యదర్శి అర్విందర్‌సింగ్ రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు స్వయంగా కొత్త కారును అప్పగించారు. ప్రస్తుతం గవర్నర్ బెంజ్ కారే వాడుతున్నారు. ఐదేళ్ల కిందట కొనుగోలు చేసిన ఈ కారుకు రిపేర్లు వస్తుండటంతో కొత్త కారును కొనుగోలు చేయాలని రాజ్‌భవన్ అధికారులు ప్రభుత్వానికి 10 నెలల కిందట లేఖ రాశారు.

- ఆంధ్రజ్యోతి, హైదరాబాద్

నాలుగేళ్లలో 20 సబ్జెక్టుల్లో ఫెయిల్

- మనస్తాపంతో ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



సరూర్‌నగర్/హైదరాబాద్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అర్థం కాని పాఠాలు.. పేరుకుపోతున్న సబ్జెక్టులు.. నాలుగేళ్లలో ఏకంగా 20 సబ్జెక్టుల్లో ఫెయిలైన పరిస్థితి! దీంతో తీవ్ర ఒత్తిడికి గురైన ఆ ఇంజనీరింగ్ విద్యార్థి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్ రాచకొండ కమిషనరేట్ మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున ఈ విషాదం జరిగింది. మంచిర్యాల జిల్లా ఆర్కేపురం ప్రాంతానికి చెందిన విద్యార్థి కె.విక్రమ్(21) మీర్‌పేటలోని టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈసీఈ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం రాత్రి పొద్దుపోయాక మీర్‌పేటలోని ఓ స్నేహితుడి గదిలో మిత్రులతో కలిసి పార్టీ చేసుకున్నాడు. అనంతరం స్నేహితుడి బైక్ తీసుకుని మీర్‌పేటలోని మణికంఠనగర్ కాలనీలో నివసించే అజయ్ అనే స్నేహితుడి గదికి వెళ్లాడు. 3.20గంటల ప్రాంతంలో ప్రశాంత్ అనే మరో స్నేహితుడి ఫోన్‌కు.. 'ఐ యామ్ గోయింగ్ టు డై రా మామా' అంటూ మెసేజ్ పెట్టాడు. తన బంగారు గొలుసు పోయిందని నాన్నకు అబద్ధం చెప్పానని.. వాస్తవానికి దాన్ని తాకట్టు పెట్టానని, విడిపించి నాన్నకు అందజేయాలని కోరాడు. అనంతరం మూడో అంతస్థు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

ప్రేయసిని చంపి.. పెళ్లిపీటలెక్కాడు!

పెళ్లి చేసుకుంటానని నమ్మించి హత్య.. వ్యవసాయ బావి వద్ద పూడ్చేసిన ఘోరం

- వివాహానికి అడ్డుపడుతోందని యువకుడి దారుణం..
- ఆ మరుసటి రోజే మరో యువతితో మనువు



భార్గవి (ఫైల్)



పూడ్చిపెట్టిన మొరం నుంచి వెలికితీసిన భార్గవి మృతదేహం

యాదాద్రి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఆమె అతడిని ప్రాణానికి ప్రాణంగా ప్రేమించింది! అతడితో తన బంగారు భవిష్యత్తును ఊహించుకుంది. అతడేమో ఆమెను ఘోరంగా వంచించాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసినందుకు ఆమెను దారుణంగా హత్యచేశాడు! అంతేకాదు.. ఆ మరుసటి రోజే మరో అమ్మాయి మెడలో తాళి కట్టాడు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిందీ ఘోరం. మోత్కూరుకు చెందిన బొడ్డుపల్లి లక్ష్మయ్య కూతురు భార్గవి (23) డిగ్రీ వరకు చదివింది. ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలోని ఓ ఆస్పత్రిలో పని చేస్తోంది. బుజిలాపురం గ్రామానికి చెందిన కాసగాని సత్తయ్య కుమారుడు నరేందర్ అలియాస్ నరేశ్ కొన్నాళ్లు ఓ పెట్రోలు పంపులో పని చేసి మానేశాడు. కులాలు వేరైనా ఇద్దరూ ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. నరేందర్‌కు నాలుగేళ్ల క్రితమే వివాహమైంది. ఏవో కారణాలు చెప్పి.. పెళ్లయిన 15రోజులకే ఆమెను వదిలించుకున్నాడు. అయినా నరేందర్‌ను భార్గవి నమ్మింది. తనను పెళ్లిచేసుకుంటాడని ఆశించిన ఆమెకు నరేందర్ మరో అమ్మాయితో వివాహానికి సిద్ధమవడం కలిచివేసింది. నరేందర్ కుటుంబ సభ్యులు మరో యువతితో ఆదివారం (ఈనెల 4న) పెళ్లిని నిర్ణయించారు. దీనిపై భార్గవి.. నరేందర్‌ను నిలదీసింది. పెద్దలకు తెలియకుండా పెళ్లిచేసుకుందామంటూ నమ్మించిన నరేందర్.. శనివారం భార్గవిని బుజిలాపురం సమీపంలోని తన వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెను హత్యచేసి, వ్యవసాయ బావి వద్దగల మొరం కుప్పలో గోతి తవ్వి పూడ్చి వేశాడు. ఏమీ తెలియనట్టుగా ఇంటికి వచ్చి ఆదివారం పెద్దలు కుదిర్చిన యువతి మెడలో తాళికట్టాడు. భార్గవి తండ్రి లక్ష్మయ్య.. తన కూతురు కనిపించడంలేదని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నరేందర్‌పైనే ఆయన అనుమానం వ్యక్తం చేయడంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తన పెళ్లికి అడ్డుగా ఉండడంతోనే భార్గవిని హత్య చేసినట్టు విచారణలో నరేందర్ అంగీకరించాడు. తన వ్యవసాయ బావివద్ద గల మొరం గడ్డ వద్ద గుంతతీసి మృతదేహాన్ని పాతిన ప్రదేశాన్ని చూపెట్టాడు. మంగళవారం పోలీసులు ఆ ప్రదేశంలో తవ్వి భార్గవి మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు నరేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. చౌటుప్పల్ ఏసీపీ రమేశ్, రామన్నపేట సీఐ శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు.



పెళ్లి పీటలపై నరేందర్

పీసీసీ కార్యదర్శిగా తడక కల్పన

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా తడక కల్పన నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గాంధీభవన్ కేంద్రంగా ఎల్‌డీఎంఆర్‌సీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న కల్పన 2013 నుంచి పార్టీలో క్రియాశీలంగా ఉన్నారు. పీసీసీ కార్యదర్శిగా తనను నియమించిన ఉత్తమ్‌కుమార్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

భారత శాంతి దూతలుగా..
కల్యాణ సుందరం, స్వామినాథన్

- అవార్డులు అందజేసిన వరల్డ్ పీస్ సొసైటీ
- తొలిసారిగా వరంగల్ నుంచి చెన్నైకి వేదిక



కల్యాణ సుందరానికి 'భారత శాంతి దూత' పురస్కార ప్రదానం

చెన్నై, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ శాంతి కాంక్షిస్తూ వరంగల్‌కు చెందిన వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ అందజేస్తున్న ప్రతిష్ఠాత్మక 'భారత శాంతి దూత' పురస్కారాలను 2016 ఏడాదికిగాను అంతర్జాతీయ బాలల సంక్షేమ సంఘం స్థాపకులు పాలెం కల్యాణ సుందరం, 2017 ఏడాదికిగాను వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అందుకున్నారు. చాలా ఏళ్లుగా ఈ పురస్కారాలను అంతర రాష్ట్ర వ్యక్తులకే ప్రదానం చేస్తూ రాగా, జాతీయ స్థాయిలో మొదటిసారిగా కల్యాణసుందరం, ఎంఎస్ స్వామినాథన్‌లకు ప్రకటించారు. తొలిసారిగా వరంగల్ వెలుపల..అంటే చెన్నైలోని మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ సహకారంతో మెరీనా తీరంలోని రజతోత్సవ ప్రాంగణంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కల్యాణసుందరానికి 'భారత శాంతి దూత' పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనారోగ్యం కారణంగా స్వామినాథన్ రాలేకపోవడంతో సొసైటీ అధ్యక్షులు మహ్మద్ సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఏఏ సిద్దిఖీ, ప్రొఫెసర్ సురేశ్‌లాల్ స్థానిక తరమణిలోని ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కే వెళ్లి పురస్కారాన్ని అందజేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రాజాపేట, మార్చి 6 : అప్పుల బాధ ఒక రైతు ప్రాణం తీసింది. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బింగి అయిలయ్య (52)కు ఐదెకరాల భూమి ఉంది. లక్ష రూపాయలు పెట్టి ఆరు బోర్లు వేసినా నీరు పడలేదు. దీంతో కంది, మొక్కజొన్న పంటలు ఎండి పోయాయి. ముగ్గురు కుమార్తెల పెళ్లిళ్ల కోసం అప్పులయ్యాయి. సుమారు రూ.15 లక్షల వరకు అప్పులు కావడంతో ఇటీవలే రెండెకరాల భూమి విక్రయించినా అప్పులు తీరక పోవడంతో మంగళవారం వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు.

కన్నుల పండువగా రాజన్న రథోత్సవం


వేములవాడలో శ్రీస్వామివారల రథోత్సవం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆది దంపతులు శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి వారి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. శివకల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రధానమైన రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రంగు రంగుల పూలు, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన రథాలపై పార్వతీ రాజరాజేశ్వరస్వామి, శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పట్టణ వీధుల్లో ఊరేగించారు.అంతకుముందు ముందు అర్చకులు రథ ప్రతిష్ట, రథ హోమం, రథ బలి నిర్వహించారు.


\- వేములవాడ

లిమ్కా రికార్డ్స్‌లో 'బాల వికాస'



కాజీపేట టౌన్, మార్చి 6: వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట ఫాతిమానగర్ కేంద్రంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న 'బాల వికాస' సాంఘిక సేవా సంస్థ లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. హైదరాబాద్‌ని ఎల్‌బీ స్టేడియంలో గత ఏడాది జూన్ 23న బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి 10,252 మంది వితంతువులు వచ్చారు. ఇలా ఒకే వేదిక మీదకి 10వేల మందికి పైగా వితంతువులు రావడంతో లిమ్కా బుక్ వారు రికార్డుగా నమోదు చేసుకున్నారు.

ఎన్నాళ్లీ ఎదురుచూపులు!


శ్రీశైలం ప్రాజెక్టు

కొలువుల కోసం 40 ఏళ్లుగా.. శ్రీశైలం నిర్వాసితుల దైన్యం

- తెలంగాణలో అమలుకు నోచుకోని జీవో 98
- ఉద్యమం బాట పట్టనున్న బాధితులు
- ఏపీలో జీఓ అమలు చేసిన ప్రభుత్వం

వనపర్తి, మార్చి 6 : వారంతా రైతులే. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం వదులుకున్నారు. మూడు పుష్కరాలు వచ్చి పోయాయి. మరోతరం పుట్టుకొచ్చింది. వాళ్లూ పెద్దయ్యారు. ఇంటికో ఉద్యోగం హామీకి 32 ఏళ్లు పూర్తి అయ్యింది. లబ్ధిదారుల్లో కొందరు చనిపోగా.. మరికొందరికి 60 ఏళ్లు పూర్తయ్యాయి. అటు ఏపీ ప్రభుత్వం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తుంటే.. ఇటు తెలంగాణ ప్రభుత్వం మాత్రం దీని ఊసే ఎత్తడం లేదు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం.. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కృష్ణా పరివాహక ప్రాంతం నల్లరేగడి భూములు, పచ్చని పంట పొలాలలో కళకళలాడేవి. శ్రీశైలం ప్రాజెక్టు ఒక్కసారిగా ముంచేసింది. ప్రాజెక్టు ఏర్పాటుతో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన 67 గ్రామాలు బ్యాక్ వాటర్‌లో మునిగాయి. 48 వేల హెక్టార్ల సారవంతమైన భూములను కోల్పోయి.. సుమారు 11,191 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని పంపిణీ చేసింది. పొరుగు రాష్ట్రమైన ఏపీలో జీవో 98 అమలుకు అక్కడి ప్రభుత్వం ఇటీవల ముందడుగు వేసింది. నిర్వాసితుల జాబితా సేకరించిన అధికారులు.. పది రోజుల క్రితం 483 మందికి ఉద్యోగాలు సైతం కల్పించారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని బాధితులు మళ్లీ ఉద్యమం బాట పట్టాలని యోచిస్తున్నారు. జోగుళాంబ జిల్లా ఆలంపూర్ నుంచి పోరాటం చేసేందుకు సమాయత్తం అవుతున్నారు.

ఆశలన్నీ జీవో 98 పైనే..

అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నిర్వాసితులను ఆదుకునేందుకు జీఓ 98ని విడుదల చేశారు. బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటివరకు 176 మందికి ఉద్యోగాలు లభించాయి. వీరిలో 45 మంది రెగ్యులర్ ఉద్యోగాలు కాగా.. మిగిలిన 131 మంది ఔట్ సోర్సింగ్ విధానంలో లష్కర్లుగా పనిచేస్తున్నారు.

తెలంగాణలో పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకుని, కొలువులు ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం మొదట్లో హామీ ఇచ్చింది. జీవో 98ను అమలు చేసి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ఉమ్మడి జిల్లా నిర్వాసిత కమిటీ ఆధ్వర్యంలో 2015లో మహబూబ్‌నగర్‌లో 122 రోజుల పాటు నిరాహార దీక్షలు చేశారు. అప్పట్లో మంత్రులు హరీశ్‌రావు, జూపల్లి కృష్ణారావులు నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చినా నెరవేరలేదు.

ఉద్యోగాలు ఇవ్వాల్సిందే..



ఏపీలో ఇచ్చినట్లు 98 జీవో ప్రకారం తెలంగాణలో కూడా ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి. ఉద్యోగానికి అర్హతలేని కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలి. జీవో 98ను అమలు చేసేవరకు పట్టు వీడం. మరో ఉద్యమం చేపట్టడానికి సిద్ధమవుతున్నాం.

\- దామోదర్‌రెడ్డి, నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు

ఆంధ్రప్రదేశ్‌లోనే మేలు..



శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం చేయడంలో ఏపీ రాష్ట్రమే మేలు. అధికారులే స్వయంగా నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి అవార్డు ఉన్నవారిని గుర్తించి ఉద్యోగాలు ఇస్తున్నారు. ఉన్న భూమి కోల్పోయి ఉపాధి లేక వనపర్తిలో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాం.

\- రమణారెడ్డి, క్యాతూరు, అలంపూరు, జోగుళాంబ జిల్లా

దీక్షలు చేసినా ఫలితం లేదు



శ్రీశైలం నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని 2015లో వంద రోజులకు పైగా దీక్షలు, చేసి అసెంబ్లీ వరకు పాదయాత్ర చేపట్టినా న్యాయం జరగలేదు. పలుమార్లు సీఎంను కలవాలని వెళ్లినా అవకాశం దక్కలేదు. పక్క రాష్ట్రాన్ని చూసైనా 98 జీవోను అమలు చేయండి

\- శ్రీధర్, పెద్దమారూరు, వనపర్తి జిల్లా

అలంపూర్ అభివృద్ధికి ఆద్యుడు 'గడియారం'

- ప్రభుత్వ సలహాదారు రమణాచారి



సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్

రవీంద్రభారతి/హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఉన్న ఏకైక శక్తిపీఠం అలంపూర్ పుణ్యక్షేత్ర అభివృద్ధికి అనునిత్యం కృషి చేసిన మహనీయుడు గడియారం రామకృష్ణశర్మ అని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. ఆంధ్రసారస్వత పరిషత్తు వ్యవస్థాపక సభ్యుడిగా పరిషత్తు నిర్మాణానికి శక్తివంచన లేకుండా పనిచేశారని గుర్తుచేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తులో మంగళవారం డాక్టర్ గడియారం రామకృష్ణ శర్మ శతజయంత్యుత్సవ వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ సారస్వత మూర్తులను స్మరించుకోవడంలో ఇన్నాళ్లు వెనకబడ్డామని అన్నారు. తాను నాగర్‌కర్నూల్ ఆర్డీవోగా ఉన్నప్పుడు గడియారం రామకృష్ణశర్మ అలంపూర్ ఆలయ మహత్యానికి కృషి చేసిన విధానాన్ని వివరించారు. రామకృష్ణ ప్రభావం వలనే తెలంగాణ శక్తిపీఠం వెలుగులోకి వచ్చిందన్నారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గడియారం రామకృష్ణ శర్మ తెలంగాణ విశిష్టత చాటారని అన్నారు. సాహిత్య, పరిశోధన కృషి తెలంగాణ సమాజానికి దోహదం చేశారన్నారు. ప్రభుత్వం గడియారం రామకృష్ణశర్మకు తగిన గుర్తింపునివ్వాలని కోరారు. సాహిత్య, పరిశోధన, చరిత్రతో పాటు రైతాంగ పోరాటలు చేసిన యోధుడని గుర్తుచేశారు. రైతు నాయకుడిగా పేరు తెచ్చుకున్న మహనుభావుడని అన్నారు. భాష, సాహిత్య వికాసం కోసం ఏర్పాటు చేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తు పేరును తెలంగాణ సారస్వత పరిషత్తుగా ఎందుకు మార్చాల్సి వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ భాషా సాహిత్య లక్ష్యం కోసం పని చేసిన బుద్దిజీవులను కూడగట్టి ఒక విద్యాత్మకసంస్థగా సారస్వత పరిషత్తు వెలగాలని కె.శ్రీనివాస్ ఆకాంక్షించారు. సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ చదువుతో నిమిత్తం లేకుండా అపారమైన ఖ్యాతిని ఆర్జించిన మహనీయుడు రామకృష్ణశర్మ అన్నారు. కార్యక్రమంలో గడియారం రామకృష్ణశర్మ కుమారుడు భార్గవశర్మ, సాహితీవేత్త గిరిజా మనోహరబాబు, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం 16 కోట్ల పనిదినాలు

- వచ్చే ఏడాది 'ఉపాధి'పై కసరత్తు
- ఉపాధి కల్పనపై కేంద్రం మార్గదర్శకాలు

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్)పై ఈసారి రాష్ట్ర ప్రభుత్వం భారీగానే ఆశలు పెట్టుకుంది. 2018-19లో కనీసం 16 కోట్ల పనిదినాలను సాధించాలనే లక్ష్యంతో ఉంది. కేంద్ర మార్గదర్శకాలతో రాష్ట్ర ఆశలు ఫలిస్తాయా? కేంద్రం ఎంత మేరకు పనిదినాలను కేటాయించనుంది అన్నది సంశయంగా మారింది. రాష్ట్రంలో ఏటా సగటున రూ.3వేల కోట్లకు పైగా ఉపాధి పథకం కింద ఖర్చు చేస్తున్నారు. పనిదినాల పరంగానూ ఏటా 10 కోట్లను దాటుతున్నారు. కేంద్రం కేటాయించిన పనిదినాల లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా అధిగమిస్తూనే ఉంది. 2017-18లో కేంద్రం 10 కోట్ల పని దినాలను కేటాయించింది. ఈ లక్ష్యం మొదటి 8నెలల్లోనే పూర్తికావడంతో అదనంగా 2 కోట్ల పనిదినాలను సాధించుకుంది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో కనీసం 16 కోట్ల పనిదినాలను సాధించేలా ప్రణాళికలు రూపొందించింది. ఈనెల 12న ఢిల్లీలో జరిగే సమావేశంలో రాష్ట్ర అధికారులు తమ ప్రతిపాదనలను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖాధికారులకు వివరించనున్నారు. పనిదినాలను కేటాయింపులో గతంలో పనితీరును కూడా కేంద్రం పరిగణనలోకి తీసుకుని, దీనిపై ఆయా రాష్ట్రాలిచ్చే నివేదిక ఆధారంగానే పనిదినాల లక్ష్యాలను కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. కడచిన మూడేళ్లలో సాధించిన పురోగతి, నిధులు ఖర్చు చేసిన తీరును కేంద్రం పరిగణనలోకి తీసుకుంటోంది.

నెలవారీగా ప్రతిపాదన

ఉపాధి పనిదినాల లక్ష్యాలను నెలవారీగా కూడా ప్రతిపాదించాలని కేంద్రం ఆదేశించింది. ఏప్రిల్ నుంచి 2019 మార్చి వరకు ఏ నెలలో ఎన్ని పని దినాలు అవసరం? ఇందుకు ఎన్ని పనులు ప్రతిపాదిస్తున్నారు? ఇప్పటికే చేపట్టిన పనులు పూర్తి చేసేందుకు చేస్తున్న ప్రతిపాదనలను నెలవారీగా పొందుపర్చాలని కేంద్రం ఆదేశించింది. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారు లు ఉపాధి పథకం లేబర్ బడ్జెట్‌పై ప్రతిపాదన లు సిద్ధం చేశారు.

బిడ్డలతో సహా మహిళ ఆత్మహత్యా యత్నం

- తల్లి, చిన్న కుమార్తె మృతి
- పెద్ద కుమార్తె పరిస్థితి విషమం

నేరెడుగొమ్ము, మార్చి 6: కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి లోనైన తల్లి, తన ఇద్దరు కుమార్తెలకు పురుగుల మందు తాగించి తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో తల్లి, చిన్నకూతురు మరణించారు. బొమ్ము అచ్చయ్యకు రాములమ్మతో 18 ఏళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు శ్రీలత, రేణుక అనే కుమార్తెలతో పాటు కుమారుడు రాజు ఉన్నారు. అచ్చయ్య అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో తరచూ దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దేవరకొండ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శ్రీలతను, 5వ తరగతి చదువుతున్న రేణుకను మంగళవారం బయటకు తీసుకొచ్చింది. దేవరకొండలోనే పిల్లలకు పురుగుల మందు తాగించి తానూ తాగింది. గ్రామస్థులు ముగ్గురిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాములమ్మ (36), చిన్న కుమార్తె రేణుక మృతి చెందారు. పెద్దకుమార్తె పరిస్థితి విషమంగా ఉంది.

ఎందుకింత తాత్సారం?

లోక్‌పాల్ నియామకం విషయంలో ఒక్క విషయం స్పష్టంగా అర్థమవుతోంది. లోక్‌పాల్‌ను నియమించాలంటే పాలకులకు చాలా నైతికస్థైర్యం కావాలి. అవినీతి వ్యతిరేక పోరాటయోధులమని గొంతుచించుకుంటున్నవారితో సహా రాజకీయనాయకులెవ్వరూ ఈ తరహా వ్యవస్థలను సృష్టించడానికి తమకు తాముగా సిద్ధపడరు. ప్రభుత్వ చర్యలను నిశితంగా గమనిస్తూ, అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తూ, ప్రజావేగులు అందించిన సమాచారం ఆధారంగా ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిత్యమూ డేగకళ్ళతో ప్రభుత్వ నిర్ణయాలను పరీక్షించే వ్యవస్థలను సృష్టించడానికి పాలకులకు చేతులు రావు. అధికారంలోకి వచ్చిన తరువాత తమను ప్రశ్నించేవారినీ, నిలదీసేవారినీ సహించలేని స్థాయికి అప్రజాస్వామిక ధోరణులు పెరిగిపోయిన తరువాత, తమ నిర్ణయాలను సమీక్షించేవారినీ, తీర్పరులను తమకు తాముగా సృష్టించడానికి మనసొప్పదు. కాంగ్రెస్ ఏలుబడిలో అవినీతి పెచ్చరిల్లినప్పుడూ, అన్నాహజారే ఒక మహాద్భుతమైన ప్రజా ఉద్యమాన్ని సృష్టించినప్పుడూ అందరికంటే ఎక్కువగా గొంతుచించుకున్నవారే ఇప్పుడు లోక్‌పాల్ నియామకాన్ని సాధ్యమైనంత కాలం నానబెట్టాలనుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు.

ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టును తరుముతున్నారు కనుక, సర్వోన్నతన్యాయస్థానం ప్రభుత్వం వెంటపడుతున్నది కాబట్టి నాలుగేళ్ళుగా ఉలుకూ పలుకూ లేకుండా పడివున్న ఈ వ్యవహారంలో ఈ మాత్రమైనా కదలిక వచ్చింది. ఎంత వరకూ వచ్చింది? అంటూ సుప్రీంకోర్టు నిలదీసినప్పుడల్లా పాపం అటార్నీ జనరల్ ఇదిగో అదిగో అంటూ ఏదో చెప్పుకుంటూ కాలం నెట్టుకురావాల్సి వస్తున్నది. క్షేత్రస్థాయిలో పెద్ద కదలిక లేనప్పుడు ఆయన మాత్రం చేయగలిగేదేమీ ఉండదు. సత్వరమే లోక్‌పాల్ నియామకాన్ని పూర్తి చేయండి అంటూ గత ఏడాది ఏప్రిల్‌లోనే సుప్రీంకోర్టు శాసించినా ఈ వ్యవహారంలో కదలికలేకపోవడంతో చివరకు ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారాస్త్రాన్ని ప్రయోగించారు. సార్వత్రిక ఎన్నికల తరువాత తగినంత సంఖ్యాబలం లేదన్న వాదనతో కాంగ్రెస్‌కు విపక్ష నేత హోదా నిరాకరించిన అధికారపక్షం, లోక్‌పాల్ విషయంలో ముందడుగు పడకపోవడానికి ఒక దశలో దానినే కారణంగా చూపింది. లోక్‌పాల్ ఏర్పాటు ఆగవలసిన అవసరం లేదనీ, అత్యధిక స్థానాలున్న విపక్ష పార్టీ నాయకుడికి కమిటీలో స్థానం కల్పించడం ద్వారా ఈ పని పూర్తిచేయాలని కోర్టు గతంలోనే చెప్పింది. సీవీసీ, సీబీఐ డైరెక్టర్ నియామకాల విషయంలో ఇదే దారిన పోయిన ప్రభుత్వానికి లోక్‌పాల్ విషయంలో విపక్ష నేత హోదా అడ్డంకి కానక్కరలేదు. ఇక, కమిటీలో సభ్యుడిగా ఉన్న సీనియర్ న్యాయవాది పి.పి.రావు కన్నుమూసి అనేక నెలలు గడిచిపోయిన తరువాత ముందుగా ఆ స్థానాన్ని భర్తీ చేయవలసిన అవసరం మిగిలేవుందని ఇప్పుడు ప్రభుత్వానికి గుర్తుకొచ్చింది. ఇందుకోసం ఉద్దేశించిన సమావేశానికి కాంగ్రెస్ నాయకుడు ఖర్గేను 'ప్రత్యేక ఆహ్వానితుడు' పేరిట పిలవడం, తన అభిప్రాయాలను నమోదు చేయడానికి కూడా అవకాశం లేని స్థానంలో కూర్చోనంటూ ఆయన తిరస్కరించడం తెలిసిన విషయాలే. లోక్‌పాల్ విషయంలో మోదీకి శ్రద్ధలేదనో, ఏదో ఉపరితల విన్యాసం చేసి చివరకు ఆయన తన శ్రేయోభిలాషినే అక్కడ కూర్చోబెడతారన్న వాదనతోనో కాంగ్రెస్ ఈ ప్రక్రియకు సహకరించకపోవడం సమంజసం కాదు. మాట చెల్లుతుందా లేదా అన్నది అటుంచితే, లోక్‌పాల్ చట్టాన్ని తామే తెచ్చామని చెప్పుకొనే పార్టీ తన భాగస్వామ్యాన్ని తనకు తానుగా నిరాకరించడం అప్రదిష్ట తెస్తుంది. చివరకు న్యాయకోవిదుడి స్థానాన్ని భర్తీ చేయడానికి ఉద్దేశించిన సమావేశం ఖర్గేలేకుండానే ముగిసింది.

ఈ స్థానాన్ని ఎప్పుడు భర్తీచేస్తారని న్యాయస్థానం పలుమార్లు రెట్టించినా సాధ్యమైనంత వేగంగా అన్న ముక్క తప్ప అటార్నీ జనరల్ నుంచి స్పష్టమైన సమాధానమేదీ రాలేదు. ప్రభుత్వం మరింత నాన్చదల్చుకున్నదని ప్రశాంత్ భూషణ్ వాదిస్తున్నప్పటికీ, న్యాయస్థానం కేసును మరో నాలుగువారాలకు వాయిదా వేసి అప్పటిలోగా వ్యవహారాన్ని కాస్తంత ముందుకు తీసుకుపోవడానికి వీలుకల్పించింది. నెలరోజుల తరువాత కూడా ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఏదో చెప్పి తప్పించుకోగలదేమో కానీ, ఈ నాన్చుడు ధోరణి ప్రజలు గమనిస్తున్న మాట వాస్తవం. యూపీఏ పాలనలో అన్నాహజారే ఉద్యమం కాంగ్రెస్‌ను అవినీతిపుట్టగా ప్రజల మనస్సులో ప్రతిష్ఠించడానికి ఎంతగా ఉపకరించిందో తెలిసిందే. ఈ ఉద్యమం కారణంగా బీజేపీ రాజకీయంగా ఎంతో లబ్ధిపొందింది. అవినీతిని ప్రధాన రాజకీయాస్త్రంగా ప్రయోగించి మోదీ అధికారంలోకి రావడానికి వీలుపడింది. అవినీతిని దునుమాడుతాననీ, దేశానికి కాపలాదారుగా ఉంటాననీ హామీ ఇచ్చిన మోదీ తాను అధికారంలోకి రాగానే లోక్‌పాల్ నియామకాన్ని పూర్తిచేస్తానని కూడా దేశానికి ప్రమాణం చేశారు. కానీ, ఇప్పుడు అదే అన్నాహజారే తిరిగి రోడ్డు ఎక్కే అవకాశం మోదీ చేజేతులా కల్పించారు. పలు కుంభకోణాలు తెరమీదకు వచ్చి, దేశాన్ని ముంచిన నీరవ్‌లు, మాల్యాలు విదేశాలకు చెక్కేస్తున్న నేపథ్యంలో, మార్చి 23నుంచి హజారే చేపట్టబోతున్న దేశవ్యాప్త ఉద్యమం కచ్చితంగా మోదీకి చెడ్డపేరు తెస్తుంది. సుప్రీంకోర్టు వెంటబడుతున్నందునో, ఎన్నికలు సమీపిస్తున్నందునో, హజారే భయంతోనో ఏ కారణంగానైనా లోక్‌పాల్ నియామకం కనుక పూర్తయితే దేశానికి కచ్చితంగా మేలు చేకూరుతుంది.

మహిళా బిల్లుకు మోక్షమెన్నడు?

పంచాయితీ రాజ్ వ్యవస్థలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా మూడో వంతు సీట్లు మహిళలకు కేటాయించడంతో స్థానిక ప్రభుత్వాలలో మహిళలకు భాగస్వామ్యం లభించింది. ఒక్కసారిగా 10 లక్షల మంది మహిళలు ప్రజా జీవితంలోకి వచ్చారు. ఆ తర్వాత 2009లో మన్మోహన్ సర్కారు పంచాయితీల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించింది. దీంతో 14 లక్షలాది మహిళలకు స్థానిక ప్రభుత్వాల్లో చోటు లభించింది. బాగుంది. మరి చట్ట సభల మాటేమిటి? చట్ట సభలలో మహిళా ప్రాతినిధ్యంలో మన దేశం 98వ స్థానంలో ఉంది. ఉభయ సభల్లో మొత్తం ఎంపీ సీట్లు 787 ఉంటే మహిళలు కేవలం 91 మంది మాత్రమే ఉన్నారు. అసెంబ్లీల విషయానికొస్తే, నాగాలాండ్ అసెంబ్లీలో ఒక్క మహిళా ప్రతినిధి కూడా లేరంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోచ్చు. అలాగే, దేశ వ్యాప్తంగా మొత్తం 568 మంది మంత్రులుంటే అందులో మహిళలు కేవలం 39 మందే. మహిళా బిల్లు చట్ట రూపం దాల్చితే లోక్‌సభలో 181 మంది, రాజ్యసభలో 83 మంది మహిళలు ఉంటారు. మహిళా సాధికారతకు అతి ముఖ్యమైన మహిళా రిజర్వేషన్ బిల్లును పైకి మాత్రం అన్ని రాజకీయ పార్టీలూ సమర్థిస్తున్నాయి. ఆచరణలో మాత్రం అడ్డు పడుతున్నాయి. చట్ట సభలలోని మహిళలు కూడా ఈ విషయంలో చొరవ తీసుకోకపోవడం శోచనీయం. ఈ బిల్లు చట్ట రూపం దాల్చేందుకు కొన్ని సమస్యలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, ఆ ప్రయత్నిస్తే సమస్యలకు పరిష్కారం దొరక్క మానదు. రాజకీయ పార్టీల నేతలు నిజాయితీగా ప్రయత్నిస్తే మహిళా రిజర్వేషన్ బిల్లు ఖచ్చితంగా చట్టరూపం దాల్చుతుంది.

– డాక్టర్ విజయ బక్ష్

జీవితానంతర గౌరవమూ ఇవ్వరా?

సత్యం చెప్పుల్లో కాళ్లు పెట్టక ముందే అసత్యం పదిసార్లు ప్రపంచం చుట్టి వస్తుంది అన్నది లోకోక్తి. మార్చ్ 2వ తేదీ ఉదయం బ్రేకింగ్ న్యూస్‌తో ప్రారంభమైన హరిభూషణ్ ఎన్‌కౌంటర్ వార్త అబద్ధమని మళ్లీ మార్చ్ 3న ఉదయం స్వయంగా ఆయన నోటి నుంచి వినేదాకా అట్లా చక్కర్లు కొడుతూనే ఉన్నది. స్వయంగా బస్తర్ డీజీపీ అవస్థి ఎన్‌కౌంటర్ మృతుల్లో హరిభూషణ్, ఆయన సహచరి సమ్మక్క ఉందని చెప్పాడు. మావోయిస్టు విప్లవకారులున్న స్థావరంపై దాడి చేసి పదిమందిని (అందులో ఏడుగురు మహిళలు) చంపిన తెలంగాణ గ్రేహౌండ్స్‌లో ముగ్గురు గాయపడినారు. వారిలో సుశీల్‌కుమార్ తర్వాత చనిపోయాడు. అతని మృత దేహంతో పాటు మార్చ్ 2 సాయంకాలానికి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి మరో రెండు మృతదేహాలు మాత్రమే వచ్చాయి. అందులో పురుషుని ముఖంతో హరిభూషణ్ పోలికలు పోల్చుకునే ప్రయత్నం చేసారు. భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా మార్చ్ 2 సాయంకాలానికి గానీ ఆ రెండు మృతదేహాలు బుద్రి, ఐతులవని చెప్పలేదు. మిగతా ఏడు మృత దేహాలు వస్తే తప్ప ఎన్‌కౌంటర్‌లో ఎవరెవరు మరణించారో చెప్పలేమన్నాడు. ఈ ఇద్దరూ హరిభూషణ్ గార్డ్స్ కాబట్టి మృతుల్లో హరిభూషణ్ ఉండవచ్చునేమోనని అనుమానం, ఆవేదన కొందరిలో ఆ రాత్రంతా తొలుస్తూనే ఉంది.

మర్నాడు మార్చ్ 3 ఉదయం స్వయంగా హరిభూషణ్, తాను, మీడియా పేర్కొన్న నాయకత్వంలో ఒక్క ప్రభాకర్ (దారబోయిన స్వామి) తప్ప అంతా క్షేమంగా ఉన్నారు, అయితే తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గఢ్ పోలీసుల దాడిలో పదిమంది అమరులయ్యారని ప్రకటించేదాకా అటు ఛత్తీస్‌గఢ్ పోలీసుల దగ్గరకానీ, ఇటు తెలంగాణ పోలీసుల దగ్గర గానీ మృతులకు సంబంధించి ఏ సమాచారమూ లేదు.

విప్లవోద్యమ నాయకత్వాన్ని మట్టుపెట్టడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నించే గాలింపులు, కాల్పులు జరుపుతున్నది. తెలంగాణ గడ్డ మీదనే జరిగిన గాలింపులలో, కాల్పులలో కేకేడబ్ల్యు నాయకత్వం తప్పించుకొని పోగా శ్రుతి, సాగర్‌లు చిత్రహింసలకు గురై చంపబడ్డారు. టేకులపల్లిలో సీపీ బాటకు చెందిన పదిమంది అటువంటి ఎన్‌కౌంటర్ హత్యలకే గురయ్యారు. లంకపెల్లిలో వివేక్, సోనీ, కమలలు, బొట్టెంలోగు ఎన్‌కౌంటర్‌లో నాయకత్వం, ఆదివాసి మహిళలతో పాటు తెలంగాణకు చెందిన యూసుఫ్‌బీ, సృజన, సోనీలు అమరులయ్యారు.



ప్రజా సమాచార వేగానికి, ప్రభుత్వ ప్రజా సమాచార తాత్సారానికి మధ్యన మనుషుల, మట్టి మనుషుల, అడవి మనుషుల జీవితాల పట్ల, మరణాల పట్ల కూడ శ్రద్ధ, గౌరవం, ప్రేమ, కన్సర్న్‌లలో ఇంత వ్యత్యాసం ఉంటుందన్న మాట!

బొట్టెంలోగు ఎన్‌కౌంటర్‌ను సరిగ్గా రెండేళ్ల క్రితం తెలంగాణ పోలీసులు ఆపరేషన్ హరిభూషణ్‌గానే నిర్వహించారు. అందులో ఆయన తప్పించుకున్నాడు. ఈసారి, ఇది రెండవసారి. ఇంత స్పష్టమైన లక్ష్యంతో తెలంగాణ పోలీసులే, తమ గ్రేహౌండ్స్‌నే పంపించి దాడి చేసి నిర్లక్ష్యంగా తొమ్మిది మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆదివాసులను అందులో ఏడుగురు మహిళలను చంపి అది తొండపాడు (చెర్ల మండలం) కాదు పూజారి కాంకేర్ అని, అది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బీజాపూర్ జిల్లాకు చెందింది కనుక తమ పరిధిలోకి రాదని, ఛత్తీస్‌గఢ్ పోలీసుల కోరికపై సహరించడానికి మాత్రమే వెళ్లామని న్యాయస్థానానికే అబద్దాలు చెప్పింది తెలంగాణ ప్రభుత్వం. ఎన్‌కౌంటర్ జరగగానే ఒక ఎఫ్ఐఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఒక పోలీసు స్టేషన్‌లో నమోదు చేసినట్లు కూడ మీడియాలో వచ్చింది. హైకోర్టులో మాత్రం ప్రాసిక్యూషన్ బీజాపూర్ జిల్లాలోని ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు పేర్కొన్నది. శవాలను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తెచ్చారు కనుక ఇక్కడ పోస్ట్‌మార్టమ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించండి అని ఆదేశించారు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి. ఆ ఆసుపత్రిలో ఎ క్లాసు వసతులున్నాయని అడ్వకేట్ జనరల్ చెప్తే, పోస్టు మార్టమ్‌కు వరంగల్ ఎంజీఎం నుండి వచ్చిన ఫోరెన్సిక్ నిపుణుడు పోస్ట్‌మార్టమ్‌కు సరియైన ఏర్పాట్లు, వసతిలేదని చేయడానికి నిరాకరించాడని మీడియా పేర్కొన్నది. మార్చ్ 3వ తేదీ సాయంకాలానికి కుటుంబసభ్యులకు అప్పగించిన దారబోయిన స్వామి శవం మూడో రోజుకే నెత్తుటి ముద్దగా మారి దుర్భరమైన వాసన వేస్తున్నది. ఇంక తొమ్మిది మృత దేహాలు భద్రాచలం ఏరియా ఆసుపత్రి శవాగారంలోనే ఉన్నాయని మార్చ్ 5వ తేదీ ఉదయం ప్రింట్ మీడియాలో పోలీసులు జాబితా ప్రకటించారు. అది నిజానికి 3వ తేదీన హరిభూషణ్ ఎల్రక్టానిక్ మీడియాకు పంపించిన ఆడియో క్యాసెట్ ఆధారంగా తయారు చేసిందే. ఏఓబీ ఎన్‌కౌంటర్ సందర్భంగా కూడ 2016 నవంబర్ 25న ఇట్లాగే జగబంధు ప్రకటన వచ్చేదాకా కూడ పోలీసులు మీడియాకు 'ఆపరేషన్ ఆర్కే', 'ఎన్‌కౌంటర్‌లో అరుణ, చలపతి మరణం' వంటి సంచలనాలను చర్చల కాలపు ఫొటోలతో జంట సెల్ఫీ ఫొటోతో ప్రదర్శిస్తూనే పోయారు.

దివిసీమ ఉప్పెన (1977) వచ్చిన రాత్రి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఢిల్లీలో ఉన్నాడు. అంతపెద్ద ఉపద్రవం వార్త ఆయనకు అమెరికాలో ఉన్న ఎన్ఆర్ఐల ద్వారా తెలిసిందట. అంతకు ఎనిమిదేళ్ల ముందు 1969 మే 27న సోంపేట రైల్వే స్టేషన్‌లో కలకత్తా నుంచి వచ్చి రైలు దిగిన నక్సలైట్ నాయకులు పంచాది కృష్ణమూర్తి, ఆయన సహచరులు ఐదుగుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్న వార్త ఆయనకు వెంటనే తెలియడం 'బంప్ దెం ఆఫ్' అని ఆయన వెంటనే వైర్‌లెస్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిపోయిందట.

సమాచార సాంకేతిక విజ్ఞానం ఇంతగా పెరిగిన 50 ఏళ్ల తరువాత కూడ ఆదివాసుల (వాళ్లు విప్లవకారులైనప్పటికీ) గుర్తింపుకు మాత్రం నాలుగు రోజుల వ్యవధి పట్టింది. అది కూడ తల మీద వెల ఉన్న నిషేధిత పార్టీ నాయకుడు మీడియాకు శ్రేణుల కోసం, విప్లవ అభిమానుల కోసం, ప్రజల కోసం పంపిన సమాచారం ద్వారానే. పాలకులకు మింగుడు పడని చేదు నిజమేమిటంటే ఆ జాబితా రెండు రోజుల ముందు వాళ్ల తమ చేతుల్లో హతుడయ్యాడనుకుంటున్న హరిభూషణ్ నోట మీడియాకు అందడం. ప్రజాసమాచార వేగానికి, ప్రభుత్వ ప్రజా సమాచార తాత్సారానికి మధ్యన మనుషుల, మట్టి మనుషుల, అడవి మనుషుల జీవితాల పట్ల, మరణాల పట్ల కూడ శ్రద్ధ, గౌరవం, ప్రేమ, కన్సర్న్‌లలో ఇంత వ్యత్యాసం ఉంటుందన్న మాట!

■ వరవరరావు

చేటు చేసిన మేధో అహంకారం



చాలా మంది నేతలు చిదంబరం అహంకారాన్ని, ఇతరులతో కటువుగా మాట్లాడే స్వభావాన్ని గుర్తు చేసుకుంటున్నారు కాని ఆయన పై సానుభూతి కురిపించడం లేదు. అయితే అందరూ ఆయన మేధావి అని అంగీకరించేవారే. అహంకారం ఎంతటి మేధావినైనా కాపాడలేదనడానికి చిదంబరం ఉదంతమే ఉదాహరణ.

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2007 ఆగస్టులో కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరంను కలుసుకునేందుకు నార్త్ బ్లాక్‌కు వెళ్లారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కదా, చిదంబరం తనతో బాగా మాట్లాడి రాష్ట్ర సమస్యల్ని పట్టించుకుంటారు.. అని వైఎస్ భావించారు. కాని చిదంబరం వైఎస్‌తో చాలా పొడి పొడిగా, ముక్తసరిగా మాట్లాడి ఒకే ఒకే అంటూ తనకు పెద్దగా టైమ్ లేనట్లుగా వ్యవహరించి త్వరగా వెళ్లిపోయేలా చేశారు. ఈ సమావేశం వైఎస్‌కు చాలా బాధ కలిగించింది. ఇదేమిటి, కాంగ్రెస్‌కు అత్యధిక స్థానాలు సంపాదించి పెట్టిన ఒక ముఖ్యమంత్రితోనేనా ఈయన ఇలా వ్యవహరించేది.. అని సన్నిహితుల వద్ద వాపోయారు. సరిగ్గా రెండునెలలకు వైఎస్ సన్నిహితుడు, ఆయన రాజమండ్రిలో నిలబెట్టి గెలిపించుకున్న మాటకారి ఉండవల్లి అరుణ్ కుమార్‌ను కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ తమిళనాడు వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమించింది. కాంగ్రెస్ రాజకీయాల్లో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జిలకు ముఖ్యమంత్రులకున్న విలువ కూడా ఉండదు. ఒకరోజు ఉదయాన్నే ఆర్థిక మంత్రి చిదంబరం ఏపీభవన్‌లో కారు దిగి పంచె పైకి సర్దుకుంటూ హడావిడిగా వెళుతుండడం కనిపించింది. ఆరాతీస్తే ఉండవల్లి అరుణ్ కుమార్ తమిళనాడుకు చెందిన నేతలు, మంత్రులతో పార్టీ భవిష్యత్‌పై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. తమిళనాడులో కాంగ్రెస్‌కు భవిష్యత్ లేకపోయినా గ్రూపులు మాత్రం ఎన్నో. చిదంబరంతో సహా తమిళనాడుకు చెందిన నేతలు తమ గ్రూపు తగాదాల గురించి ఉండవల్లికి వివరణ ఇచ్చుకున్నారు. ఆ తర్వాత కొద్ది రోజులకు ఉండవల్లి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తీసుకుని నార్త్ బ్లాక్ లోని చిదంబరం వద్దకు వెళ్లారు. అంతకు రెండు నెలల క్రితమే వైఎస్ పట్ల ఉదాసీన వైఖరితో వ్యవహరించిన చిదంబరం ఈసారి తన గది బయటకు వచ్చి వారిద్దరినీ సాదరంగా ఆహ్వానించారు. వైఎస్ చెప్పినదంతా ఓపిగ్గా, చిరునవ్వుతో విని సానుకూలంగా స్పందించారు.

యుపిఏ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నంతకాలం ఇద్దరు నేతలు ప్రభుత్వ వ్యవహారాల్లో తమ పెత్తనం చలాయించారు. వారిలో ఒకరు ప్రణబ్ ముఖర్జీ కాగా, మరొకరు చిదంబరం. చిదంబరం హార్వర్డ్‌లో చదివిన మేధావి కాగా ప్రణబ్ ముఖర్జీ క్రింది స్థాయి నుంచీ రాజకీయాల్లోకి వచ్చిన వారు. చిదంబరం కంటే ప్రణబ్ రాజకీయాల్లోనూ, వయస్సులోనూ ఎంతో సీనియర్ అయినప్పటికీ యుపిఏలో రెండో స్థానం కోసం ఇద్దరి మధ్యా పోటీ ఉండేది. ప్రణబ్ 1973లోనే ఇందిర కేబినెట్‌లో మంత్రి అయితే, చిదంబరం సరిగ్గా 12 సంవత్సరాల తర్వాత 1985లో రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో చేరారు. అయితే ఇద్దరిలోనూ కొన్ని పోలికలున్నాయి. ఇద్దరూ కొంత కాలం కాంగ్రెస్ పార్టీ నుంచి దూరం వెళ్లిన వారే. ఇందిరాగాంధీ చనిపోయిన తర్వాత ప్రణబ్ ముఖర్జీ ప్రధానమంత్రి అయ్యేందుకు ప్రయత్నించి విఫలుడై రాజీవ్ గాంధీ ఆగ్రహానికి గురయ్యారు. స్వంత పార్టీ పెట్టి నడపలేకపోయారు. చిదంబరం కూడా 1996లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆ పార్టీ నుంచి చీలిపోయిన తమిళ మనీలా కాంగ్రెస్‌లో చేరారు. సోనియా హయాంలో ఇద్దరూ పార్టీ, ప్రభుత్వ భవిష్యత్‌ను తామే నిర్ణయిస్తున్నట్లుగా వ్యవహరించేవారు. ప్రణబ్ గంభీరంగా వ్యహహరించినప్పటికీ తన వద్దకు వచ్చిన వారి మాటల్ని ఓపిగ్గా వినేవారు. చిదంబరం గంభీరంగానే కాదు, పొగరుబోతుతనంతో, అహంకారంతో వ్యవహరించేవారు.

మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఉన్న దిగ్విజయ్ సింగ్ కూడా చిదంబరంను మేధో అహంకారిగా అభివర్ణించారు: చిదంబరం మేధావి, బాగా మాట్లాడగలరు, నిజాయితీ ఉన్న నేత. కాని ఒక అభిప్రాయం ఏర్పర్చుకున్నారంటే దాన్ని చచ్చినా మార్చుకోడు. ఆయన మేధో అహంకారానికి నేనే చాలా సార్లు బలయ్యాను... అని దిగ్విజయ్ సింగ్ 2010లో ఒక వ్యాసంలో రాశారు. మావోయిజాన్ని పూర్తిగా శాంతిభద్రతల సమస్యగా చూడరాదని, మధ్యలో స్థానికులు, సామాన్యులు బలవుతున్నారని ఒకసారి దిగ్విజయ్ చెప్పడానికి ప్రయత్నిస్తే 'అది నా బాధ్యతకాదు' అని చిదంబరం కటువుగా జవాబిచ్చారట.

మన్మోహన్ సింగ్‌ను అనారోగ్య కారణాల వల్ల మార్చే పరిస్థితి వస్తే, లేక 2014లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే ప్రధాని అయ్యేందుకు ప్రణబ్, చిదంబరం మధ్య పోటీ ఉండేదని అప్పట్లో కథనాలు సాగేవి. 2004లో యుపిఏ తొలివిడత ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు చిదంబరం ఆర్థిక మంత్రి కాగా, ప్రణబ్ ముఖర్జీ తొలుత రక్షణమంత్రిగా, తర్వాత విదేశాంగ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. హోంమంత్రిగా శివరాజ్ పాటిల్ వైఫల్యం చెందడంతో 2008 చిదంబరంకు ఆ శాఖ అప్పగించగా, ప్రణబ్ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నిజానికి తన స్థానంలో మాంటెక్ సింగ్ ఆహ్లూవాలియాను నియమించేందుకు చిదంబరం ప్రయత్నిస్తే సోనియా రాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్ ప్రణబ్ ముఖర్జీని సమర్థించారు. ఏ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినా ప్రణబ్ ముఖర్జీ నేతృత్వంలో మంత్రుల బృందాలకే అప్పగించేవారు. ఆ రకంగా నంబర్ 2 తానే అన్నట్లుగా ప్రణబ్ వ్యవహరించారు. బహుశా ఇదే చిదంబరాన్ని ఆగ్రహపరచి ఉంటుంది. చిదంబరం హోంమంత్రిగా ఉన్నప్పుడు ప్రణబ్ వ్యవహారాలపై ఒక కన్ను వేసేందుకు ఆయన కార్యాలయంలో బగ్గింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. ప్రణబ్ ఒక ప్రైవేట్ ఏజెన్సీతో విచారణ జరిపించారు. చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో రెవిన్యూ ఇంటలిజెన్స్, ఈడీతో కలిసి సిబిడిటికి టెలిఫోన్ ట్యాప్ చేసే అధికారాలు కావాలని హోంమంత్రిని అడిగి మరీ ఇప్పించుకున్నారు. అదే చిదంబరం హోంమంత్రి కాగానే సిబిడిటికి ఈ అధికారాలను కట్ చేసే ప్రయత్నాలు చేశారు. చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు 2జి కుంభకోణాన్ని అరికట్టే అవకాశాలున్నప్పటికీ ఆయన ఆ విషయంలో సరైన చర్యలు తీసుకోలేదని ప్రణబ్ ముఖర్జీ ప్రధానమంత్రి కార్యాలయానికి 11పేజీల నోట్ పంపారు. ఇందుకు ప్రతిస్పందనగా ప్రణబ్‌తో 30 ఏళ్ల పాటు వివిధ పదవుల్లో కొనసాగిన ఓమితా పాల్ ప్రాముఖ్యత గురించి పేపర్లలో కథనాలు రావడం వెనుక చిదంబరం హస్తం ఉన్నదని ప్రణబ్ శిబిరంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇరువురూ విలేకరుల సమావేశాల్లో ఒకరిపై మరొకరు పరోక్ష విసుర్లు విసురుకోవడం ఢిల్లీలో చాలామందికీ అనుభవమే. ఇరువురి మధ్యా కేబినెట్ సమావేశాల్లో, కోర్ కమిటీ సమావేశాల్లో అభిప్రాయ భేదాలు వ్యక్తమయ్యేవి. తెలంగాణ విషయంలో ప్రణబ్ ముఖర్జీ కమిటీ నిర్ణయం తీసుకోకుండా చాలా కాలం నాన్చింది. కాని సోనియా గాంధీ పుట్టిన రోజైన డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు చేసే క్రమం ప్రారంభమైందంటూ చిదంబరం ప్రకటన చేశారు. ఈ ప్రకటన వెనుక తన హస్తం లేదని తర్వాత ప్రణబ్ దూరం తొలిగే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. నిజానికి ప్రణబ్ ముఖర్జీ 2012లో రాష్ట్రపతి అయిన తర్వాత చిదంబరం తెలంగాణ విషయంలో పెద్దగా ఆసక్తి ప్రదర్శించనే లేదు. 2014 ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన తర్వాత చిదంబరం కనపడ్డప్పుడు విలేకరులు ఆయనను అభినందించే ప్రయత్నం చేస్తే ముఖం తిప్పుకుని వెళ్లిపోయారు.

చిదంబరంతో ప్రణబ్ ముఖర్జీ వివాదం కథ తర్వాతి కాలంలో సుఖాంతం అయింది. కాని చిదంబరం కథ సుఖాంతం అయ్యే అవకాశాలు కనపడడం లేదు. నగల వ్యాపారి నీరవ్ మోడీ ఉదంతంలో చిదంబరం హస్తం గురించి బిజెపి వెలుగులోకి తెచ్చింది. వజ్రాభరణాల సంస్థలు స్వతంత్రంగా బంగారం దిగుమతి చేసుకోవడానికి పథకాన్ని ప్రవేశపెట్టింది చిదంబరమేనని, 2014 ఎన్నికల ఫలితాలు ప్రకటించే రోజునే ఆ పథకాన్ని గీతాంజలితో సహా ఏడు ప్రముఖ వజ్రాభరణ సంస్థలు ఉపయోగించుకుని విదేశాలకు ఎగుమతి చేసుకునే అవకాశాన్ని కల్పించింది కూడా చిదంబరమేనని బిజెపి మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. ఇప్పటికే ఐఎన్ఎక్స్ మీడియా సంస్థకు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఇచ్చిన అనుమతుల విషయంలో చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం చుట్టూ వివిధ సంస్థల ఉచ్చు బిగుసుకుంటున్న నేపథ్యంలో చిదంబరం కూడా చిక్కుల్లోపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో ఇష్రత్ జహాన్ అనే యువతి హత్య కేసులో అఫిడవిట్ మార్చడానికి నరేంద్ర మోదీ, అమిత్ షాల చుట్టు సిబిఐ వల పన్నేందుకు చిదంబరం కారకుడయ్యాడని బిజెపి నేతలు, మాజీ హోంశాఖ కార్యదర్శి పిళ్లై చేసిన ఆరోపణల నేపథ్యంలో చిదంబరాన్ని మోదీ సర్కార్ క్షమించే అవకాశాలు కనపడడం లేదు. ఎన్నికల ఘట్టం సమీపిస్తున్న కొద్దీ ఎవరి పాపాలను వారు త్రవ్వుకొనడం సహజం. గతంలో కాంగ్రెస్ నడిచిన దారిలోనే ఇప్పుడు బిజెపి నడుస్తోంది. చరిత్ర పునరావృతమయింది.


'చిదంబరం నాతో కూడా ఖరాఖండిగా మాట్లాడేవారు' అని సోనియాగాంధీకి సన్నిహితుడైన ఒక సీనియర్ నేత తాజాగా పార్లమెంట్‌లో విలేకరులకు చెప్పుకున్నారు. చాలా మంది నేతలు చిదంబరం అహంకారాన్ని, ఇతరులతో కటువుగా మాట్లాడే స్వభావాన్ని గుర్తు చేసుకుంటున్నారు కాని ఆయనపై సానుభూతి కురిపించడం లేదు. అయితే అందరూ ఆయన మేధావి అని అంగీకరించేవారే. 'కేబినెట్ సమావేశాలకు ఆయన తన మంత్రిత్వ శాఖ నోట్‌నే కాదు, నా మంత్రిత్వ శాఖ నోట్‌ను కూడా చదివి వచ్చేవారు. నా శాఖ గురించి కూడా ఆయనే మాట్లాడేవారు'. అని ఒక మాజీ కేబినెట్ మంత్రి అంగీకరించారు. కాని తానే తెలివైనవాడిననే అహంకారం ఎంతటి మేధావినైనా కాపాడలేదనడానికి చిదంబరం ఉదంతమే ఉదాహరణ.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

కేసీఆర్... రేపటి సూర్యోదయం!

కాలమే తమకు కావాల్సిన నేతల్ని సందర్భాన్ని బట్టి సృష్టించుకుంటుంది. కాలం కేసీఆర్‌ను తెలంగాణ కోసం మాత్రమే సృష్టించుకోలేదు. ఈ దేశంలో రావాల్సిన పెనుమార్పులకోసం సృష్టించుకుంది. 'కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో' అన్న పంతంతో తెలంగాణ సాకారానికి నిలిచిన వ్యక్తే నా దేశం కోసం నా సర్వస్వాన్ని అంకితం చేస్తానని చెప్పాడు. తెగింపు, ధైర్యం, వజ్ర సంకల్పం, ప్రజలను ఏకం చేసే శక్తి, లక్ష్యం కోసం వెన్నుచూపనితనం కేసీఆర్‌లో సమృద్ధిగా ఉన్నాయి. దేశానికి నాయకత్వం వహించటానికి కావాల్సిన అన్ని హంగులూ ఉన్నాయి. దేశ ప్రజలందరి దగ్గరకు పోయి కొత్త చరిత్ర రాసుకుందామని వారికి చెప్పి ఒప్పించి కదిలించటానికి కావాల్సిన ప్రధానసాధనమైన భాష అనే ఆయుధం కావాలి. కేసీఆర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో ధారాళంగా మాట్లాడగలరు. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఆ ప్రాంత ప్రజల మనస్సులను అర్థం చేసుకుని, వారి గొంతుకగా మాట్లాడగలిగిన శక్తి కేసీఆర్‌కు ఉంది. కలిసివచ్చే పార్టీలన్నింటిని ఒక వేదిక మీదకు తీసుకరావటం, దేశ ప్రజలందర్నీ ప్రత్యామ్నాయ రాజకీయాలవైపుకు మళ్లించటం చాలా కష్టమైన పనే. కేసీఆర్ తనకుతానే సవాలు విసురుకుని విజయపథం వైపు నడిచేవిద్య తెలిసిన వ్యక్తి.

తెలంగాణ రాష్ట్రసాధన కోసం పద్నాలుగేళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఢిల్లీ కేంద్రంగా రాజకీయపార్టీలన్నిటితో కలిసి అనేక గంటలు మాట్లాడిన చనువు, అనుభవం, దగ్గరి స్నేహాలు కేసీఆర్‌కు ఇప్పుడు బాగా ఉపకరిస్తాయి. కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఎన్‌టిఆర్ తెలుగుతేజంతో రాజకీయవేదిక మీద సంచలనం సృష్టిస్తే, కేసీఆర్ తెలంగాణ ఉత్తేజ ఉత్ప్రేరణతో దేశరాజకీయాల మీదనే బలమైన ముద్ర వేసే ప్రకంపనలు సృష్టించారు. ఇపుడు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని దేశానికి నాభిమండలంగా చేసి దేశం గొంతుకగా మార్చి కేసీఆర్ నోరు విప్పుతున్నాడు. ఇది దేశ రాజకీయాలలో కొత్త శకానికి నాంది. దేశం గురించి తీవ్రంగా ఆలోచిస్తున్న ప్రగతిశీల శక్తులన్నీ సమయం కోసం ఎదురుచూస్తున్నాయి. బలహీనపడే దశకు వచ్చిన కమ్యూనిస్టులు విశాలవేదిక కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా దేశంలోని బీసీలందర్నీ ఏకం చేసి బహుజన గొంతును విప్పి వారి జనాభా వాటా ప్రకారం వారి రిజర్వేషన్లు లెక్క ప్రకారం దక్కాలనే నినాదానికి దేశంలోని సగం జనాభా కదిలితీరుతుంది. కేసీఆర్ నెలకొల్పబోయే ప్రత్యామ్నాయ రాజకీయవేదిక బీసీల ఆకాంక్షలను గెలిపించే వేదికగా మారే అవకాశం ఉంది. ఆ ఒక్కసూత్రం మొత్తం దేశంలోని సగం జనాభాను ఒక దగ్గరికి తీసుకవచ్చి తీరుతుంది. ఇది కేసీఆర్‌కు ఇప్పటికిప్పుడు కలిసి వచ్చే అంశం. రాష్ట్రంలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు, ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో బిల్లుపెట్టి కేంద్రం ఆమోదానికి పంపటం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలోని బీసీల రిజర్వేషన్లపై అధ్యయనం చేయిస్తూ వారి జనాభాకు సరిపడే విధంగా రిజర్వేషన్లు ఇస్తానని ప్రకటించారు. అందుకు తమిళనాడు తరహాలో పార్లమెంటులో షెడ్యూల్డ్ 9 ప్రకారం తెలంగాణకు కూడా రిజర్వేషన్లు సాధించుకుందామని కేసీఆర్ అంటే తమిళనాడు డిఎంకే నేత స్టాలిన్ స్పందించారు. పొరుగున చంద్రబాబు కదలిరాక తప్పదు. బెంగాల్ నుంచి మమతాబెనర్జీ సంఘీభావం చెప్పటం జరిగింది. కేంద్రంపై పోరాడటానికి ఈ అంశాన్నే బ్రహ్మాస్త్రంగా మార్చి త్వరలో దేశంలోని అన్ని పార్టీలను ఒక దగ్గరకు కేసీఆర్ తేగలరు. రేపు ఏర్పడబోయే ప్రత్యామ్నాయ రాజకీయ వేదికకు అదే ప్రధాన అంశంగా, రాజకీయ ఎజెండాగా నిలుస్తుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు కేసీఆర్ గియబోయే ఈ బీసీల హక్కుల ఉద్యమంలోకి వచ్చి తీరుతాయి. దీన్ని ఆపటం ఎవరితరం కాదు.



అన్ని పార్టీలను ఏకం చేసేపని కేసీఆర్ ఏనాడో చేసేశారు. ఉద్యమ సమయంలో జాతీయంగా 42 పార్టీలను ఒక్కతాటిపైకి తీసుకురావటం జరిగింది. అప్పుడే తెలంగాణ కోసం జాతీయంగా ప్రత్యామ్నాయాన్ని తీసుకువచ్చారు. ఇపుడదే పనిని జాతీయ ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక కోసం చేస్తారు. అందుకు కావల్సిన నాయకత్వ లక్షణాలు ఆయనకు పుష్కలంగా ఉన్నాయి.

రైతు మెడకు ఉరిత్రాళ్లను బిగించిన వ్యవస్థ మీద తిరుగుబాటు తప్పదు. పండించిన పంటకు గిట్టుబాటు ధరను ఇవ్వని దుస్థితినుంచి రైతాంగాన్ని బైటపడేయాలి. వ్యవసాయాన్ని పరిశ్రమంగా మార్చే పనికి శ్రీకారం చుట్టాలి. దేశంలోని యువత వ్యవసాయ రంగం వైపుకు మళ్లే విధంగా చేయాలి. ఇందుకు కేంద్రం విధానాలు మారాలి. రైతు భారత నిర్మాణం కోసం రైతు కూలీల రణ క్షేత్రాలు తప్పవుమరి. అందుకు రాజకీయ ప్రత్నామ్నాయ వేదికను తీర్చిదిద్దగల సమర్థత కేసీఆర్‌కు ఉంది.

జాతీయంగా ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను ఏర్పాటు చేయటం సాధ్యమా కాదా? అని చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలోని రాజకీయపార్టీలను కొత్తగాఏకం చేసేదేముంది? అన్ని పార్టీలను ఏకం చేసేపని కేసీఆర్ ఏనాడో చేసేశారు. ఉద్యమ సమయంలో జాతీయంగా 42 పార్టీలను ఒక్కతాటిపైకి తీసుకురావటం జరిగింది. అప్పుడే తెలంగాణ కోసం జాతీయంగా ప్రత్యామ్నాయాన్ని తీసుకువచ్చారు. ఇపుడదే పనిని జాతీయ ప్రత్నామ్నాయ రాజకీయవేదిక కోసం చేస్తారు. కావల్సిన నాయకత్వ లక్షణాలు ఆయనకు పుష్కలంగా ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఎత్తుగడలను వేయగల వ్యూహరచన ఉంది. ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నవారికి కొండంత అండగా నిలబడుగల శక్తి కేసీఆర్‌కు ఉంది.

జాతీయంగా మార్పుకోసం వేచి ఉన్న ప్రజలకు చేరువగా పోవటానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారు. అందుకు దేశమే స్వాగతం పలుకుతుంది. ఇప్పటికిప్పుడు కేసీఆర్ చేతిలో ఉన్న బ్రహ్మాస్త్రం రిజర్వేషన్ల అంశంపై కేంద్రం గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడటం. విద్యా, ఉద్యోగ విషయాలలో రిజర్వేషన్ల అంశం రాష్ట్రాల పరిధిలో ఉండాలన్న అంశంపై అన్ని రాష్ట్రాలు కదిలి ఒక్కతాటిపైకి వస్తాయి. సమాజంలో సగభాగమైన బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల అంశంపై కూడా ఈ ప్రత్యామ్నాయ రాజకీయవేదిక నుంచే పోరాటానికి శ్రీకారం చుట్టే అవకాశం ఉంటుంది. బహుజన సమాజం ఒక్కసారి కదిలిందంటే దేశరాజకీయ వ్యవస్థే తలక్రిందులు కావటం ఖాయం.

దేశంలో దళితులు, మైనార్టీలు, బీసీలు 85శాతంగా ఉంటే రిజర్వేషన్లు మాత్రం 50 శాతం దాటకూడదన్న నిబంధన ఉంది. దీంతో దేశవ్యాపితంగా 85శాతంగా ఉన్న ప్రజలలో అసహనం నిండి ఉన్నది నిజం. జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు ఇవ్వాలి. దీన్ని ఏ రాష్ట్రం మాట్లాడినా అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అంటున్నారు. సుప్రీం కోర్టు ఇటీవల రాజస్థాన్‌లో రిజర్వేషన్ల విషయమై 50శాతానికి మించకూడదని రూలింగ్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం 85 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో నిండి ఉంది. ముస్లింలకు 12శాతం, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లను పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. కానీ, దీని అమలు మాత్రం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంది. కేంద్రం దయదలచకపోతే ఏమిటనే ప్రశ్న సహజంగా ఉత్పన్నమవుతుంది. అందుకే రెండురోజుల ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించిన సందర్భంగా కేసీఆర్ స్పష్టంగానే చెప్పారు. పార్లమెంటు 9వ షెడ్యూల్ ద్వారా తమిళనాడు తరహాలో తమ రాష్ట్రానికి రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. 'ఒకవేళ కేంద్రం అందుకు అనుమతించకపోతే పోరాడి అయినా మా రాష్ట్రానికి రిజర్వేషన్లు తీసుకవస్తాం. ఇందుకోసం కలిసివచ్చే పార్టీలను, శక్తులను కలుపుకుని కేంద్రంపై యుద్ధం చేసి రాష్ట్రాలకు కావాల్సిన చట్టబద్ధమైన వాటా తెచ్చుకుంటాం. అయినా రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం ఏంది?' అని ఆనాడే కేసీఆర్ ప్రకటించారు. ఇపుడు సమయం చూసి సందర్భానుసారంగానే మూడవ ప్రత్యామ్నాయం అన్న అంశం ఎజెండా మీదకు అనివార్యంగా వచ్చింది.

దేశం ప్రజలు నిరాశతో ఉన్నారన్నది నిజం. అట్టడుగు వర్గాల పరిస్థితి రోజురోజుకి క్షీణించిపోతున్నది. ఇది దేశానికిది మంచిదికాదు. మెజార్టీ ప్రజలను కదిలించి నడపించగల బ్రహ్మాస్త్రం ఏమిటో కేసీఆర్‌కు బాగా తెలుసు. 'రాష్ట్రాలు స్వతంత్రంగా నిలిచే స్థితి లేదు. మాకున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మా స్థితిగతులను తీర్చిదిద్దుకునే సహజసిద్ధమైన హక్కు ఉండాలి. అందుకు అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించుకుందా'మన్న కేసీఆర్ పిలుపుకు అన్ని రాష్ట్రాలకు ఒకే వేదికపైకి వచ్చే అవకాశం ఉంది. దాని పేరు ప్రత్యామ్నాయ రాజకీయ వేదికనా? థర్డ్ ఫ్రంట్‌నా? రాష్ట్రాల హక్కుల సాధన ఐక్యవేదికనా? పేరు ఏదైనా కావచ్చును. ఈ అంశాలపైన రాష్ట్రాలన్నీ కదలటం మాత్రం నిజం.

■ 'జూలూరు'



వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్లు ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రులు కడియం శ్రీహరి, లక్ష్మారెడ్డి

త్వరలో తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లు

›› కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులు: లక్ష్మారెడ్డి

›› ఎంజీఎం ఆస్పత్రిలో నూతన విభాగాలకు ప్రారంభం

హన్మకొండ అర్బన్, మార్చి 6: రాష్ట్ర వ్యాప్తంగా రోగులకు అధునాతన వైద్య సేవలందించేందుకు త్వరలో తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరితో కలిసి వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో పలు నూతన విభాగాలను ఆయన ప్రారంభించారు. ఇందులో.. 14 యూనిట్లతో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్, మెకనైజ్డ్ లాండ్రి యూనిట్, సీనియర్ రెసిడెన్సీ డాక్టర్ హాస్టల్ భవన సముదాయం, డిజిటల్ ఎక్స్‌రే, 30 పడకలతో ఏర్పాటు చేసిన సర్జికల్ వార్డు ఉన్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రంగాలకు, ప్రత్యేకించి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆస్పత్రుల్లో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేయడంతోపాటు, రోగులకు మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో సేవలందిస్తున్నామన్నారు. ఇక వైద్య ఆరోగ్యశాఖలో త్వరలో 10 వేల పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఫార్మ్-డి కోర్సుకు అనుమతి ఇచ్చి వదిలేశారని, దీంతో 6వేల మంది విద్యార్థులు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ఫార్మ్-డి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా వరంగల్‌లో త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి రానుందని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు.

మ్యాచింగ్ గ్రాంట్ 20% తప్పనిసరి

›› సీజీఎఫ్ నిబంధనకు సవరణ

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : నూతన ఆలయాల నిర్మాణాలకు ఇకపై నిర్వాహకులు మొత్తం నిర్మాణ వ్యయంలో 20% మ్యాచింగ్ గ్రాంట్ తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి కామన్ గుడ్ ఫండ్(సీజీఎఫ్) 2005 నిబంధనకు సవరణ చేస్తూ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయాల నిర్మాణాలకు ఇప్పటిదాకా నిర్వాహకులు మొత్తం వ్యయంలో తమకు తోచినంత మ్యాచింగ్ గ్రాంట్‌గా చెల్లించి మిగతా మొత్తాన్ని సీజీఎఫ్ నుంచి తీసుకునేవారు.

ట్రెజరీల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ : ఈటల

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ట్రెజరీ కార్యాలయాల్లో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం రాత్రి సచివాలయంలో ఆయన ట్రెజరీ ఎన్‌జీఓల సంఘం డైరీని ఆవిష్కరించారు. ట్రెజరీ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న 175 సీనియర్ అకౌంటెంట్, 94 జూనియర్ అకౌంటెంట్ పోస్టులను టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామన్నారు. ట్రెజరీ శాఖలోని 50 పోస్టులను అప్‌గ్రేడ్ చేయడంలో చొరవ చూపిన మంత్రి ఈటలను ట్రెజరీ ఎన్‌జీఓల సంఘం సన్మానించింది.

రేపు మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మంత్రివర్గ సమావేశం 8న(గురువారం) ప్రగతిభవన్‌లో జరగనుంది. గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలపడంతో పాటు పలు కీలక బిల్లులను మంత్రివర్గం ఆమోదించనుంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది. ఫెడరల్ ఫ్రంట్ ప్రకటన తర్వాత జరుగుతున్న తొలి కేబినెట్ భేటీలో.. క్షేత్రస్థాయిలో జరిగే పరిణామాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ఒకటో తరగతి నుంచి ఇంటర్ దాకా తెలుగు ఒక సబ్జెక్టుగా విధిగా చదవాలనే బిల్లుతో పాటు అసైన్డ్ భూముల చట్ట సవరణ, పంచాయతీరాజ్ చట్ట సవరణ, మునిసిపల్ చట్టసవరణ, ఉర్దూ పోస్టుల నియామకాలు, ఏపీ తరహాలో డీజీపీని ఖరారు చేసే అధికారం పూర్తిగా రాష్ట్రానికే దఖలుపరిచే చట్ట సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలపనుంది.

15 వేల కోట్లతో వ్యవసాయ పద్దు!

హైదరాబాద్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రానున్న బడ్జెట్లో వ్యవసాయ పద్దు సుమారు మూడింతలు పెరగనుంది. 2018-19 బడ్జెట్‌కుగాను రూ.15వేల కోట్లతో వ్యవసాయశాఖ బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆర్థికశాఖకు తాజాగా ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. శాఖ ప్రతిపాదించిన మొత్తంలో ఎకరాకు రూ.4వేల చొప్పున పెట్టుబడి సాయానికి రూ.12 వేల కోట్లు కావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు కానున్న పథకాలకు రూ.775కోట్లు, వడ్డీలేని రుణాలకు, రైతుకు రూ.5లక్షల బీమా పథకానికి రూ.500కోట్ల చొప్పున ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.522కోట్లు, రైతు వేదికలకు రూ.200కోట్లు, పంటల బీమా పథకానికి రూ.210కోట్ల మేర ప్రతిపాదించనట్లు సమాచారం.

వ్యవసాయేతర భూములకూ పాస్‌బుక్

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయేతర భూములకు కూడా ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్) చట్టం ప్రకారం కేవలం వ్యవసాయ భూములకే పాస్ పుస్తకాలు ఇచ్చేవారు. తాజాగా వ్యవసాయేతర భూములకు కూడా ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు పట్టాదార్ పాస్‌బుక్ రూల్స్‌లో సవరణలు తేనున్నారు.

ధనిక రాష్ట్రంలో ఆర్థిక ఆంక్షలు ఎందుకు?: రావుల

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ధనిక రాష్ట్రమైన తెలంగాణలో గడచిన నెల రోజులుగా ప్రభుత్వం ఆర్థిక ఆంక్షలు అమలు చేస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన ఎన్టీఆర్ భవన్‌లో మైనారిటీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్‌తో కలిసి మాట్లాడారు. గడచిన నాలుగేళ్లలో రూ.5లక్షల కోట్లను ఏయే రంగాలకు వెచ్చించిందో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత విద్యుత్తు ఇవ్వాలని చెప్పలేదు: కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం తరహాలో అన్ని రాష్ట్రాల్లో రైతులకు ఉచిత విద్యుత్తు అందించాలని ఏ రాష్ట్రానికీ ప్రతిపాదించలేదని కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేశారు. ఈ మేరకు రాజ్యసభలో శివసేన ఎంపీ రాజ్‌కుమార్ ధూత్ అడిగిన ఓ ప్రశ్నకు మంగళవారం ఆయన లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.

ఈఅండ్ఎం ఖర్చును భారీగా పెంచారు: నాగం

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొనుగోలు చేసిన ఈఅండ్ఎం పరికరాల వ్యయాన్ని భారీగా పెంచారని బీజేపీ నేత నాగం జనార్దన్‌రెడ్డి ఉమ్మడి హైకోర్టుకు నివేదించారు. పరికరాల కొనుగోలుపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ నాగం దాఖలు చేసిన పిల్‌ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ విజయలక్ష్మిల ధర్మాసనం విచారించింది. వాదనలు విని విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ సంఘం ధర్నా

న్యూఢిల్లీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్‌తో.. ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ సంఘం మంగళవారం ఢిల్లీలో ధర్నా కార్యక్రమం చేపట్టింది. వారు ఎస్టీ జాబితాలో ఉండడం వల్ల అర్హులైన గిరిజన కులాలు నష్టపోతున్నాయని అసోసియేషన్ అధ్యక్షుడు గోండి వెంకటరమణ ఆరోపించారు. ధర్నా సందర్భంగా ఆదివాసీలు భారీగా ఢిల్లీ చేరుకుని.. పార్లమెంట్ స్ట్రీట్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. గిరిజన సాంస్కృతిక కళలైన కొమ్ము నృత్యం, గుస్సాడీ, చెంచా నృత్యాలను ప్రదర్శించి, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మెట్ల పాపయ్య, కల్తీ వీరమల్లు, సువర్ణపాక జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరానికి 10 వేల కోట్లు!

ఈ ఏడాది ప్రాజెక్టు వ్యయమిది



›› ఒక ఏడాదిలో అత్యధిక ఖర్చు చేసిన ప్రాజెక్టుగా చరిత్ర

›› వచ్చే ఏడాదీ భారీగా ఖర్చు చేసే అవకాశం

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఈ ఆర్థిక సంవత్సరం (2017-18)లో అత్యధికంగా నిధులు ఖర్చు చేశారు. గతంలో ఏ ప్రాజెక్టులకు లేని విధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ.10,470కోట్లు ఖర్చుపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 20 రోజులు ఉన్నందున ఈ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అయిన వ్యయానికి సంబంధించిన లెక్కలను పరిశీలిస్తే.. ప్రతి నెల సుమారు రూ.950కోట్లు ఖర్చు చేస్తూ వచ్చారు. భారీగా నిధులు అందుబాటులోకి తీసుకొచ్చినందున ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. సుమారు 18లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించడం కోసం ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్ని ఈ ఏడాది చివరిలోగా పూర్తి చేసి, ఆయకట్టుకు సాగునీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దాంతో పనులను మూడు షిఫ్టులుగా విభజించి చేస్తున్నారు. నిధుల కొరత ఏర్పడకుండా ఉండడం కోసం వివిధ బ్యాంకుల నుంచి ప్రత్యేక రుణాలను కూడా తీసుకుంటున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటి వరకు చేసిన వ్యయం రూ. 10,470 కోట్లల్లో వివిధ బ్యాంకుల నుంచి రూ. 7,650 కోట్లను రుణంగా తీసుకున్నారు. కాళేశ్వరంలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్‌హౌజ్‌ల నిర్మాణాలకు ఈ ఏడాది సుమారు రూ.4,190 కోట్లను ఖర్చు చేశారు. అలాగే ఇతర ప్యాకేజీల పనుల కోసం మరో రూ. 4,930 కోట్లు ఖర్చుపెట్టారు. భూ సేకరణ కోసం రూ. 1,315 కోట్లను ఖర్చు చేశారు. ఒక ప్రాజెక్టు నిర్మాణం కోసం ఒకే ఏడాది రూ. 10 వేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేసిన సందర్భం రాష్ట్రంలో ఇప్పటి వరకు లేదు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి భారీగానే ఖర్చు చేయనున్నారు. కాళేశ్వరం నుంచి ఈ ఏడాది డిసెంబరులో నీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా బ్యారేజీలు, పంప్‌హౌజ్‌ల నిర్మాణ పనుల్ని వేగంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని గోదావరి నుంచి పంపింగ్ చేయడానికి వీలుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్‌హౌజ్‌లు చాలా కీలకమైనవి. దిగువ గోదావరి నీటిని ఎల్లంపల్లి వరకు లిఫ్టు చేయడానికి ఈ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంది. ఎల్లంపల్లికి చేరిన నీటిని ప్రత్యేక లిఫ్టులు, టన్నెళ్ల ద్వారా మిడ్‌మానేరు రిజర్వాయర్‌లోకి, అక్కడి నుంచి మల్లన్నసాగర్‌లోకి తరలించాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన పంప్‌హౌజ్‌లు, టన్నెళ్లు, ఇతర ప్రధాన కాల్వల పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయి. కొన్ని పంప్‌లకు డ్రై రన్‌ను నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తి చేసి, జూన్, జూలై నెలల మధ్య ట్రయల్ రన్‌ను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం నుంచి రావాల్సిన కీలకమైన అనుమతులు ఇప్పటికే వచ్చాయి. దీంతో ప్రాజెక్టు పనులను ఆపాలని వివిధ కోర్టుల్లో నమోదైన కేసుల ప్రభావం ప్రాజెక్టుపై లేదు. నిర్మాణ పనులకు నిధులను అందుబాటులో పెట్టడమే ఇప్పుడు ప్రభుత్వానికి పెద్ద సవాల్. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం బ్యాంకుల నుంచి రుణాన్ని తీసుకోవడం ద్వారా ప్రాజెక్టుకు నిధుల కొరతను పరిష్కరించినట్టయింది.

కాంగ్రెసోళ్లు కొంపలు ముంచారు

›› అప్పుడు దోచుకొని.. ఇప్పుడు యాత్రలా?

›› కాంగ్రెస్ వల్లే నల్లగొండలో ఫ్లోరైడ్ పెరిగింది

›› ఏడుసార్లు గెలిచిన జానా ఏంచేశారు?

›› కారులో కాలిన 3కోట్లు ఉత్తమ్‌వి కాదా?

›› రేవంత్.. ఓ చిల్లర దొంగ

›› వీళ్లా టీఆర్ఎస్‌పై ఆరోపణలు చేసేది?

›› 2019లో కాంగ్రెస్‌ను మట్టికరిపించాలి

›› కోదాడ నుంచే గులాబీ జెండా ఎగరాలి

›› మంత్రి కేటీఆర్ పిలుపు

›› డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన





కోదాడలో జరిగిన బహిరంగ సభకు హాజరైన జనం, సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

కోదాడ, మార్చి 6: ఐదు దశాబ్దాల పాలనలో కొంపలు ముంచిన కాంగ్రెసోళ్లు ఇప్పుడు బస్సుయాత్ర చేపట్టడం హాస్యాస్పదమని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. 100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్ర చేపట్టిన చందంగా రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్ నాయకులు బస్సుయాత్ర చేపట్టారని ఎద్దేవా చేశారు. సూర్యాపేట జిల్లా కోదాడలో మంగళవారం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతిసభలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో ఇన్నోవా కారులో కాలిన రూ.3కోట్లు ఉత్తమ్‌వి కావా? అని ప్రశ్నించారు. నీతిమంతమైన పాలన గురించి ఉత్తమ్ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన చిల్లర దొంగ రేవంత్‌రెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో ఇవ్వలేకపోయిన 24 గంటల విద్యుత్తును టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నరేళ్లలోనే ఇస్తోందన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో పింఛను కోసం కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని.. అప్పట్లో ఏడాదికి 29లక్షల మంది లబ్ధిదారులకు రూ.850 కోట్లు ఇస్తే తమ ప్రభుత్వం 40లక్షల మందికి రూ.5,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పింఛన్లు ఇచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ ప్రతి పేద బిడ్డకు ఆరు కేజీల బియ్యాన్ని, మేనమామ మాదిరిలా ప్రతి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి/షాదీముబారక్ ద్వారా రూ.75,116లను అందిస్తున్నారని వివరించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్ని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ పెరిగిందని, జానారెడ్డి 7సార్లు గెలిచి ప్రజలకు ఏంచేశారో చెప్పాలని నిలదీశారు. ఆయన వల్ల ప్రజలకు ఏమీ ప్రయోజనం లేకపోగా ఫ్లోరైడ్ పెరిగిందని ధ్వజమెత్తారు. రైతులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా అని నిలదీశారు. తెరాస ప్రభుత్వంతో రైతులకు స్వర్ణయుగం వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ రైతుల కోసం దేశంలో ఏ నాయకుడూ చేయని ఆలోచన చేసి, పెట్టుబడి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 75 లక్షల రైతు కుటుంబాలకు రూ.5లక్షల బీమా పథకాన్ని ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా కోదాడకు నీళ్లు తెచ్చి భూములను సస్యశ్యామలం చేస్తామన్నారు. 2019 ఎన్నికల్లో తెలంగాణ ముఖ ద్వారమైన కోదాడ నుంచే గులాబీ జెండాను రెపరెపలాడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

జీవశాస్త్ర అభివృద్ధికి విజన్ 2030

పరిశోధనలకు జీనోమ్ వ్యాలీలో ఇంక్యుబేటర్: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): జీవశాస్త్ర రంగంలో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళతామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ రంగంలో అభివృద్ధి సాధించేందుకు 'విజన్ 2030' పేరుతో ప్రణాళికను రూపొందిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో తెలంగాణ జీవశాస్త్ర సలహా కమిటీతో ఆయన సమావేశమయ్యారు. నగరంలోని అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు రాష్ట్రంలో జీవశాస్త్ర రంగ అభివృద్ధికి దోహదం చేస్తాయని కమిటీ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేసిన విధంగానే జీవశాస్త్ర రంగాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో జీవశాస్త్ర రంగం తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి వచ్చేలా చూస్తామన్నారు. ఈ రంగంలో డిజిటల్ మెడిసిన్, ఫార్మా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటి ద్వారా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ జీవశాస్త్ర పర్యావరణ వ్యవస్థను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ రంగంలోని పరిశోధనలకు ఊతం ఇచ్చేందుకు టీ-హబ్ లాంటి ఒక ఇంక్యుబేటర్‌ను జీనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐదు వ్యాధులను ఎంచుకొని వాటి కట్టడికి అవసరమయ్యే పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఫార్మా కంపెనీలు, విద్యా సంస్థలు, సీసీఎంబీ వంటి పరిశోధన సంస్థల మధ్య సమన్వయం పెంచేందుకు 'రిచ్' ప్రయత్నిస్తోందన్నారు. ఫార్మా, జీవశాస్త్ర రంగాల్లో పరిశోధనలు చేసేవారికి, స్టార్టప్‌లకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో వర్గ పోరు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతోంది. ఈ పోరు మధ్యలో కాంగ్రెస్‌లో చేరేందుకు ఇతర పార్టీల నేతలు కొందరు ప్రయత్నిస్తుండటంతో మరో కొత్త సమస్య తలెత్తుతోంది. సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే డీకే అరుణ వర్గాలు జిల్లాలో నువ్వా? నేనా? అన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ రెండు వర్గాల మధ్య టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ నలిగిపోతున్నట్లు తెలుస్తోంది. దీనికితోడు బీజేపీ నేత నాగం జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తుండటం ఉత్తమ్‌కు తలనొప్పిగా మారినట్లు సమాచారం. పార్టీ వర్గాలు చెబుతున్న వివరాల ప్రకారం.. నాగం చేరికను సామరస్యపూరిత వాతావరణంలో పరిష్కరిద్దామనే ప్రతిపాదనను జైపాల్‌రెడ్డితోపాటు జిల్లాకు చెందిన కొందరు నేతలు తిరస్కరించినట్లు సమాచారం. అయితే ఆయనను చేర్చుకునేందుకు ఎవరినీ బుజ్జగించాల్సిన అవసరం లేదనే ధోరణిలో వారు మాట్లాడుతున్నట్లు తెలిసింది. దాంతో అరుణను ఉత్తమ్ సముదాయించే ప్రయత్నం చేసినట్లు, కానీ.. ఆమె ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని అన్నట్లు సమాచారం.

అంతా వారేనా?

జైపాల్-డీకే వివాదానికి తోడు జిల్లాలోని బీసీ నేతలు స్వరం పెంచుతున్నారు. జిల్లాలోని అన్ని స్థానాలనూ రెడ్డి సామాజికవర్గానికే కట్టబెడితే జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల పరిస్థితి ఏం కావాలని బహిరంగంగానే నిలదీస్తున్నారు. టీపీసీసీ బీసీ సెల్ ఛైర్మన్ చిత్తరంజన్ దాస్ స్వతంత్రంగానే బీసీ ఎజెండా కోసం గళం విప్పుతున్నారు. ఇటీవల జడ్చర్లలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పార్టీలో బీసీలకు తగిన ప్రాధాన్యం లేదని, ఈసారి మాత్రం టికెట్ల కేటాయింపులో తగిన వాటా ఇవ్వాలని, కనీసం 41 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా లేదా జడ్చర్ల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తిని సన్నిహిత వర్గాల వద్ద వెల్లడించారు. కానీ, ఇటీవలే జడ్చర్లలో జరిగిన ఒక సభలో ఉత్తమ్.. ఈ స్థానానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. మరోవైపు మహబూబ్‌నగర్ టీడీపీ నేత ఎర్ర శేఖర్‌ను కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చేందుకు జిల్లాలోని మరో వర్గం ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. వనపర్తి నుంచి కూడా మరో బీసీ నేతను పార్టీలో తెచ్చేందుకు మంతనాలు సాగుతున్నట్లు సమాచారం. మరోవైపు చిత్తరంజన్‌దాస్ ఈ నెల 10వ తేదీన మహబూబ్‌నగర్‌లో బీసీ నేతల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. దీనికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్కను, పలువురు బీసీ నేతలను ఆహ్వానించనున్నట్లు సమాచారం.

మన నీళ్లపై కేంద్రం పెత్తనం

(మొదటి పేజీ తరువాయి)



నాగార్జున సాగర్‌లోకి చేరిన నీటిని పెన్నా బేసిన్ ద్వారా కావేరికి తరలించాలని నిర్ణయించిన కేంద్రం ప్రతిపాదనలు కూడా రూపొందించింది. ఈ ప్రాజెక్టుకు రూ.49 వేల కోట్ల ఖర్చు కానుందని అంచనా వేశారు. ఈప్రాజెక్టు డీపీఆర్‌ను తయారు చేయాలంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సీఎంల మధ్య ఒప్పందం కుదరాలి. ఈ ఒప్పందాన్ని వెంటనే కుదుర్చుకోవాలని తెలంగాణకు కేంద్రం సూచించింది. నదుల అనుసంధానం డీపీఆర్ తయారైతే ప్రాజెక్టు ఎక్కడ చేపట్టేది? అంచనా వ్యయం ఎంత? ఎంత నీటిని తరలిస్తారు? వంటి విషయాలపై స్పష్టత రానుంది. అయితే.. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న అకినేపల్లి ప్రాజెక్టును వ్యతిరేకించాలని రాష్ట్రం నిర్ణయించింది. కేంద్రం సూచించిన ఒప్పందానికి దూరంగా ఉండాలని భావిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గోదావరిలో 1480 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నాయి. ఇందులో తెలంగాణకు 954 టీఎంసీలు కేటాయించారు. నిజాంసాగర్, కడెం, సింగూరు, శ్రీరాంసాగర్ ద్వారా రాష్ట్రం 433 టీఎంసీలను ఉపయోగించుకుంటోంది. కాళేశ్వరం, ప్రాణహిత, సీతారామ, దేవాదుల వంటి నిర్మాణదశలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయితే మరో 470 టిఎంసీలను వాడు కునే అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో కృష్ణా బేసిన్‌లో నీటి కొరత తీవ్రం కానుందని రాష్ట్రప్రభుత్వం అంచనావేస్తోంది. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు అమల్లోకి వస్తే కర్ణాటక సర్కారు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తును పెంచి, నీటి వాడకాన్ని మరింత పెంచనుంది. కృష్ణా దిగువకు నీటి ప్రవాహం గణనీయంగా తగ్గిపోతుంది. పోలవరం ద్వారా కృష్ణా బేసిన్‌లోకి తరలించే 80 టీఎంసీల్లో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు 35 టీఎంసీలను వాడుకునే స్వేచ్ఛ ఉంది. ఈ నీటిని ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే ఉపయోగించుకుంటున్నాయి. కృష్ణా బేసిన్ భవిష్యత్తు అవసరాలను కూడా గోదావరి నీటి ద్వారానే తీర్చాల్సి ఉంటుందన్నది తెలంగాణ ప్రభుత్వ అంచనా. ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం గోదావరిలో 954 టీఎంసీలు, కృష్ణాలో 299 టీఎంసీల నీటి హక్కు తెలంగాణకు ఉంది. భవిష్యత్తులో రెండు నదుల బేసిన్ల నుంచి రాష్ట్రానికి 1500 టీఎంసీల నీరు అవసరమవుతుందని రాష్ట్రం అంచనా వేస్తోంది. రాష్ట్రానికి అవసరమున్న 1500 టీఎంసీల నీటిని చూపించిన తర్వాత మిగతా నీటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని రాష్ట్రం కోరనుంది. అందుకోసం నీటిలభ్యతను లెక్కించే హైడ్రాలజీ సర్వేను నిర్వహించాలని స్పష్టం చేసింది. ఈ నీటిని ఖరారు చేయకుండా నదుల అనుసంధానం పేరిట గోదావరి నీటిని కావేరికి తరలిస్తే వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అకినేపల్లి నుంచి గోదావరి నీటిని ఇతర బేసిన్లకు తరలించొద్దని ఢిల్లీ సమావేశంలో మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. హైడ్రాలజీ సర్వేను నిర్వహించకుండా చేపట్టే అనుసంధానాన్ని వ్యతిరేకించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రుల సమావేశంలోనూ కేంద్ర జల వనరుల శాఖ సహాయ మంత్రి దృష్టికి హరీశ్‌రావు ఈ అంశాన్ని తీసుకెళ్లారు. అయినా కేంద్రం ఏకపక్షంగా అకినేపల్లి నుంచి గోదావరి నీటిని ఇతర బేసిన్లకు తరలించడానికి ప్రయత్నిస్తూనే ఉంది.

లెక్కించే పద్ధతి ఇదేనా?

గోదావరి నీటిని అంచనా వేయడంలో కేంద్రం ద్వంద ప్రమాణాలు పాటిస్తోందనే అభిప్రాయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కాళేశ్వరం, సీతారామ, దేవాదులు, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులకు అనుమతిచ్చేందుకు గోదావరిలో నీటి లభ్యతకు నదిలోని 40 ఏళ్ల వరద ప్రవాహాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. ఇలా చేస్తే నదిలో నీటిలభ్యత తగ్గి ప్రాజెక్టుల నిర్మాణంలో హైడ్రాలజీ అనుమతులు పొందడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. అకినేపల్లి వద్ద లభించే గోదావరి నీటిని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం 110 ఏళ్ల గోదావరి వరదను పరిగణనలోకి తీసుకుంది. దీంతో నీటి లభ్యత పెరిగింది. ఈ విధానాన్ని రాష్ట్రం ప్రశ్నిస్తోంది.

గోదావరిలో తెలంగాణ వాడకం	
ప్రాజెక్టు పేరు	నీరు (టీఎంసీల్లో)
నిజాంసాగర్	58
సింగూరు	17.51
ఎస్సారెస్పీ-1	130.55
కడెం	11.75
కిన్నెరసాని	8.14
మధ్య, చిన్నతరహా	177.09
మొత్తం	433.04
నిర్మాణంలో ఉన్నవాటి అవసరాలు	
ఎస్సారెస్పీ-2	23
ఎఫ్ఎఫ్‌సీ	19.98
ఎల్లంపల్లి	60.36
ప్రాణహిత	20
కాళేశ్వరం	180
దేవాదుల	60
కంతనపల్లి	30
సీతారామ	50
ఇతర ప్రాజెక్టులు	26.96
మొత్తం	470.30

ఛత్తీస్‌గఢ్ నీటినే తీసుకెళతాం

అకినేపల్లి నుంచి తరలించే 247 టీఎంసీల నీరు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవంటూ నదుల అనుసంధానంపై కేంద్రం కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిలోని 247 టీఎంసీలను గోదావరి నుంచి కావేరికి తరలిస్తామని ప్రకటించింది.

కురవలకూ సబ్సిడీ గొర్రెలు: తలసాని

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని కురవ కులస్థులకు కూడా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేస్తామని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం గద్వాల నియోజకవర్గం ఇన్‌చార్జ్ కృష్ణమోహన్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటాముడు తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రులు తలసాని, జూపల్లి కృష్ణారావులను కలిశారు. తెలంగాణ ప్రభుత్వం గొల్ల, కురమలకు అమలు చేస్తున్న సబ్సిడీ గొర్రెల పథకాన్ని తమకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి తలసాని మాట్లాడుతూ కురవ కులస్థులకు కూడా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. ఇప్పటికి 47 లక్షలకు పైగా గొర్రెలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామన్నారు.


సమావేశంలో మంత్రులు పోచారం, ఈటల, కేటీఆర్, హరీశ్, జూపల్లి

రైతుకు లాభసాటి ధరే ప్రభుత్వ లక్ష్యం

- త్వరలో ప్రభుత్వానికి సబ్‌కమిటీ నివేదిక: పోచారం

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయరంగాన్ని పటిష్టం చేయడానికి, రైతు పండించిన పంటకు లాభసాటి ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు వివిధ రకాల రాయితీలకు ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ మంగళవారం సచివాలయంలోని డీ-బ్లాక్ లో సమావేశమైంది. సభ్యులుగా ఉన్న మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఈటెల రాజేందర్, జూపల్లి కృష్ణారావు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ చైర్మన్ మంత్రి పోచారం మీడియాతో మాట్లాడారు. ప్రాంతాలకు అనుగుణంగా పండే పంటల విస్తీర్ణం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిశ్రమలు, నూతనంగా అవసరమయ్యే పరిశ్రమలపై చర్చ జరిగిందన్నారు. రైతులు పండించిన పంటలను ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఇతర ప్రాంతాలు, దేశాలకు ఎగుమతి చేసి వాటికి మంచి ధరలు వచ్చే విధంగా విధానాలను రూపొందించడమే కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు ఉద్దేశమన్నారు. ఈ నెల 15న మరోసారి సమావేశమై నివేదిక సిద్ధం చేయనున్నట్లు పోచారం తెలిపారు.

మూడు విడతలుగా పెట్టుబడి సాయం

- ఆర్డర్ చెక్కులు పంపిణీ చేయనున్న సర్కారు

హైదరాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఎకరాకు రూ. 4 వేలు చొప్పున పంట పెట్టుబడి సాయాన్ని మూడు విడతల్లో అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పథకం అమల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 71.25 లక్షల చెక్కులను పంపిణీ చేయాల్సి ఉంది. ఈ చెక్కుల ముద్రణ ఒక్క బ్యాంక్ వల్ల సాధ్యం కాకపోవడంతో ఎస్‌బీఐ, ఆంధ్రాతో పాటు మరో నాలుగు బ్యాంకులకు అప్పగించినట్లు అధికారులు చెబుతున్నారు. ఏ బ్యాంక్‌కు ఏయే మండలాలు కేటాయించాలన్నదానిపై బుధవారం బ్యాంకర్లతో ఆర్థిక, రెవెన్యూ, వ్యవసాయశాఖల అధికారులు నిర్వహిస్తున్న సమావేశంలో ఖరారు కానుంది. వాస్తవానికి చెక్కుల ముద్రణలో రైతుల పేర్లు, ఖాతా తదితర వివరాలకు సంబంధించి రెవెన్యూశాఖ ఇచ్చే వివరాలే కీలకం. ఈ నేపథ్యంలో రెవెన్యూశాఖ డిజిటలైజేషన్ పూర్తి చేసి.. ఒక వైపు వివరాలు ఇస్తుంటే.. మరో వైపు చెక్కుల ముద్రణ, వాటి పంపిణీ ప్రక్రియను కొనసాగించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి విడతకూ 15 రోజుల చొప్పున మూడు విడతల్లో పెట్టుబడి సాయం చెక్కుల పంపిణీ జరగనున్నట్లు వారు అంటున్నారు. కాగా.. పెట్టుబడి సాయం పంపిణీలో భాగంగా రైతులకు ఆర్డర్ చెక్కుల పంపిణీ జరగనుంది. ఈ చెక్కులను రైతు ఏ బ్యాంకులోనైనా మార్చుకోవచ్చని, అయితే బ్యాంక్ అకౌంట్ తప్పనిసరని అధికారులు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ వెంటే జేఎంఎం

- ఎన్నికల పొత్తును ముందే ఖరారు చేసుకున్న జార్ఖండ్ పార్టీ
- రాహుల్- హేమంత్‌సోరెన్‌ల సమక్షంలో ఒప్పందం



న్యూఢిల్లీ, మార్చి 6: మూడో ఫ్రంట్ ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతు ప్రకటించిన జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)- రెండ్రోజులు తిరక్కుండానే వైఖరి మార్చేసింది. త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికల్లోనూ, వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి బరిలో దిగుతామని ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, జేఎంఎం నేత హేమంత్‌సోరెన్ మధ్య ఒప్పందం కుదిరింది. గతంలో కూడా ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఉండేది. 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో జేఎంఎంతో పొత్తును కాంగ్రెస్ తెగతెంపులు చేసుకుంది. మళ్లీ 2016లో రాజ్యసభ ఎన్నికల వేళకు రెండు పార్టీల మధ్య సఖ్యత కుదిరింది. ఇపుడు తిరిగి- జేఎంఎం నేతృత్వంలో సంయుక్తంగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ అంగీకారం తెలిపింది. "ఈ నెల 23 న జార్ఖండ్‌లో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి జేఎంఎం మద్దతిస్తుంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల ఒప్పందం కుదుర్చుకొని ప్రజల వద్దకు వెళతాం. ఇదీ నిర్ణయం" అని జార్ఖండ్ ఏఐసీసీ ఇన్‌చార్జి ఆర్‌పీఎన్ సింగ్ మీడియాకు చెప్పారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి అయిన హేమంత్- నెలరోజులుగా కాంగ్రెస్‌తో మంతనాలు సాగిస్తున్నారు. మధ్యలో నాలుగేళ్ల విరామం వచ్చినప్పటికీ.. ఒప్పందం కుదురుతుందని అంతా భావించారు. కాంగ్రెస్‌పై ఒత్తిడి పెంచడానికే 'హేమంత్- కేసీఆర్‌ల సంభాషణ' తెలిపిఉంటారని ఏఐసీసీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

కేసీఆర్‌తో కలిసి నడుద్దాం

స్టాలిన్‌కు మమత ఫోన్




చెన్నై, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, కాంగ్రెసేతర కూటమి ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి నడుద్దామని పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ డీఎంకే కార్యాచరణ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌కు సూచించారు. ఈ మేరకు ఆమె సోమవారం రాత్రి స్టాలిన్‌కు ఫోన్ చేసినట్టు డీఎంకే వర్గాలు తెలిపాయి. ప్రాంతీయ పార్టీలు కలిసి పని చేస్తే 75 ఎంపీ స్థానాలను చేజిక్కించుకోవచ్చని మమత సూచించినట్టు పేర్కొన్నాయి. తృతీయ కూటమి సమావేశం తొలిగా చెన్నైలోనే జరిగే అవకాశముందని చర్చ జరుగుతోంది.

ఎన్నికల సమయంలో నిర్ణయం: స్టాలిన్

తృతీయ కూటమిపై ఎన్నికల సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని డీఎంకే కార్యాచరణ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కూటమి ఏర్పాటు గురించి పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ తనను ఫోన్‌లో సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. ఎన్నికలప్పుడు తమ నిర్ణయం చెబుతానని ఆమెకు వివరించానన్నారు. తమిళ సినీనటుడు రజనీకాంత్ చెబుతున్నట్టు రాష్ట్రంలో రాజకీయ వెలితి లేదని, డీఎంకేకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. త్రిపురలో లెనిన్ విగ్రహానికి పట్టిన గతే రాష్ట్రంలో పెరియార్ విగ్రహానికీ పడుతుందన్న బీజేపీ నేత హెచ్.రాజాను గూండా చట్టం కింద అరెస్టు చేయాలని స్టాలిన్ డిమాండ్ చేశారు.

పవర్ గ్రూప్‌లకు పవర్ కట్!

(మొదటి పేజీ తరువాయి)

స్థాపించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆయనకు మేనల్లుడు హరీశ్‌రావు అన్నీ తానై వ్యవహరించారు. ఇది 2004 వరకు కొనసాగింది. కేసీఆర్ తర్వాత అంతా హరీశ్ అన్నట్లు పార్టీ శ్రేణులు భావించాయి. ఆ సమయంలో కేసీఆర్ తనయుడు కేటీఆర్, కూతురు కవిత అమెరికాలో ఉన్నారు. 2004లో కేసీఆర్ సిద్దిపేట అసెంబ్లీ, కరీంనగర్ లోక్‌సభ స్థానం రెండింటిలోనూ పోటీచేసి గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఢిల్లీలో లాబీయింగ్ చేయాలనే ఉద్దేశంతో ఆయన సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, కరీంనగర్ ఎంపీగా కొనసాగారు. నాడు కేంద్రంలో యూపీఏ సర్కారుతో పాటు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో టీఆర్ఎస్ చేరింది. పార్టీ తరపున మంత్రి పదవులు చేపట్టిన వారిలో హరీశ్ కూడా ఉన్నారు. ఎమ్మెల్యే కాకుండానే మంత్రి పదవి దక్కించుకోవటం ద్వారా టీఆర్ఎస్‌లో ఆయన ప్రాధాన్యత చెప్పకనే చెప్పినట్లు అయింది. తదుపరి ఆరు నెలల్లోగా సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో హరీశ్ పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఢిల్లీలో ఉన్నప్పుడు, ఆయన తరపున రాష్ట్రంలో వ్యవహారాలన్నింటినీ హరీశ్‌రావే చక్కబెట్టేవారు. తొలి నుంచి పార్టీలో ఉండటం, కష్టించి పని చేసే తత్వం వల్ల అప్పుడే హరీశ్ టీఆర్ఎస్‌లో కేసీఆర్ తర్వాత బలమైన పవర్ గ్రూప్‌గా అవతరించారు. మారిన రాజకీయ సమీకరణాల దరిమిలా స్వల్ప వ్యవధిలోనే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి టీఆర్ఎస్ మంత్రులు బయటికి వచ్చారు. కేసీఆర్ ఎంపీ పదవికి కూడా రాజీనామా చేయటంతో 2006 నవంబరులో కరీంనగర్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. అంతకంటే కొద్ది రోజుల ముందు కేటీఆర్, కవిత అమెరికా నుంచి తిరిగి వచ్చి టీఆర్ఎస్ కార్యక్రమాల్లో క్రియాశీలకం అయ్యారు. కరీంనగర్ ఉప ఎన్నికల తర్వాత కవిత తెలంగాణ జాగృతి సంస్థను ప్రారంభించి క్షేత్ర స్థాయిలో పని ప్రారంభించారు. కేటీఆర్ పార్టీ నేతగా కొనసాగుతూ 2009 సాధారణ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే పార్టీలో కొత్తగా కేటీఆర్, కవిత పవర్ గ్రూపులు ఏర్పడ్డాయి. కేసీఆర్‌ను మినహాయిస్తే పార్టీలో చాలాకాలం హరీశ్‌రావు, కేటీఆర్, కవిత వేర్వేరు పవర్ గ్రూపులుగా చలామణి అవుతూ వస్తున్నారు. వీరితో పాటు వినిపించే మరోపేరు జోగినపల్లి సంతోష్‌రావు. టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అయిన సంతోష్ కూడా టీఆర్ఎస్‌లో కేసీఆర్ కుటుంబ సభ్యుడిగా ఉంటూ వచ్చారు. 2004 నుంచి ఆయన కేసీఆర్ వెన్నంటి నడుస్తున్నారు. గత 15 ఏళ్లలో ఆయన కూడా పవర్ గ్రూప్‌గా ఎదిగారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కూడా ఏర్పడి, టీఆర్ఎస్ తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటంతో కేటీఆర్, కవిత, హరీశ్‌లలో కేసీఆర్ వారసుడు ఎవరు? అనే చర్చ తెరపైకి వచ్చింది. అంతకంటే ముందు నుంచే కేసీఆర్ తన మేనల్లుడు హరీశ్‌తో కంటే, కొడుకు, కూతురుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ వచ్చారనే అభిప్రాయం టీఆర్ఎస్ వర్గాల్లో ఉంది. రానురాను హరీశ్ పవర్ గ్రూపుతో పోల్చుకుంటే, కేటీఆర్, కవిత పవర్ గ్రూపులు బలోపేతం అయ్యాయనే అభిప్రాయం ఏర్పడింది. అధినేత కేసీఆర్ ఉద్యమ సమయంలో, రాష్ట్రం ఏర్పడ్డాక అప్పగించిన అనేక టాస్క్‌లను హరీశ్ విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ, ఆయనను మంత్రివర్గంలో తాను నిర్వహిస్తున్న శాఖలకే పరిమితం చేసున్నారనే వాదన క్షేత్రస్థాయి వరకు వెళ్లింది. వారసుడి అంశం వచ్చేసరికి పార్టీలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పటికీ.. 'కేసీఆర్ వారసుడు కేటీఆరే. ఆయన నాయకత్వంలో పని చేయటానికి సిద్ధం' అనే ప్రకటనలు హరీశ్, కవిత నుంచి వెలువడ్డాయి. పార్టీలో, ప్రభుత్వంలో ఇప్పటికే కేటీఆర్‌తో పోల్చుకుంటే హరీశ్ ప్రభ తగ్గిందని టీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు. కేటీఆర్ చుట్టూనే అధికారం కేంద్రీకృతమై ఉండే విధంగా కవిత ప్రాబల్యాన్ని కూడా తగ్గించే ప్రయత్నాలు మొదలైనట్లు చర్చ జరుగుతోంది. ఆమె ఆధ్వర్యంలో పనిచేస్తున్న జాగృతిలో అన్ని స్థాయిల్లోని శాఖలను ఇటీవల రద్దు చేశారు. తెలంగాణ జాగృతిలోనూ రాజకీయ ఆకాంక్షలతో పనిచేసే వారు పెరగటం, వచ్చే ఎన్నికల్లో జాగృతి బాధ్యుల్లో కొందరు టికెట్లు ఆశిస్తున్న క్రమంలో కమిటీల రద్దు చర్చనీయాంశమైంది. దీంతో రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతి ఒక స్వచ్ఛంద సంస్థగా మాత్రమే కొనసాగబోతున్నదనే ఒక ప్రచారం జరుగుతోంది. ఎంపీ కవిత వచ్చే ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్తుండటంతో కాబోయే సీఎం కేటీఆర్ అనే అభిప్రాయానికి అందరూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కవిత ఒకవేళ వచ్చే ఎన్నికల్లో జగిత్యాలలో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందితే, ఆమె మరో పవర్ గ్రూపుగా కొనసాగుతుందని, ఇది కేటీఆర్‌కు భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారవచ్చనే ఉద్దేశంతో మళ్లీ కవితను నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేయించబోతున్నారని ప్రచారం జరుగుతోంది. కవిత బాటలో మంత్రి హరీశ్‌ను కూడా వచ్చే ఎన్నికల్లో లోక్‌సభకు పోటీ చేయిస్తారని చెబుతున్నారు. ఆయనను జహీరాబాద్ నుంచి పోటీ చేయిస్తారని, కేసీఆర్ ఒకవేళ నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తే, హరీశ్‌రావుకు మెదక్ లోక్‌సభ సీటు ఇస్తారని అంటున్నారు. జోగినపల్లి సంతోష్‌రావును రాజ్యసభకు పంపాలని ఇప్పటికే నిర్ణయం తీసుకోవడంతో ఆయన కూడా కేసీఆర్‌కు సాయంగా ఢిల్లీకే పరిమితం అయ్యే అవకాశాలున్నాయి. ఈ రకంగా హరీశ్‌రావు, కవిత, సంతోష్‌ల పవర్ గ్రూపుల బెడద ఉండకుండా, రాష్ట్ర పార్టీ, ప్రభుత్వంలో కేటీఆర్ పవర్ గ్రూప్ ఒక్కటే ఉండేలా అధినేత కేసీఆర్ పావులు కదుపుతున్నట్లు పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి.

కాంగ్రెస్, బీజేపీలవి ఓటు బ్యాంకు రాజకీయాలు

- తెలంగాణ అభివృద్ధిని దేశమంతా వర్తింపజేయాలన్నదే కేసీఆర్ కల
- రైతు సంక్షేమమే ఎజెండాగా దేశ రాజకీయాల వైపు: కడియం

భూపాలపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): 70 ఏళ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వదిలేసి ఓటు బ్యాంకు రాజకీయాలకే పాల్పడ్డాయని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆరోపించారు. అవినీతి, అక్రమాలతో దేశాన్ని భ్రష్టు పట్టించాయన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలలో మంగళవారం 50 పడకల ఆస్పత్రి భవనాల ప్రారంభోత్సవం అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. దేశ నాయకత్వం ఇక తెలంగాణ జెండా కిందకే రానుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఇతర రాష్ట్రాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతుల సంక్షేమానికి కేంద్రం చొరవ చూపడం లేదని, రైతు సంక్షేమమే ఎజెండాగా జాతీయ రాజకీయాల్లోకి రావాలని కేసీఆర్ నిర్ణయించారన్నారు. ఎకరాకు రూ.8 వేల పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇలాంటి పథకాలు దేశమంతా అమలు చేస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందని కేసీఆర్ ఆలోచిస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, పంట మార్పిడిపై అవగాహన కలిగించేందుకు రైతు సమన్వయ సమితులకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కేసీఆర్ నాయకత్వం దేశానికి అవసరమన్నారు. కేసీఆర్ ఏర్పాటు చేసే ఫ్రంట్‌కు దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోంద న్నారు. ప్రజలంతా మద్దతుగా నిలిచి తెలంగాణ జెండా కిందే దేశ నాయకత్వం ఉండేలా కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. స్పీకర్ మధుసూదనాచారి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



8న మినీ క్యాంపు కార్యాలయం ప్రారంభం

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మినీ క్యాంపు కార్యాలయాన్ని ఈ నెల 8వ తేదీన సీఎం కేసీఆర్ ప్రారంభించే అవకాశమున్నట్లు తెలిసింది. క్యాంపు కార్యాలయంలో ఉదయం 7:45 గంటలకు సీఎం కేసీఆర్ పుణ్యాహవచనం, వాస్తు పూజలు నిర్వహించనున్నారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆస్పత్రి, 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. వీటితో పాటు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొండపోచమ్మ ఆర్ అండ్ ఆర్ కాలనీకి శంకుస్థాపన చేసే అవకాశమున్నదని అధికారిక వర్గాల ద్వారా తెలిసింది.


పాదయాత్రను ప్రారంభిస్తున్న కే.లక్ష్మణ్

గెంతలేని పార్టీలతో ఫ్రంటా?

- ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కొత్త నాటకం: లక్ష్మణ్
- కుమారుడిని సీఎం చేసేందుకే కేసీఆర్ థర్డ్ ఫ్రంట్: చింతా

బీబీనగర్/హైదరాబాద్/మిర్యాలగూడ, మార్చి 6(ఆంధ్రజ్యోతి): గెంతలేని పార్టీలతో ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తానని సీఎం కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఢిల్లీ రాజకీయాల పేరుతో కొత్త నాటకానికి తెరలేపుతున్నారన్నారు. మూసీ ప్రక్షాళన కోరుతూ బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో చేపట్టిన మహాపాదయాత్రను మంగళవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల ఇబ్బందులు పరిష్కరించలేని వ్యక్తి ఢిల్లీకెళ్లి ఏం వెలగబెడ్తారని ప్రశ్నించారు. కుమారుడికి పట్టాభిషేకం చేసేందుకే సీఎం కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ అంశాన్ని తెరపైకి తెచ్చారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో విమర్శించారు. కేంద్రాన్ని బ్లాక్‌మెయిల్ చేసేందుకే జాతీయ ఫ్రంట్ నినాదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. భౌగోళిక సార్వభౌమాధికారం కేంద్రానికే ఉంటుందని బీజేపీ అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డి హైదరాబాద్‌లో స్పష్టం చేశారు. కేంద్రానికి అపరిమిత అధికారాలు ఎందుకు? కేంద్రం పెత్తనమేంటి? అంటూ సీఎం కేసీఆర్ మాట్లాడటం సరైంది కాదన్నారు.

'అచ్ఛే'దిన్ కాదు.. 'చచ్చే'దిన్

- బీజేపీ అంటే భారతీయ 'ఝూటా' పార్టీ : కర్నె ప్రభాకర్

హైదరాబాద్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మోదీ ప్రధాని అయితే 'అచ్ఛే'దిన్ వస్తాయన్నారని, కానీ దేశానికి, రాష్ట్రాలకు 'చచ్చే'దిన్ వచ్చాయని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆరోపించారు. ఆయన మంగళవారం టీఆర్ఎస్‌ఎల్పీలో విలేకరులతో మాట్లాడుతూ.. ఫెడరల్ స్ఫూర్తిని ప్రధాని మోదీ మంటగలుపుతున్నారన్నారు. రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీజేపీయేతర సీఎంలను ఆ పార్టీ బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆరోపించారు. కేంద్ర నిర్ణయాలకు టీఆర్ఎస్ మద్దతు పలికిన విషయాన్ని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. బీజేపీ.. భారతీయ ఝూటా పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు.

కొడుకును సీఎం చేసేందుకే ఫ్రంట్: కోదండ



నర్సంపేట టౌన్/మహబూబాబాద్/ఆలేరు, మార్చి 06: సీఎం కేసీఆర్ ప్రకటనతో తన కుమారుడికి ముఖ్యమంత్రి పదవి ఇస్తారని స్పష్టమైందని టీజేఏసీ చైర్మన్ కోదండరాం ఆరోపించారు. నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో కేసీఆర్ ఏం అభివృద్ధి చేశారని, దేశ రాజకీయాల్లోకి వెళ్లి ఏం చేస్తారని ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లా నర్సంపేట, మహబూబాబాద్‌లో ఆయన మాట్లాడుతూ మిలియన్ మార్చ్‌కు ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 10న ట్యాంక్‌బండ్‌పై ఆటపాట, ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. కాగా, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించని కేసీఆర్.. వాళ్లను రాజులను చేస్తాననడం హాస్యాస్పదమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి ఆలేరులో విమర్శించారు.

మళ్లీ తెరపైకి సోనియా

- 13న ప్రతిపక్షాలతో విందు భేటీ



న్యూఢిల్లీ, మార్చి 6: కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పావులు కదుపుతున్నారు. మూడో కూటమి ఏర్పాటు దిశగా మమతా బెనర్జీ చర్చలు జరుపుతున్నారు. తమకు 23-24 మిత్రపక్షాల మద్దతు ఉందని బీజేపీ ప్రకటిస్తోంది. సరిగ్గా, ఈ సమయంలోనే, కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియా గాంధీ రంగంలోకి దిగారు. మార్చి 13వ తేదీన విందు ఏర్పాటు చేశారు. దానికి రావాలంటూ ప్రతిపక్ష పార్టీలన్నిటినీ ఆహ్వానించారు. బీజేపీకి వ్యతిరేకంగా కూటమి కట్టేందుకే ఆమె ఈ భేటీ ఏర్పాటు చేశారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నిజానికి, సోనియా గాంధీ కొన్ని రోజుల కిందట అస్త్ర సన్యాసం చేశారు. పార్టీ పగ్గాలను కుమారుడు రాహుల్ గాంధీకి అప్పగించి విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ, తాజా పరిణామాల నేపథ్యంలో ఆమె ఒక్కసారిగా మళ్లీ నడుం బిగించి, ప్రతిపక్ష పార్టీలతో విందు భేటీ ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రతిపక్షాలను బలోపేతం చేయడమే కాకుండా 2019 ఎన్నికల నాటికి కూటమి ఏర్పాటుకు పునాదిని సిద్ధం చేయడమే ఈ భేటీ లక్ష్యమని తెలుస్తోంది. "అది కేవలం విందు మాత్రమే కాదు. ప్రతిపక్షాల ఐక్యత, బల ప్రదర్శన వేదిక" అని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఈ భేటీకి మోదీ సర్కారుపై గుర్రుగా ఉన్న ఎన్డీయే భాగస్వామ్య పక్షం టీడీపీని కూడా ఆహ్వానించినట్లు తెలిపారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సహా అగ్రశ్రేణి ప్రతిపక్ష నేతలంతా ఈ భేటీకి హాజరయ్యేలా చూడాలని సోనియా నిర్దేశించినట్లు వివరించారు. నిజానికి, ప్రస్తుతం మోదీ జైత్రయాత్రకు అడ్డుకట్ట వేయడం కాంగ్రెస్‌కు సాధ్యమేనా అనే సందేహాలను అనేక పార్టీలు వ్యక్తం చేస్తున్నాయి. మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ సరిగా పోరాడలేకపోతోందని, దానికి దిశ, దశ కరువైందనే వ్యాఖ్యలను ఆ పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మోదీని నిలువరించాలంటే బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటే పరిష్కారమని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఒకవైపు కాంగ్రెస్ బలహీనపడుతోంది. మరో వైపు, ప్రాంతీయ పార్టీలు బలోపేతమవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిపక్షాలను ఏకం చేయడం, మళ్లీ యూపీఏకు అంటుకట్టడం కాంగ్రెస్‌కు తొలి సవాల్‌గా భావిస్తున్నారు. 2004 ఎన్నికల ముందు సోనియా మంచి ఆరోగ్యంతో ఉన్నారు. ఆ పార్టీ చేతిలో పలు రాష్ట్రాలు ఉన్నాయి. వాజపేయి ప్రభుత్వంపై పోరాటానికి పలు పార్టీలను ఆమె కూడగట్టారు. కానీ, అనారోగ్యంతో ఇప్పుడు ఆమె కనుమరుగు కాగా.. పార్టీ పగ్గాలు రాహుల్‌కు అప్పగించారు. ఆయన సమర్థతపై దేశవ్యాప్తంగా చాలా పార్టీల అధినేతలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్సీపీ అధినేత శరద్ పవార్, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ, ఎస్పీ అధినేత ములాయం, బీఎస్పీ అధినేత్రి మాయావతి వంటి నేతలు రాహుల్ నాయకత్వంలో పని చేయడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బలహీనంగా ఉన్న కాంగ్రెస్‌కు నాయకత్వం ఇచ్చేందుకు కొన్ని ప్రాంతీయ పార్టీలు సిద్ధంగా లేవని, రాబోయే రోజుల్లో ప్రధాని అభ్యర్థి ఎవరనే ప్రశ్న కూడా ఉత్పన్నం కానుందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే, మోదీ వ్యతిరేక ఫ్రంట్‌ను బలోపేతం చేయడానికి సోనియా స్వయంగా రంగంలోకి దిగారని ఆ పార్టీ వర్గాలు వివరిస్తున్నాయి. గుజరాత్ ఎన్నికలు, రాజస్థాన్ ఉపఎన్నికల తర్వాత రాహుల్ సమర్థతపై కొంత సానుకూలత వ్యక్తమవుతున్నా, యూపీఏలోని అత్యధిక మిత్రపక్షాలు సోనియా నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని, ఆమె నాయకత్వంలో మళ్లీ ఏకం కావడానికి ముందుకు వచ్చే అవకాశం ఉందని అంటున్నాయి.

కోటా కొట్లాట

(మొదటి పేజీ తరువాయి)


కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బాల్క సుమన్, సీతారాం నాయక్, ప్రభాకర్ రెడ్డి, జి.నగేశ్, మల్లారెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు ప్లకార్డులు పట్టుకుని 'ఏక్ దేశ్.. ఏక్ నీతి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. లోక్‌సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ పోడియంను చుట్టుముట్టి ఆందోళన చేపట్టారు. అదే సమయంలో, ప్రత్యేక హోదా కోసం టీడీపీ, కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలంటూ అన్నాడీఎంకే, నీరవ్ మోదీ ఎక్కడున్నాడంటూ తృణమూల్ కాంగ్రెస్, మరాఠా భాషకు ప్రాచీన హోదా ఇవ్వాలంటూ శివసేన ఎంపీలు సైతం వెల్‌లోకి వచ్చి నిరసన తెలిపారు. ఓవైపు టీఆర్ఎస్ ఎంపీల నినాదాలు. టీడీపీ ఎంపీల నిరసనలు. అన్నాడీఎంకే ఎంపీల ఆందోళనలు. తృణమూల్ కాంగ్రెస్, శివసేన ఎంపీల నినాదాలు. వంద మందికిపైగా ఎంపీలు వెల్‌లోకి చేరి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినదించడంతో లోక్‌సభ హోరెత్తింది. లోక్‌సభ సిబ్బంది కూడా తమ స్థానాల్లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో, కార్యకలాపాలు ప్రారంభించకుండానే, ప్రారంభమైన వెంటనే సభను స్పీకర్ వాయిదా వేశారు. అనంతరం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైంది. అప్పుడు కూడా అదే పరిస్థితి పునరావృతమైంది. అన్ని పార్టీలకూ సంబంధించి దాదాపు వంద మందికిపైగా ఎంపీలు పెద్దపెట్టున నినాదాలు ఇవ్వడంతో హెడ్‌ఫోన్స్ పెట్టుకున్నా స్పీకర్ మాటలు వినపడని పరిస్థితి ఏర్పడింది. ఆ గందరగోళం మధ్యలోనే సభను నడిపేందుకు స్పీకర్ ప్రయత్నించారు. సభ్యులు తమ స్థానాల్లో కూర్చోవాలని పార్లమెంట్ వ్యవహారాల మంత్రి అనంత్‌కుమార్ అభ్యర్థించారు. ఆ సమయంలో కెమెరాలో ఆయన కనిపించకుండా ఎంపీ వినోద్ ప్లకార్డు పూర్తిగా అడ్డుగా పెట్టారు. రెండు నిమిషాలపాటు టీఆర్ఎస్ నినాదం ఉన్న ప్లకార్డే టీవీల్లో ప్రసారమైంది. అనంతరం, బ్యాంకింగ్ రంగంపై చర్చ జరగాలని కోరిన కాంగ్రెస్ వెనక్కి తగ్గడంపై అనంత్‌కుమార్ కామెంట్స్ చేశారు. దానిపై కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేసింది. దీంతో స్పీకర్ సభను మరుసటి రోజుకు వాయిదా వేశారు.

రిజర్వేషన్లు ఇందుకే!

రిజర్వేషన్లు కల్పించుకునే అధికారాన్ని రాష్ట్రాలకే అప్పగించాలని టీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు నేపథ్యాన్ని ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వినోద్‌కుమార్ వివరించారు. దాని ప్రకారం.. తెలంగాణ ఏర్పాటుతో కొత్త రాష్ట్రంలో గిరిజన జనాభా 6 శాతం నుంచి 9.08 శాతానికి పెరిగింది. దానిపై విశ్రాంత ఐఏఎస్ అధికారి చెల్లప్ప నేతృత్వంలో కమిషన్ వేసి సీఎం కేసీఆర్ అధ్యయనం చేయించారు. గిరిజనుల రిజర్వేషన్లను రాజ్యాంగం ప్రకారం 9.08 శాతానికి పెంచాలని ఆ కమిషన్ సూచించింది. ఇక, ఉమ్మడి ఏపీలో ముస్లిం జనాభా 9.56 శాతం ఉండగా తెలంగాణలో అది 12.68 శాతానికి పెరిగింది. దానిపై విశ్రాంత ఐఏఎస్ జి. సుధీర్ నేతృత్వంలోని కమిషన్ అధ్యయనం చేసి బీసీ కమిషన్‌కు నివేదిక సమర్పించింది. బీసీ-ఈ విభాగంలో మైనారిటీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించింది. ఈ నేపథ్యంలోనే, కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులు, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూ.. మొత్తం రిజర్వేషన్లను 50 నుంచి 62 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దానిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. 1992లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. ఇదే అంశం గతంలో తమిళనాడులో తలెత్తినప్పుడు అక్కడి అసెంబ్లీ తీర్మానం తీసుకుని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చారు. మహారాష్ట్రలోనూ ఇలాగే పెంచుకున్నారు. కానీ, తెలంగాణ ప్రభుత్వం తీర్మానం పంపి ఏళ్లు గడుస్తున్నా కేంద్రం నుంచి ఎటువంటి స్పందన లేదు. దాంతో, రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4)ని సవరించాలని, రిజర్వేషన్లపై అధికారాన్ని రాష్ట్రాలకే ఇవ్వాలని టీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇప్పుడు ఈ డిమాండ్ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలను ఆకర్షిస్తోంది.

నిరసన కొనసాగిస్తాం: జితేందర్ రెడ్డి

కేంద్రం తండ్రి పాత్రలో అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని, ఒక రాష్ట్రానికి ఒక నీతి, మరో రాష్ట్రానికి మరో నీతి అవలంబించకూడదని టీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత జితేందర్‌రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రిజర్వేషన్లు పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపి నాలుగేళ్లైనా కేంద్రం స్పందించడం లేదని మండిపడ్డారు. అందుకే నిలదీసేందుకు సిద్ధమయ్యామని, నిరసన కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్రాలకు స్వేచ్ఛనిచ్చేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని ఎంపీ వినోద్ అన్నారు. రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వాలని నాలుగేళ్లుగా డిమాండ్ చేస్తున్నామని ఎంపీ కవిత పేర్కొన్నారు.



పింక్‌థాన్

విజయవాడ టు హైదరాబాద్

5 రోజులు... 280 కిలోమీటర్లు

ఇల్లాలి చదువు, ఇంటికి వెలుగు ఎంత నిజమో, ఇల్లాలి ఫిట్‌నెస్ ఇంటికి ఆరోగ్యం అనేది కూడా అంతే నిజం. అయితే ఎంతసేపూ తల్లిదండ్రుల కోసమో, భర్త కోసమో, పిల్లల కోసమో తాపత్రయ పడే స్త్రీ తన గురించి తాను ఆలోచించడం... తన ఆరోగ్యం గురించి శ్రద్ధ పెట్టడం చేయదు. వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, ఏదైనా సాధించగలమనే మానసిక స్థైర్యాన్ని నింపేందుకు ఉద్దేశించిందే పింక్‌థాన్. ప్రముఖ బాలీవుడ్ నటుడు, మోడల్ మిలింద్ సోమన్ 'పింక్‌థాన్' ద్వారా దేశవ్యాప్తంగా మహిళలను ప్రోత్సహిస్తూ వారిలో శారీరక, మానసిక స్థైర్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా మార్చి 6న (మంగళవారం) విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 280 కిలోమీటర్ల 'పింక్‌థాన్' నిర్వహించారు. ఈ మారథాన్‌లో పాల్గొన్న ముగ్గురు సాహస నారీమణులను 'నవ్య' పలకరించింది.

పరుగు శ్వాసతో సమానం



మాది ముంబై. వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌ని. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నా. పరుగెత్తడం అంటే నాకు శ్వాసించడంతో సమానం. ప్రతిరోజూ సూర్యోదయం తోపాటూ నా పరుగు ప్రారంభమవుతుంది. పరుగు నాలో సానుకూల దృక్పథాన్ని.. అంతులేని శక్తిని నింపుతుంది. 2011 నుంచి నడక నాలో భాగమైంది. అంతకు ముందు తైక్వాండో ప్రాక్టీస్ చేసేదాన్ని. తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ కూడా సాధించాను. శిక్షణ సమయంలో గాయపడటంతో తైక్వాండోకు దూరం కావాల్సి వచ్చింది. అప్పటి నుంచి పరుగు నా జీవితంలో భాగమైంది. 'మహిళలు ఏదైనా చేయగలరు' అనే విషయాన్ని చాటడమే 'పింక్‌థాన్' ప్రధాన లక్ష్యం. గతంలో చికాగో, న్యూయార్క్‌లో జరిగిన మారథాన్‌లలో పాల్గొన్నా. పరుగెత్తే సమయంలో పాదాలకు ఎలాంటి షూస్ కానీ చెప్పులు కానీ ధరించడం నాకు అలవాటు లేదు. బేర్ ఫుట్‌తో ఆయా రన్‌లలో పాల్గొని పూర్తి చేశాను. అయితే విజయవాడ నుంచి హైదరాబాద్‌కు చేస్తున్న పింక్‌థాన్‌లో మాత్రం నా అలవాటును మార్చుకోక తప్పదనిపిస్తోంది. ఇప్పటికే ఎండలు ప్రారంభం కావడంతో పాటు, పరుగెత్తాల్సిన మార్గమంతా తారుతో కూడిన జాతీయరహదారి కావడంతో ఎండవేడిమికి తట్టుకోవడం కష్టం. హైదరాబాద్‌లో వివిధ పరుగుల్లో పాల్గొంటున్న సమయంలో దేవయాని, పూనం పరిచయమయ్యారు. మేమంతా కలిసి సందీప్ రాజ్ వద్ద శిక్షణ తీసుకున్నాం. 280 కిలోమీటర్ల పరుగును దిగ్విజయంగా పూర్తి చేస్తామన్న నమ్మకం ఉంది. నా శారీరక, మానసిక శక్తిని చాటుకునేందుకు దీన్నొక అవకాశంగా భావిస్తున్నా.

- వైశాలి మనే (38)

పరుగు నాలో శక్తిని రెట్టింపు చేస్తుంది



మాది కోల్‌కతా. హైదరాబాద్‌లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నా. గతంలో చాలా మారథాన్‌లలో పాల్గొన్న అనుభవం ఉంది. దక్షిణాఫ్రికాలో 90 కిలోమీటర్ల మేర సాగిన 'కామ్రేడ్స్' అనే మారథాన్‌లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశాను. ఇప్పటి వరకు నేను పాల్గొన్న అతి క్లిష్టమైన పరుగు ఇదే. నా స్నేహితులు తరచూ నన్ను ఓ ప్రశ్న అడుగుతుంటారు. 'ఓవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే అంతంత దూరాలు పరుగెత్తడానికి నీకు శక్తి ఎక్కడి నుంచి వస్తుంది' అని. దానికి నా సమాధానం ఒక్కటే. పరుగు నాలో శక్తిని తగ్గించదు. నా శక్తిని రెట్టింపు చేస్తుంది. మహిళలందరికీ నేను చెప్పేది ఒక్కటే. మనల్ని మనం నిరూపించుకునేందుకు ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి మహిళా రోజూ కనీసం 15 నిమిషాలు నడిస్తే వారిలో కొండంత ఆత్మవిశ్వాసం వస్తుంది. ఈ సందేశాన్ని మరింత మంది మహిళలకు చేరవేసేందుకు 'పింక్‌థాన్'ను ఎంచుకున్నా. 280 కిలోమీటర్లు పరిగెత్తడం అంటే అషామాషీ కాదు. కానీ మహిళలు ఎందులోనూ తక్కువ కాదు అని నిరూపించడమే నా లక్ష్యం.

- దేవయాని హల్దార్ (47)



దృఢంగా ఉండాలంటే సవాళ్లను ఎదుర్కోవాలి

మాది వారణాసి. నాన్న సైన్యంలో పనిచేసేవారు. తాతయ్య స్వాతంత్ర్య సమరయోధుడు. అలాంటి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నాకు సాదాసీదా జీవితం గడపడం ఇష్టం ఉండదు. పురుషులతో సమానంగా అన్ని బాధ్యతలను నెరవేరుస్తూ, నన్ను నేను విభిన్నమైన మహిళగా నిరూపించుకోవాలని ఉంటుంది. ఆ లక్ష్యాన్ని సాధించేందుకు పరుగును ఎంచుకున్నా. దీని ద్వారా మనం ఆరోగ్యంగా ఉండటంతోపాటు సాటి మహిళలకూ ఓ సందేశాన్ని అందించే అవకాశం ఉంటుంది. గతంలో హైదరాబాద్, ముంబై నగరాల్లో నిర్వహించిన పలు మారథాన్ పోటీల్లో పాల్గొన్నాను. నా తల్లి, అత్తగారు ఇద్దరూ క్యాన్సర్‌తో చనిపోయారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించేందుకు 'పింక్‌థాన్' ఓ మార్గం. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండే తల్లి కుటుంబాన్ని కూడా సాఫీగా నడపగలదు. నా పరుగు నా భర్త అలవాట్లలోనూ ఎంతో మార్పు తీసుకొచ్చింది. ఒకప్పుడు భోజనప్రియుడుగా, వ్యాయామం అంటేనే చిరాకు పడే ఆయన ప్రస్తుతం ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్నారు. అన్నింటి కన్నా మానసిక సంకల్పం ఎంతో గొప్పదని నమ్ముతాను. అందుకే ఈ వయసులోనూ 280 కిలోమీటర్ల పరుగుకు సిద్ధమయ్యా. సవాళ్లను ఎదుర్కొన్నప్పుడే మహిళలు మరింత దృఢంగా తయారవుతారు.

- పూనం మెట్టా (48)

• **మృత్యుంజయ కుమార్ పునుకొల్లు,** విజయవాడ
ఫొటోలు: డి.శివబాబు

అను'బంధం'

మధుర జ్ఞాపకాలు మరోసారి...!

దాంపత్య జీవితాన్ని ఆడంబరంగా చాటుకునే 'మ్యారేజ్ డే'ల కన్నా, అందులో అందమైన జ్ఞాపకాలను పొందుపరుచుకోవడంలోనే కిక్కుంటుందంటున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్లు. దంపతులకు తమ పెళ్లిరోజు అనేది ముఖ్యమైన రోజే అయినప్పటికీ, ఆ ప్రయాణంలో చిన్న చిన్న ఆనందకర క్షణాలను కూడా ఆస్వాదించాలి. ఈ యాంత్రిక జీవనంలో దాంపత్య జీవనానికి అలాంటి క్షణాలే కొత్త శక్తినిస్తాయంటున్నారు. అందుకోసం కొన్ని టిప్స్ కూడా ఇస్తున్నారు. అవేమిటంటే...



- మొదటిసారి మీ జీవిత భాగస్వామిని ఎక్కడ, ఎప్పుడు చూశారో గుర్తు చేసుకోవాలి. ఆ సందర్భాన్ని తలుచుకోగానే ఆ క్షణంలో జరిగిన సంఘటనలు ఒక్కసారిగా మీ స్మృతిపథంలో మెదలాలి. అలాంటి అనుభూతుల్ని భాగస్వామితో అప్పుడప్పుడు పంచుకోవాలి.
- తొలిసారి చెప్పిన 'ఐలవ్‌యూ'ను గుర్తుంచుకోవాలి. ఆ రోజును కూడా సెలబ్రేట్ చేసుకోవాలి. డిన్నర్‌కుగానీ, అమ్యూజ్‌మెంట్ పార్కుకుగానీ, లాంగ్‌వాక్‌కుగానీ వెళ్లాలి. తొలిముద్దుకు కూడా ఇదే ప్రాధాన్యం ఇవ్వాలి.
- భాగస్వామిని కుటుంబసభ్యులకు, బంధువులకు, స్నేహితులకు పరిచయం చేయడం కొత్తగా ఉంటుంది. కాస్త బెరుకుగా, కాస్త సిగ్గుగా వింత అనుభూతికి లోనవుతారు. ఆ మూవ్‌మెంట్స్‌ను గుర్తుచేసుకుంటూ మరోసారి వారిని పిలిచి చిన్నపాటి డిన్నర్ ఇవ్వొచ్చు. అక్కడ పాత సంగతులను నెమరేసుకుంటే మజాగా, మధురమైన జ్ఞాపకాలతో బంధం మరింత బలోపేతమవుతుంది.
- కుటుంబానికి దగ్గరైన స్నేహితులకు ఎప్పుడూ ప్రత్యేకత ఉంటుంది. పెళ్లి జరిగినప్పటి నుంచి అంటిపెట్టుకుని, అన్నింట్లో చేదోడువాదోడుగా ఉన్న మిత్రులను వారి ఫ్యామిలీతో కలిసి ఇంట్లోగానీ, బయటగానీ డిన్నర్ ఏర్పాటుచేయొచ్చు. ఇలా కలిసే మూవ్‌మెంట్స్ అన్నీ కూడా 'ఫ్యామిలీ ఆల్బమ్'లో మర్చిపోలేని క్షణాలే.
- దాంపత్య జీవితంలో ఎన్ని టూర్లు వేసినా మొట్టమొదటి టూర్‌కు ప్రత్యేకత ఉంటుంది. మరోసారి అదే ప్రాంతానికి ఇద్దరూ టూర్ వేసి తొలినాళ్లలోని సంగతులను ఎంచక్కా గుర్తుచేసుకోవచ్చు. సరదాగా నవ్వుకోవచ్చు.
- భాగస్వామితో కలిసి రిలాక్స్‌గా ఎక్కడికైనా వెళ్లాలంటే చాలామంది కొత్తగా కనిపించేందుకు ప్రయత్నించరు. చాలా ఏళ్లుగా ఒకర్నొకరం చూసుకుంటున్నాం కదా... కొత్తేం ఉంటుందనే భావన వ్యక్తం చేస్తారు. అయితే దాంతప్య జీవనంలో రిఫ్రెష్, ఎగ్జయిట్‌మెంట్ కూడా ముఖ్యమే అనే విషయం మర్చిపోకూడదు. అందంగా ముస్తాబవడం, సువాసనలు వెదజల్లే బాడీ డియోడరెంట్లు వాడటం మర్చిపోకూడదు.
- దాంపత్యంలో నమ్మకం అనేది ప్రధానమైంది. అవసరమైతే జీవిత భాగస్వామితో ఈమెయిల్, సోషల్ మీడియా పాస్‌వర్డులు పంచుకోవడానికి విముఖత చూపకూడదు. దాపరికం అనేది లేనిపోని అనుమానాలకు దారితీస్తుంది.
- కేవలం మధుర స్మృతులను మాత్రమే పంచుకోవాలనేం లేదు. అప్పుడప్పుడు మీరిద్దరూ తొలిసారి గొడవ పడ్డ సందర్భాన్ని కూడా గుర్తుచేసుకుని (తప్పొప్పులను ఎంచకుండా సుమా) హాయిగా నవ్వుకోవచ్చు.

సమ్మర్ జ్యూస్

కీర దోసకాయ అల్లం లెమనేడ్

వేసవిలో చల్లదనాన్ని ఇచ్చే పదార్థాలలో కీర దోసకాయ కూడా ఒకటి. నేరుగా తినడమే కాదు... కీరతో కూల్‌కూల్‌గా సమ్మర్‌డ్రింక్ తయారుచేసుకోవచ్చు.



కావలసినవి:

కీర దోసకాయ (గింజలు తీసి, సన్నటి ముక్కలుగా తరిగి) - రెండు కప్పులు, నిమ్మకాయలు (రసం తీసి) - రెండు, తేనె - రెండు టేబుల్ స్పూన్లు, పుదీనా కట్ట - ఒకటి(చిన్నది), అల్లం (తరిగి) - చిన్న ముక్క, సోడా నీళ్లు - 150 మిల్లీలీటర్లు, మంచి నీళ్లు - అవసరం అనుకుంటే, ఉప్పు - చిటికెడు (ఇష్టపడితే).

తయారీ:

- కుకుంబర్, జింజర్ మింట్ లెమనేడ్ తయారీకోసం కీర దోస తరుగు, నిమ్మరసం, తేనె, అల్లం, మంచినీళ్లు బ్లెండర్‌లో వేసి కీరదోసకాయ గుజ్జులా అయ్యే వరకు మిక్స్ చేయాలి.
- ఈ మిశ్రమాన్ని వడకట్టి, మట్టి పాత్రలో పోయాలి. అందులో సోడా, పుదీనా, కీరదోస ముక్కలు, నిమ్మ చెక్కలు, కీరదోస మిశ్రమం వేసి బాగా కలపాలి. రుచి చూసి అవసరమైతే నిమ్మరసం కలుపుకోవచ్చు, తేనె, ఉప్పు కూడా మీ రుచికి తగ్గట్టు కలుపుకోవచ్చు.
- తయారైన రెసిపీని పుదీనా ఆకులతో అలంకరించి తాగితే రుచిగా ఉండడమే కాదు వేసవి సూర్య తాపాన్ని క్షణాల్లో మాయం చేసి తాజాదనాన్ని ఇస్తుంది.

పేరెంటచ్

మంచి వాతావరణమూ ముఖ్యమే!!

ధ్యానం లేదా ప్రార్థన వేళల్లోనే కాకుండా చదువుకునే వేళల్లో కూడా నిశ్శబ్ద వాతావరణం ఉండాలి. ఆ మాటకొస్తే చదువు కూడా ధ్యానం లాంటిదే కదా! అందుకే పిల్లలు చదువుకునే వేళల్లో ప్రత్యేకించి పరీక్షల సమయాల్లో ఇంట్లో నిశ్శబ్ద వాతావరణం ఉండేలా చూడాలి. "పరీక్షలనేవి పూర్తిగా నీకు సంబంధించిన విషయం... వాటికీ మాకు ఏమిటి సంబంధం? ఎప్పటి లాగే మేమందరి తోనూ కబుర్లు చెప్పుకుంటాం. టీవీలో వచ్చే సినిమాలూ, సీరియళ్లూ ఏ ఒక్కటీ వదిలిపెట్టకుండా చూస్తూనే ఉంటాం" అంటే ఎలా? ఏమైనా అంటే...! 'చదువు మీద శ్రద్ధ ఉండాలే గానీ, ఎంత మంది అరిచినా ఏమీ కాదు' అనే వాళ్లు కూడా ఉంటారు. నిజానికి ఇదో వింత వాదన. రకరకాల శబ్దాల మధ్య కూడా చదవచ్చేమో గానీ, నిశ్శబ్దం కూడా ఉంటే చదివిందేదో సూటిగా, స్పష్టంగా బుర్రకెక్కుతుంది కదా!



అలాగని పరీక్షల వేళ... నిశ్శబ్దం పేరిట పిల్లల దృష్టిని మరల్చే కార్యక్రమాలు కూడా ఏమీ పెట్టుకోకూడదు. 'మేమంతా సినిమాకు వెళుతున్నాం... నువ్వు బుద్ధిగా చదువుకో..! మేము సర్కస్‌కు వెళుతున్నాం.... నువ్వు శ్రద్ధగా చదువుకో!" అంటూ వారిని ఇంట్లో ఒంటరిగా విడిచి వెళితే కూడా మంచిది కాదు. చదివేప్పుడు నిశ్శబ్దం ఉండాలి నిజమే గానీ, అలా అని వారిని ఇంట్లో ఏకాకిగా వదిలేయకూడదు. ఎందుకంటే, ఒక్కోసారి పరీక్షలకు సంబంధించి పిల్లల్లో ఏదో తెలియని దిగులు, ఆందోళన మొదలవుతాయి. వారికి అలా ఏమైనా అనిపిస్తే వెంటనే గమనించి, ధైర్యాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ పెంచేందుకు కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు ఉండాలి. అలా కాకుండా అందరూ ఎటో వెళ్లిపోతే పిల్లల పరిస్థితి ఎలా ఉంటుంది? అందుకే వారికి అనువైన వాతావరణం కల్పిస్తే, పిల్లలు ధీమాగా, నిశ్చింతగా చదువు మీద మనసు లగ్నం చేస్తారనే విషయాన్ని మర్చిపోకండి.

వేగం... జీవన నాదం!



అమ్మాయి మోపెడ్‌పై వెళుతుంటేనే అబ్బురంగా చూసిన అబ్బాయిలు... ఇప్పుడు 1500 సీసీ బైక్‌లను అవలీలగా నడుపుతున్న మహిళా శక్తిని చూసి నోరెళ్లబెడుతున్నారు. మగవారికే సాధ్యమనుకున్న సూపర్ బైక్స్‌పై అమ్మాయిలు రయ్యిన దూసుకుపోతున్నారు. ఎందులోనూ ఎవరికీ తీసిపోమని 'రైడింగ్'లో పోటీపడుతున్న వనితల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ఎందుకింత క్రేజ్ అని అడిగితే... కొంత మంది యువతులు తమ మనసులో మాట 'యంగ్'తో పంచుకున్నారు...

ట్రాఫిక్‌లో థ్రిల్లింగ్...

ఉరకలు వేసే మనసుకు ప్రతిరూపం...



- పులగం చిన్నారాయణ

నవ్య
ఆంధ్రజ్యోతి
యంగ్
8 9
బుధవారం ● 7 మార్చి 2018

ఫిజిక్స్‌లో ఈక్వేషన్లు అర్థం కాక... మ్యాథమెటిక్స్ ఫార్ములాలు ఒంటబట్టక... తన వయసు టీనేజర్లు పుస్తకాలతో కుస్తీ పడుతుంటే... హర్షితా అరోరా మాత్రం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడివున్న 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్'ను ఓ పట్టు పడుతోంది. అందరూ చదివే సాధారణ కోర్సులు నచ్చక 8వ తరగతిలోనే బడి మానేసిన ఈ పదహారేళ్ల యువతి... స్వీయ బోధనతో విజ్ఞానాన్ని సంపాదించి క్రిప్టో కరెన్సీ హెచ్చు తగ్గులను అప్‌డేట్ చేసే సరికొత్త 'క్రిప్టో ప్రైస్ ట్రాకర్' యాప్‌ను రూపొందించింది. ఆ విశేషాలేంటో హర్షిత మాటల్లోనే...

బడి వదిలి టెక్ ప్రపంచంలోకి



అమ్మా, నాన్న ప్రోత్సాహం...

మరింత విస్తృతంగా...

ప్రస్తుతం కొత్త యాప్ 'శ్నాప్ ఫుడ్' రూపొందిస్తున్నా. ఒక ఫుడ్ ఐటెమ్ గురించి పూర్తి స్థాయి సమాచారాన్ని ఇది అందిస్తుంది. ఫుడ్ ఎలర్జీలు ఉన్నవారికి ఇది ఎంతో ఉపకరిస్తుంది. నా పరిశోధనలు, ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసే క్రమంలో జూన్‌లో అమెరికాకు మకాం మారుస్తున్నా. ఎంటర్‌ప్రెన్యూర్‌గా స్టార్టప్స్ లాంచ్ చేయాలనే ఆలోచన ఉంది. నైన్ టు ఫైవ్ ఉద్యోగాల కంటే ఇవి ఎంతో మెరుగైనవి. నాకు ఇవి తప్ప వేరే ప్రపంచం లేదు. రోజూ ఉదయం ఏడు గంటలకు లేస్తాను. కాసేపు వ్యాయామం చేస్తాను. నేర్చుకొనేటప్పుడు ఇది మనకు అవసరమా... కాదా... అన్నది ఆలోచించను. కానీ... నా లక్ష్యం ఏమిటని నన్ను నేను రోజూ ప్రశ్నించుకొంటాను. దాన్ని చేరడానికి ఆ రోజు ఏమేం అవసరమో వాటిని సిద్ధం చేసుకుంటాను.

అక్కడే అవగాహన వచ్చింది...

నాలా ఎంతో మంది ఔత్సాహికులతో చర్చించే అవకాశం కలిగింది. యాప్స్ రూపొందించడంపై అక్కడే అవగాహన వచ్చింది. భారత్‌కు తిరిగి వచ్చిన తరువాత పూర్తిగా యాప్ తయారీపై దృష్టి పెట్టాను. స్విఫ్ట్ ప్రోగ్రామింగ్ నేర్చుకున్నాను. యాప్స్ తయారు చేయడంలో బాగా అనుభవం వచ్చింది. రెండు నెలల సుదీర్ఘ ప్రయత్నం తరువాత తొలి యాప్ 'క్రిప్టో ప్రైస్ ట్రాకర్' తయారు చేశాను. జనవరిలో లాంచ్

ఒక్కో అడుగు ముందుకు...

రాయల్ రైడ్



సూటిగా... సున్నితంగా..

చూపులు కలిసిన శుభవేళ... మదిలో కలవరం రేపి... మనసులు కలిపేదే ప్రేమ. అందులో మునిగి తేలుతున్నప్పుడు విరహ గీతాలు... ఎడబాటులే కాదు... అప్పుడప్పుడూ 'విడిబాట'లు కూడా ఉంటాయి. అర్థం కాలేదా..! అదే... బ్రేకప్స్! ఇంటర్‌నెట్ యుగంలో... సామాజిక మాధ్యమాల ఉధృతిలో... లవ్ ఉన్న చోటే బ్రేకప్స్ కూడా సాధారణమయ్యాయి. అయితే విడిపోవాలని నిర్ణయించుకున్నప్పుడు భాగస్వామితో సూటిగా... సున్నితంగా చెప్పాలంటున్నారు కొందరు అమ్మాయిలు. వారు తమ అనుభవాల నుంచి నేర్చుకున్న బ్రేకప్ పాఠాలు మీ కోసం...

సరైన ముగింపు ముఖ్యం...

నేను... నా ప్రియుడు బ్రేకప్ కాఫీకి వెళ్లాం. ఓ సెల్ఫీ తీసుకున్నాం. అంతకు మించి ఇద్దరి మధ్యా ఒక్క మాట కూడా లేదారోజు. విడిపోయి మూడేళ్లయినా అదే పరిస్థితి. కానీ బ్రేకప్ అలా జరగకూడదు. ఇద్దరూ మనసు విప్పి మాట్లాడుకోవాలి. ఇన్నాళ్లూ ప్రేమించుకుని ఇప్పుడు ఎందుకు

మగాడిలా ఉండాలి...

బాయ్‌ఫ్రెండ్... నేను మూడు నెలలు కలిసి తిరిగాము. అంతా ఆనందంగా సాగిపోతోంది. కానీ... రోజూ వినబడే అతడి గొంతు ఒక్కసారిగా ఆగిపోయింది. కాల్స్ లేవు... మెసేజ్‌లు లేవు. నేను కాల్ చేస్తే నా నంబర్ బ్లాక్ చేశాడు. నా ఎఫ్‌బీ, ఇన్‌స్టాగ్రామ్‌లో నేనూ అతడిని బ్లాక్ చేశాను. కానీ నేనేం తప్పు చేశానో ఇప్పటికీ అర్థం కాలేదు. ఎవరి జీవితంలోనైనా

నిర్ణయాత్మకంగా ఉండాలి...

కరుణ కురిపించాలి...

మెసేజ్‌తో సరిపెట్టవద్దు...

స్నేహపూర్వకంగా...



నిజాయతీ అవసరం...

స్నేహం మసకబారకుండా...

ఆలోచించొద్దు...

అంత సులువు కాదు...

దాగుడుమూతలు ఆడతారు. మరికొంత మంది భావోద్వేగాలతో ఆడుకుంటారు. ఇంకొందరు తప్పుచేస్తున్నామన్న ఆలోచనతో చెప్పా పెట్టకుండా దూరమైపోతారు. అలాంటి వారు తెలుసుకోవాల్సింది ఏమిటంటే... వీటన్నింటి కంటే నిజం చెప్పి విడిపోవడం ఎంతో ఉత్తమమని!... మరో రచయిత మనోభావమిది.

ప్రేయసి రావే!

ఒకరిపై ఇష్టం... మరొకరితో ప్రేమ... అలా ఎలా? ముక్కోణపు ప్రేమ కథల సినిమాలు చూసినప్పుడల్లా ఇదే సందేహం నా మదిలో. 'అయినా అందరితో అంటీ ముట్టనట్టు ఉండే నాకు ఇక అంటుకుని తిరిగే ప్రేమ పురాణాలు అవసరమా' అని ఆ వెంటనే ప్రశ్నించుకుంటా! ఇంటర్‌లో సైన్స్ గ్రూప్‌లు చదివినా... బీటెక్‌లో కలిసి ప్రాజెక్ట్ వర్క్‌లు చేసినా అమ్మాయిలంటే ఆమడ



చనువు పెరిగింది. ఆ చనువు తనపై నా ప్రేమకు దారులు చూపింది. ఓ శుభముహూర్తం చూసుకుని తనకు ప్రపోజ్

మోసం చేసే ఇలాంటి వాళ్లను చూస్తే ఆగ్రహం కట్టలు తెగుతోంది. ఎవరితో పంచుకోని నాలో పొంగుతున్న లావా?


- శ్రీకర్ (పేర్లు మార్చాం)

మీ మనసులో మాట మాతో పంచుకోండి: navya@andhrajyothy.com

సోరియాసిస్‌కు హోమియో చికిత్స

దీర్ఘకాలంపాటు బాధించే మొండి చర్మ వ్యాధుల్లో సోరియాసిస్ ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా 125 మిలియన్ల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్టు అంచనా. స్త్రీ, పురుష తేడా లేకుండా అందర్నీ బాధించే సోరియాసిస్ వ్యక్తిగతంగానూ, సామాజికంగానూ ఉల్కాపాతాలను సృష్టిస్తోంది.

ఈ వ్యాధి బాధితులు శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్నారు. అయితే హోమియోపతి వైద్య విధానం సూచించిన సంపూర్ణ శారీరక, తత్వ శాస్త్రాన్ని అనుసరించి, సత్వర పరిష్కారాల కోసం చూడకుండా శాశ్వత సాంత్వన చర్యలు చేపట్టడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.



సోరియాసిస్ దీర్ఘకాల చర్మ వ్యాధి. చర్మంపై దురదతో కూడిన వెండి రంగు పొలుసులు ఏర్పడతాయి. గోళ్లు, తల తదితర

మందుల ఎంపికలో కూడా మానసిక-శారీరక తత్వం ఆధారంగా మందులు సూచిస్తారు. అయితే చికిత్స ఫలితాలు ఆహార, వ్యవహార, ఔషధాల సమిష్టి ప్రయోగాన్ని బట్టి, వ్యాధి ఉధృతిని బట్టి ఉంటాయి.


సోరియాసిస్‌కు సాధారణంగా ఆర్సెనికం ఆల్బం (శీతాకాలం ఎక్కువవుతుంది), సల్ఫర్, కాలి ఆర్స్, సోరినమ్, మెజీరియం, పెట్రోలియం వంటి మందులను వాటి వాటి లక్షణాలకు అనుగుణంగా వైద్యులు సూచిస్తుంటారు. అయితే ఇవి వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వాడాలి.

హార్మోన్ సమస్యలకు హోమియో వైద్యం

ఈమధ్య కాలంలో హైపో థైరాయిడ్, పీసీఓడీ, సంతానలేమి, డయాబెటిస్ వంటి



థైరాయిడ్ వంటి సమస్యలకు జీవితకాలం మందులు వాడే అవసరం లేకుండా- వాటిని నియంత్రణలో ఉంచవచ్చు. సంతానలేమి సమస్యను అధిగమించవచ్చు. డయబెటిస్ వ్యాధిగ్రస్తుల రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడం వలన వాటి దుష్ఫలితాల నుంచి కాపాడుకునే అవకాశం ఉంది. ఇవన్నీ కాన్‌స్టిట్యూషనల్ హోమియో వైద్య విధానంలో భాగంగా - వ్యాధి లక్షణాలతో బాటుగా రోగి యొక్క మానసిక మరియు శారీరక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని, చికిత్సను అందించి, ఆయా అవయవాల పనితీరును మెరుగుపరచడం ద్వారా సాధ్యపడుతుంది.



'ఫస్ట్ డేట్'కు రెడీ

భారతీయ యువత తమకు నచ్చిన జీవిత భాగస్వామి కోసం పేపర్‌లో పెళ్లి ప్రకటనలు ఇవ్వటం, వెబ్‌సైట్లను ఆశ్రయించటం కన్నా డేటింగ్ యాప్‌లపైనే ఎక్కువగా ఆధారపడుతోందని ఓ సర్వేలో తేలింది. అసోచామ్ సోషల్ మీడియా విభాగం మొత్తం 10 నగరాల్లో డేటింగ్ యాప్‌లు వాడుతున్న 20-30 ఏళ్ల, మధ్య వయసున్న 1500 మంది యువతపై ఈ సర్వే నిర్వహించింది.

మొబైల్ డేటింగ్ అప్లికేషన్స్, సోషల్ మీడియా ద్వారా యువత ఎక్కువగా కనెక్ట్ అవుతోంది. పైగా ప్రపంచంలో ఏ మూల ఉన్న వాళ్లతో అయినా అనుసంధానం కావచ్చు. క్యాజువల్ డేటింగ్, భాగస్వామిని వెతికేందుకు కొందరు, వివాహేతర సంబంధాలు పెట్టుకునేందుకు మరికొందరు తాము డేటింగ్ యాప్స్‌ను ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. వీరిలో ఎక్కువమంది డేటింగ్ యాప్స్‌ను సురక్షితమైనవిగా భావిస్తున్నారు. పేరు, ఈ మెయిల్, ఫోటోల వంటి వ్యక్తిగత సమాచారాన్ని తెలపాల్సిన అవసరం లేకపోవటమే దీనికి కారణం. ఇండియాలో మాత్రం ప్రస్తుతానికి ఇంకా డేటింగ్ యాప్‌ల వినియోగం పుంజుకోలేదు. ఇక్కడ ప్రస్తుతం డేటింగ్ యాప్ పరిశ్రమ మొత్తం మార్కెట్ విలువ రూ. 500 కోట్లు మాత్రమే. అయితే భారతదేశంలో యువజనుల సంఖ్య ఎక్కువ కాబట్టి సమీప భవిష్యత్తులో ఈ రంగంలో వృద్ధికి చాలా అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. తొందర్లోనే డేటింగ్ యాప్‌లకు మంచి పాపులారిటీ వస్తుందనీ, ఆన్‌లైన్ ద్వారా నచ్చిన వారిని ఎంపిక చేసుకోవటానికీ, వారితో డేటింగ్ చేయటానికీ అవకాశాలు మరింత పెరుగుతాయని అంచనా.



మలైకా అరోరా

స్లిమ్ ఫిట్

ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ ఇవ్వాలంటే బాలీవుడ్ భామల తరువాతే ఎవరైనా! లేటెస్ట్ ట్రెండ్స్‌ను అప్‌డేట్ చేస్తూ... క్రేజీ లుక్స్‌తో ఆకర్షిస్తూ... యువతరాన్ని మెస్మరైజ్ చేసేందుకు పోటీపడుతుంటారు. కాదంటారా! అయితే ఐటెమ్ సాంగ్స్ స్పెషలిస్ట్ మలైకా అరోరాపై ఓ లుక్కేయండి. షారూక్ ఖాన్‌తో కలిసి చేసిన 'చల్ ఛయ్యా ఛయ్యా ఛయ్యా' సూపర్ హిట్ పాటతో మనసు దోచిన మలైకా... వయసు పెరుగుతున్నా ఇంకా తన వన్నె తగ్గలేదనిపించేలా యూత్‌ఫుల్ టచ్‌తో అదరగొడుతోంది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలోనిదీ ఫొటో. సమ్మర్ కలెక్షన్స్ ప్రదర్శించి ఆహా అనిపించిందీ బ్యూటీ. వైట్ టాప్ పైనుంచి జర్కిన్‌ను అలా జారవిడిచి... మ్యాచింగ్‌గా మెటాలిక్ కలర్ షూ ధరించి... వాలుగా నిల్చున్న ఈ పోజుకు కుర్రకారు కిర్రెక్కిపోతున్నారు. ఈ అందం వెనక అసలు కథేంటని అడిగితే... 'ఫిట్‌నెస్ ఈజ్ మై ఆక్సిజన్' అంటూ



వ్యూస్: 3,21,327

ఆమెకు స్వేచ్ఛ ఉందా?

ఒంటరి మహిళ జీవితాన్ని సమాజం ఆమోదిస్తుందా? ఏమో చెప్పలేం. ఆమెకు స్వేచ్ఛనిచ్చి కలలకు ఊపిరినిస్తుందా? ఈ ప్రశ్నకు సమాధానం దొరకదు. ఎందుకంటే ఒక మహిళ ఒంటరిగా తన జీవితంతో పోరాడుతుంటే ఆమె ధైర్యాన్ని చూసి అపహాస్యం చేసేవారే ఎక్కువ. వంకర మాటలు, వెకిలి చూపులు, అడుగడుగునా అనుమానపు మాటల తూటాలను దాటుకొంటూ ముందుకెళ్లడం వారికి మామూలు విషయం కాదు. పెళ్లయినా, కాకపోయినా మహిళల పరిస్థితి అంతే. ఓ మహిళకు పురుషుడి తోడు కచ్చితంగా ఉండాలన్న అవసరాన్ని కల్పించేలా చేస్తుంది నేటి సమాజం. మరి 'ఇండిపెండెంట్ ఉమన్' అనే లఘుచిత్రంలో ప్రధాన పాత్ర అను పరిస్థితి కూడా ఇంతే! భర్త శేఖర్‌తో విడాకుల తీసుకున్నాక, ఓ స్వతంత్ర మహిళగా ఆమె ఎన్నో



రేంజ్ రోవర్‌పై ప్రియాంక హొయలు

సుడోకు- 123

			6		2			5
	5							2
2		6				1		9
		9		2	6			
3	6		1		8		2	7
			9	7		5		
6		1				3		4
9							7	
7			3		1			

సమాధానం

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.



మహేశ్‌బాబు

ప్రతి ఒక్కరికీ భయం, బాధ్యత ఉండాలి!

భరత్ రామ్ అనే మహేశ్‌బాబు ఈ వేసవిలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతాడని స్పష్టం చేశారు. అంటే... చిత్రాన్ని వేసవిలో విడుదల చేస్తామని మరోసారి చెప్పారన్నమాట! మహేశ్ ముఖ్యమంత్రిగా నటిస్తున్న చిత్రం 'భరత్ అనే నేను'. ఇందులో ఆయన ఒక్కసారి ప్రామిస్ చేస్తే, మాట ఇస్తే ఎంత కష్టమైనా నెరవేర్చే వ్యక్తిగా కనిపించనున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్‌ను 'ది విజన్ ఆఫ్ భరత్' పేరుతో మంగళవారం విడుదల చేశారు. అందులో మహేశ్ "చిన్నప్పుడు మా అమ్మ నాకో మాట చెప్పింది. ఒకసారి ప్రామిస్ చేసి ఆ మాట తప్పితే... 'యువర్ నాట్ కాల్ట్ ఎ మ్యాన్' (నిన్ను మనిషి అని పిలవరు) అని! ఎప్పటికీ ఆ మాట తప్పలేదు. మర్చిపోలేదు. నా జీవితంలోనే అతిపెద్ద ప్రామిస్ చేయాల్సిన రోజు ఒకటి వచ్చింది. పెద్దదే కాదు... కష్టమైనది కూడా (ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాల్సిన రోజు)! కానీ, ఎంత కష్టమైనా ఆ మాట కూడా తప్పలేదు. బికాజ్... ఐయామ్ ఎ మ్యాన్ (నేను మనిషిని). వుయ్ ఆర్ లివింగ్ ఇన్ ఎ సొసైటీ (మనం ఒక సమాజంలో బతుకుతున్నాం). ప్రతి ఒక్కళ్ళకీ భయం, బాధ్యత ఉండాలి" అని చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో మహేశ్ రాజకీయ నాయకుడిగా కనిపించనున్న నేపథ్యంలో ప్రచారాన్ని కూడా అందుకు తగ్గట్టు చేస్తున్నారు. కైరా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 20న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరకర్త.



నయనతార

ప్రేమతో ప్రామిస్... మళ్లీ వెళతారట!

ఎక్కడికి? అమెరికా! ఎప్పుడు? అతి త్వరలో! 'మళ్ళీ' అంటున్నారు... ఆల్రెడీ వెళ్ళారా? అవును! ఇరవై నాలుగు గంటల ముందువరకూ అక్కడే ఉన్నారు. అంతకు ముందు చాలాసార్లు వెళ్ళారు కూడా! అయితే... త్వరలో వెళ్ళడం ఎందుకు? విఘ్నేష్ శివన్, నయనతారలకు అమెరికా అమితంగా నచ్చేసింది! అంతే కాదండోయ్... అక్కడ గొప్ప గొప్ప మధురానుభూతులు ఉన్నాయంటున్నాడు దర్శకుడు విఘ్నేష్ శివన్. ఈ ప్రేమ పక్షులకు అమెరికా ఎంతో పాజిటివ్ ఎనర్జీ ఇచ్చిందని ట్విట్టర్‌లో సెలవిచ్చాడు. ఈసారి హాలిడే ట్రిప్‌కి వెళ్ళినప్పుడు లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాలో మలైబు, సాంటా మోనికా నగరాలు తిరిగారు. ట్రిప్ ముగించుకుని వస్తూ వస్తూ... "బై బై యుఎస్ఏ! మళ్ళీ త్వరలో వస్తామని ప్రామిస్ చేస్తున్నా. వియ్ విల్ సీ యూ సూన్" అని విఘ్నేశ్ శివన్ ట్వీట్ చేశారు. వీళ్ళ ప్రేమ గురించి ప్రపంచం అంతా కోడై కూస్తున్నా.. వీళ్ళిద్దరూ మాట్లాడడం లేదు. ఇదిగో ఇలా వీలు చిక్కిన ప్రతిసారీ విహార యాత్రలకు వెళుతూ ఫొటోలు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో పోస్ట్ చేస్తున్నారు.



అమెరికాలో విఘ్నేష్‌తో...



పోలీస్ స్టేషన్ వరకూ వెళ్ళొచ్చా! - నిఖిల్

"ఓ బచ్చా ఇంజినీరింగ్ కాలేజ్ స్టూడెంట్ ఫైనల్ ఇయర్ వచ్చేసరికి విద్యార్థి నాయకుడిగా ఎలా ఎదిగాడనేది చిత్రకథ. పల్లెటూరి కాలేజీల్లో గొడవలు, ర్యాగింగ్ వంటి హడావుడి, పోలీసులు కలగజేసుకోవడం అన్నీ ఉంటాయి. ఈ సినిమా చిత్రీకరణ చేసేటప్పుడు నా కాలేజ్ రోజులు గుర్తొచ్చాయి. ఎందుకంటే... రెండు మూడుసార్లు గొడవలు అయితే పోలీస్ స్టేషన్ వరకూ వెళ్ళాయి. స్టూడెంట్స్ అని వదిలేస్తే వచ్చేశాం" అన్నారు నిఖిల్. ఆయన హీరోగా శరణ్ కొప్పిశెట్టిని దర్శకుడిగా పరిచయం చేస్తూ రామబ్రహ్మం సుంకర నిర్మించిన సినిమా 'కిరాక్ పార్టీ'. సంయుక్త హెగ్డే, సిమ్రాన్ పరీన్జ హీరోయిన్లు. ఈ నెల 16న సినిమా విడుదల కానున్న సందర్భంగా నిఖిల్ చెప్పిన సంగతులు...

- నేను మంచి చిత్రాలు, పాత్రలు చేశా. అయితే.. ఇప్పటివరకూ చేసిన పాత్రల్లో ఇందులో చేసిన పాత్ర 'ది బెస్ట్' అనుకుంటున్నా. పూర్తిస్థాయి కాలేజ్ చిత్రమిది. నేను కాలేజ్ ఫిల్మ్ చేసి 11 ఏళ్ళయింది. 'హేపీడేస్' తర్వాత మళ్ళీ ఇదే. అందుకని, ఈ సినిమా చేసేటప్పుడు 'హ్యాపీడేస్' ఫీల్ కలిగింది. నిజానికి, ఆ సినిమా తర్వాత పూర్తిస్థాయి కాలేజ్ సినిమా రాలేదనుకుంటున్నా. 'కిరాక్ పార్టీ' ఆ లోటు తీరుస్తుంది.
- కాలేజ్ గొడవలు, వినోదం మాత్రమే కాదు... ఇందులో మంచి సందేశం కూడా ఉంది. మనలో చాలామంది అమ్మాయిల గురించి ఈజీగా మాట్లాడుతుంటాం. ఆ మాటల వల్ల ఆ అమ్మాయి ఎంత బాధపడుతుంది? పరిస్థితులు ఎలా మారుతాయి? అనే పాయింట్ నాకు నచ్చింది.
- కన్నడ 'కిరిక్ పార్టీ'కి రీమేక్ ఇది! సినిమాలో ఆత్మ మిస్ కాకుండా నిడివి తగ్గించి చేశాం. దర్శకులు చందూ మొండేటి, సుధీర్‌వర్మల చిత్రాలకు శరణ్ పని చేశాడు. ముగ్గురూ మంచి స్నేహితులు. అందుకే, చందూ డైలాగులు, సుధీర్ స్క్రీన్‌ప్లే రాశారు. మా నిర్మాత అనిల్ సుంకర దర్శకత్వంలో జోక్యం చేసుకున్నారని వచ్చిన వార్తల్లో నిజం లేదు. ఆయన రెండుసార్లు సెట్‌కి వచ్చారంతే. నాకు సినిమాలో డైలాగులు చెప్పడం తప్ప... డైలాగులు రాయడం రాదు. నేనూ జోక్యం చేసుకోను.
- ఈ సినిమా విడుదల తర్వాత 'కణిదన్' రీమేక్ షూటింగ్ ప్రారంభిస్తా. ఆ తర్వాత చందూ మొండేటితో 'కార్తికేయ' సీక్వెల్ చేస్తా. ఆ సినిమా ఎక్కడ ఆగిందో... సీక్వెల్ అక్కణ్ణుంచి ప్రారంభమవుతుంది.



మెంటల్ హై క్యా?



ప్రకాశ్ కోవెలమూడి

తెలుగులో అయితే... 'నీకు మెంటలా! ఏంటి?' అనవచ్చు. సాధారణంగా ఎదుటివ్యక్తి ఎవరైనా తమ పనులతో బాగా చిరాకు తెప్పించిన సందర్భంలో 'మెంటల్ హై క్యా' అంటుంటారు. దీన్నే టైటిల్‌గా పెట్టారు దర్శకుడు కె. రాఘవేంద్రరావు తనయుడు ప్రకాశ్ కోవెలమూడి. అంటే... ఇప్పుడిది తిట్టు కాదు. సినిమా టైటిల్! తెలుగులో 'అనగనగా ఓ ధీరుడు', 'సైజ్ జీరో' చిత్రాలకు దర్శకత్వం వహించిన ప్రకాశ్ కోవెలమూడి, 'మెంటల్ హై క్యా'తో హిందీ తెరకు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. 'క్వీన్'తో ప్రేక్షకులను ఆకట్టుకున్న రాజ్‌కుమార్ రావ్, కంగనా రనౌత్ జంట మరోసారి ఇందులో జంటగా కనిపించనున్నారు. మంగళవారం సినిమాలోని ఇద్దరి ఫస్ట్ లుక్స్ విడుదల చేశారు. ఈ లుక్స్ చూసి చాలామందికి మెంటల్ ఎక్కింది. అంత విచిత్రంగా డిజైన్ చేశారు మరి! శోభా కపూర్, ఏక్తా కపూర్, శైలేష్ ఆర్ సింగ్ నిరిస్తున్న ఈ సినిమాకి ప్రకాశ్ సతీమణి కనికా ధిల్లాన్ కథ అందిస్తున్నారు. ప్రేక్షకులు థియేటర్లలో తర్వాత ఏం జరుగుతుంది? ఏం జరుగుతుంది? అని చూసే థ్రిల్లర్ చిత్రమని రాజ్‌కుమార్ రావ్ పేర్కొన్నారు.



కంగనా రనౌత్




సాయిపల్లవి, బేబి విరోనికా

ఎమోషనల్‌గా బాగా కనెక్ట్ అయ్యా -సాయిపల్లవి

నాగశౌర్య, సాయిపల్లవి జంటగా ఎన్.వి. ఆర్. సినిమా సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ విజయ్ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'కణం' ప్రీ రిలీజ్ ఫంక్షన్ సోమవారం రాత్రి ప్రసాద్ ప్రీవ్యూ థియేటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హీరో నాగశౌర్య రాలేదు కానీ సాయిపల్లవి, దర్శకుడు విజయ్, బేబి విరోనికా, పాటల రచయిత మాదినేని, మాటల రచయిత సత్య, ఛాయాగ్రాహకుడు నిరవ్ షా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్. ప్రేమ్ తదితరులు హాజరయ్యారు. నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ 'కణం' ఆడియో సీడీలను విడుదల చేసి తొలి సీడీని సాయిపల్లవికి అందించారు. అనంతరం ఎన్.వి.ఆర్. సినిమా అధినేత ఎన్.వి. ప్రసాద్ మాట్లాడుతూ 'మా బేనరులో ఈ సినిమా విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. నాగశౌర్య, సాయిపల్లవి ఈ సినిమాతో హ్యాట్రిక్ సాధించాలని కోరుకుంటున్నాను. రజనీకాంత్‌గారి '2.0' చిత్రానికి పనిచేసిన నిరవ్‌గారు ఈ సినిమాలో ప్రతి విజువల్‌ను గొప్పగా పిక్చరైజ్ చేశారు. 37 రోజుల్లో ఈ చిత్రాన్ని పూర్తిచేయడం నిజంగా అద్భుతమే. సినిమాలో కాస్త యాక్షన్ పార్ట్ ఉన్నప్పటికీ పక్కా ప్రణాళికతో అంత తొందరగా సినిమాను పూర్తి చేశారు' అని తెలిపారు. చిత్ర దర్శకుడు విజయ్ మాట్లాడుతూ 'మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. 'కరు' తమిళ చిత్రాన్ని 'కణం' పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నాం. 2013లోనే ఈ పాయింట్‌తో సినిమా తీయాలనే ఆలోచన నాకు వచ్చింది. మంచి టైమ్ కోసం వెయిట్ చేశా' అన్నారు. 'తల్లికీ, బిడ్డకూ మధ్య ఉన్న అనుబంధం, తపనే ఈ సినిమా కథ. అందుకే ఎమోషనల్‌గా కనెక్ట్ అయి ఈ సినిమా చేశా. నాగశౌర్య బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. కథను నమ్మి ఈ సినిమా తీసిన లైకా ప్రొడక్షన్స్ అధినేతలకు కృతజ్ఞతలు' అన్నారు సాయిపల్లవి.

మూడు నెలల్లో మూడు ముళ్లు?





దీపికా పదుకొనె

రణవీర్ సింగ్, దీపికా పదుకొనె ఏడడుగులు కలసి నడిచే దూరం ఇంకెంతో దూరంలో లేదంటోంది బీటౌన్! ముచ్చటగా మూడంటే మూడు నెలల్లో దీపిక మెడలో రణవీర్ మూడు ముళ్ళు వేస్తాడని, ఇద్దరూ విడివిడిగా ఉండే ప్రసక్తి లేదని హిందీ సినిమా జనాలు చెవులు కొరుక్కుంటున్నారు. ఎందుకంటే... ఇటీవల దీపిక తల్లిదండ్రులు ముంబయ్ వెళ్ళి రణవీర్ తల్లిదండ్రులతో పెళ్ళి విషయమై మాట్లాడారట! ఇరువురి కుటుంబ పెద్దలు గతంలో కలిసినప్పుడూ ఇటువంటి వార్తలే వచ్చాయి. వాటిని దీపిక సవ్యతూ ఖండించారనుకోండి! ఈసారి రెండడుగులు ముందుకు వేసి, పెళ్ళి వేదికతో పాటు ఏ సంప్రదాయంలో జరుగుతుందో కూడా చెబుతున్నారు. దీపిక బెంగళూరు అమ్మాయి కాబట్టి పెళ్ళి దక్షిణాది సంప్రదాయం ప్రకారం జరపాలని నిశ్చయించినట్టు సమాచారం. నిజానికి, విదేశాల్లో పెళ్ళి చేసుకోవాలనుకున్నా బంధువులంతా ఇండియాలోనే ఉన్నారనీ, వారు విదేశాలు రావడం కష్టమవుతుంది కనుక ముంబయ్‌లో పెళ్ళి చేయాలని రణవీర్ తల్లిదండ్రులు కోరగా... హీరో హీరోయిన్లు ఇద్దరూ సరేనన్నారట! నిప్పు లేకుండా పొగ రాదని తెలుగులో ఒక సామెత. కానీ, దీపిక పెళ్ళి విషయంలో వస్తున్న పొగ ఈసారైనా నిజం అవుతుందో? లేదో?

పల్లెటూరికి వినోద యాత్ర



ప్రియాంక వర్మ, అశోక్‌కుమార్

అశోక్‌కుమార్, ప్రియాంక వర్మ జంటగా రూపుదిద్దుకొంటున్న 'అనగనగా ఒక ఊళ్లో' చిత్రం ఆడియోవేడుక ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. చంద్రబాలాజీ ఫిల్మ్స్ పతాకంపై సాయికృష్ణ కె.విను దర్శకునిగా పరిచయం చేస్తూ కె.చంద్రరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'పల్లెటూరికి వినోద యాత్ర' అనేది ట్యాగ్‌లైన్. ఆడియో వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన హీరో శ్రీకాంత్ ఆడియో బిగ్ సీడీని, మరో హీరో నవీన్‌చంద్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర సహనిర్మాత బాలాజీ మాట్లాడుతూ ' రాజమౌళిగారి దగ్గర పని చేసిన సాయికృష్ణను దర్శకునిగా పరిచయం చేస్తున్నాం. రాజోలు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. అతి త్వరలోనే సినిమాను విడుదల చేస్తాం' అని తెలిపారు. సంగీత దర్శకుడు యాజమాన్య మాట్లాడుతూ 'ఈ చిత్రానికి మంచి పాటలు కుదిరాయి. మా హీరో సినిమాలో బాగా నటించారు. అతనికి మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది' అన్నారు.

నలుగురు కుర్రాళ్ల కథ



మేఘన, అనిల్

విద్యావంతులైన నలుగురు కుర్రాళ్లు సమాజంలో ఏ విధంగా మార్పు తెచ్చారన్న కథాంశంతో తారానీలు కార్పొరేషన్ నిర్మించే చిత్రం సోమవారం ఉదయం హైదరాబాద్‌లో మొదలైంది. అనిల్ నెమలి, మేఘనపై తొలి షాట్ తీశారు. ఈ చిత్ర దర్శక నిర్మాత అనురాగ్ (ఎమ్మెస్ బాబు) మాట్లాడుతూ 'ప్రతిఘటన', 'నేటి భారతం' చిత్రాల తరహాలో విప్లవ భావాలతో సాగే చిత్రమిది. ఈ నెల 25 నుంచి రెగ్యులర్ షూటింగ్ ఉంటుంది. రెండు షెడ్యూల్స్ చిత్రనిర్మాణం పూర్తవుతుంది' అని చెప్పారు. రామానాయుడు ఫిల్మ్ స్కూల్‌లో శిక్షణ పొందిన అనిల్ నెమలి ఇందులో హీరోగా నటిస్తున్నారు. అలీ, పోసాని, బ్రహ్మానందం ఇతర ముఖ్య పాత్రలు పోషించే ఈ చిత్రానికి కథ, మాటలు, సంగీతం, నిర్మాణం, దర్శకత్వం: అనురాగ్.

'అర్జున్‌రెడ్డి'తో ముడిపెట్టి చూడవద్దు! - మల్కాపురం శివకుమార్



"విజయ్ దేవరకొండకు 'అర్జున్‌రెడ్డి'తో యువతలో విపరీతమైన ఫాలోయింగ్, క్రేజ్ వచ్చాయి. అటువంటి సంచలన విజయం తర్వాత అదే హీరో నుంచి వస్తున్న సినిమా కాబట్టి ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడడం సహజం. మా చిత్రాన్ని 'అర్జున్‌రెడ్డి' ముడిపెట్టి చూడవద్దు. దాంతో పోల్చవద్దు. అయితే... హీరో గత సినిమాల క్రేజ్‌ను ఏమాత్రం తగ్గించే విధంగా సినిమా ఉండదు. ప్రేక్షకుల నమ్మకాన్ని వమ్ము చేయదు. హీరో కూడా అంచనాలను అందుకుంటాడు" అన్నారు మల్కాపురం శివకుమార్. విజయ్ దేవరకొండ, శివాని సింగ్ జంటగా గోలీసోడా ఫిలిమ్స్ పతాకంపై శ్రీధర్ మర్రి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'ఏ మంత్రం వేసావె'. మల్కాపురం శివకుమార్ సమర్పణలో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శుక్రవారం విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరికీ ఏదో ఒక వ్యసనం ఉంటుంది. మా చిత్రంలో కథానాయకుడికి కంప్యూటర్‌లో గేమ్స్ ఆడడం వ్యసనం. దాని నుంచి అతను ఎలా బయటపడ్డాడు? ఓ అమ్మాయి పరిచయంతో అతనిలో ఎలాంటి మార్పులు వచ్చాయి? అనేది కథ. రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జానర్‌లో థ్రిల్లర్‌గా తీశాడు శ్రీధర్. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 700, ప్రపంచ వ్యాప్తంగా 1000 థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఇక, మా నిర్మాణ సంస్థలో మూడు చిత్రాలు నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నాం. 'ద్రోణ' ఫేమ్ కుమార్ దర్శకత్వంలో ఒకటి, కొత్త దర్శకుడు రవిచంద్ర దర్శకత్వంలో మరొకటి, కన్నడ దర్శకుడు రఘురాజ్ దర్శకత్వంలో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో లేడీ ఓరియెంటెడ్ ఓ సినిమాకి ప్రీ-ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి" అన్నారు.

అత్యుత్తమ ఎయిర్‌పోర్టులుగా జీఎంఆర్, జీవికె

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జీఎంఆర్ గ్రూప్ సారథ్యంలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం , జీవికె గ్రూప్ నేతృత్వంలోని ముంబై ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలోని అత్యుత్తమ విమానాశ్రయాలుగా నిలిచాయి. 4 కోట్ల మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన విమానాశ్రయాల జాబితాలో ప్రయాణికులకు అత్యుత్తమ సేవలు అందించిన విభాగంలో జీఎంఆర్ గ్రూప్ నిర్వహణలోని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. కాగా ముంబై విమానాశ్రయం ఇదే విభాగంలో రెండో స్థానంలో నిలిచింది. ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసిఐ) 2017 సంవత్సరానికి గాను ఎయిర్‌పోర్ట్ సర్వీస్ క్వాలిటీ (ఎఎస్‌క్యు) ర్యాంకింగ్‌లను ప్రకటించింది. చెక్ ఇన్, విమానాశ్రయ సదుపాయాలు, రిటైల్, ఫుడ్, బెవరేజ్‌లు సహా మొత్తం 37 విభాగాల్లో అందిస్తున్న సర్వీసులను పరిశీలించిన అనంతరం ఏసిఐ ఈ ర్యాంకింగ్‌లను ప్రకటించింది.

టాటా నుంచి ఎలక్ట్రిక్ కాన్సెప్ట్ కారు

జెనీవా ఆటో షోలో ఆవిష్కరించిన సంస్థ



జెనీవా: స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మొదలైన ఆటోషోలో దేశీయ వాహన దిగ్గజ సంస్థ టాటా మోటార్స్.. ఎలక్ట్రిక్ కాన్సెప్ట్ కారును ఆవిష్కరించింది. టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, గౌరవ ఛైర్మన్ రతన్ టాటాతోపాటు టాటా మోటార్స్ సిఇఒ, ఎండి గుంటెర్ బషెక్ ఈ వాహనాన్ని ఆవిష్కరించారు. మోడిఫైడ్ ఒమెగా (ఆప్టిమల్ మోడ్యులార్ ఎఫిషియెంట్ గ్లోబల్ అడ్వాన్స్‌డ్) ఎలక్ట్రిక్ వెహికిల్ ఆర్కిటెక్చర్‌తో రూపొందించిన ఈ 'ఇ-విజన్ సెడాన్ కాన్సెప్ట్' కారు గంటకు గరిష్ఠంగా 200 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోగలదు. కేవలం 7 సెకన్లలో సున్నా నుంచి వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని టాటా మోటార్స్ పేర్కొంది. ఈ మోడల్‌ను మార్కెట్లోకి ఎప్పుడు ప్రవేశపెడతారన్న విషయంలో మాత్రం సంస్థ స్పష్టతనివ్వలేదు. గత 20 ఏళ్లుగా జెనీవా ఆటోషోలో పాల్గొంటున్న టాటా మోటార్స్.. ఈ ఏడాది ఐదు సీట్ల సామర్థ్యం కలిగిన ఎస్‌యువి మోడల్ 'హెచ్5ఎక్స్ కాన్సెప్ట్', ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ '45ఎక్స్ కాన్సెప్ట్'లను సైతం ప్రదర్శించింది. తొలిసారిగా 1998లో పాల్గొన్నప్పుడు టాటా ఇండికా నమూనాతోపాటు టాటా సఫారీ, టాటా సియారాలను ప్రదర్శించింది. ప్రపంచంలో అత్యంత చౌక కారు నానోను తొలుత ఆవిష్కరించింది కూడా ఈ ఆటో షోలోనే. గత ఏడాది సంస్థ టూ సీటర్ స్పోర్ట్స్ కూపే రేస్‌మోను ఆవిష్కరించింది.

రేపటి నుంచి

వింగ్స్ ఇండియా 2018

» ప్రాంతీయ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి





హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : రెండేళ్లకోసారి హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే భారీ ఏవియేషన్, ఏరోస్పేస్ షో గురువారం నుంచి ప్రారంభం కానుంది. వింగ్స్ ఇండియా-2018 పేరుతో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ షోను కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ప్రారంభించనున్నారు. ఈ సారి విమానయాన రంగ ప్రదర్శన ప్రాంతీయ కనెక్టివిటీపై ప్రత్యేకంగా దృష్టి సారించనుంది. "ఇండియా-గ్లోబల్ ఎవియేషన్ హబ్ " అనే థీమ్‌తో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో భాగంగా పలు సదస్సులు, సిఇఒల రౌండ్ టేబుల్, టూరిజం, కార్గో, లాజిస్టిక్స్, నైపుణ్యాల అభివృద్ధిపై సమావేశాలు, బి2బి, బి2సి నెట్‌వర్కింగ్ ఉంటాయి. వింగ్స్ ఇండియా అవార్డుల ప్రదానం కూడా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ, ఎయిర్‌పోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియా, భారత వాణిజ్య, పరిశ్రమల సంఘాల సమాఖ్య (ఫిక్కీ) ఈ షోను ఉమ్మడిగా నిర్వహిస్తున్నాయి. ప్రాంతీయ కనెక్టివిటీపై ప్రధాని మోదీ ప్రత్యేక ఆసక్తితో ఉన్న కారణంగా, దేశీయ విమానయాన సంస్థలు, అంతర్జాతీయ విమానతయారీ సంస్థలు, ఇన్వెస్టర్లు, రాష్ట్రప్రభుత్వాల మధ్య భాగస్వామ్యాలు, అవగాహన ఒప్పందాలకు ఈ షో వేదిక కానుంది. వింగ్స్ 2018లో అమెరికా, జపాన్, బ్రిటన్, రష్యా, సింగపూర్, ఫ్రాన్స్, మలేషియా, హాంకాంగ్, ఇటలీ, ఇరాన్‌తో సహా 10 దేశాలు పాల్గొంటున్నాయి. దేశవిదేశాలకు చెందిన 125 సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి. ఎటిఆర్, హోండా, ట్రూజెట్, గల్ఫ్‌స్ట్రీమ్, బోయింగ్, ఎంబ్రాయిర్, డాసాల్ట్, క్లబ్ వన్ ఎయిర్, ఏరోటెక్, జూమ్ ఎయిర్, ఎయిర్ ఇండియా, ఎన్ఎఎల్,.... తమ విమానాలను ఈ ప్రదర్శనలో ఉంచుతాయి.

దేశీ మార్కెట్లోకి గెలాక్సీ ఎస్9, ఎస్ 9ప్లస్

» ప్రారంభ ధర రూ.57,900



న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. గెలాక్సీ ఎస్9, ఎస్9 ప్లస్ మోడళ్లను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. 64 జిబి మెమొరీ సామర్థ్యం కలిగిన గెలాక్సీ ఎస్9, ఎస్9ప్లస్ వేరియెంట్ల ధరను రూ.57,900, రూ.64,900గా నిర్ణయించారు. 256 జిబి సామర్థ్యం కలిగిన వేరియెంట్లు రూ.65,900, రూ.72,900కు లభించనున్నాయి. కొద్ది రోజుల క్రితం స్పెయిన్‌లోని బార్సిలోనా నగరంలో జరిగిన 'మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2018'లో సంస్థ ఈ రెండు మోడళ్లను లాంచ్ చేసింది. ఆపిల్ ఐఫోన్ ఎక్స్, గూగుల్ పిక్సెల్ 2 సిరీస్‌లకు పోటీగా విడుదలైన ఈ రెండు మోడళ్లు ఈ నెల 16 నుంచి భారత మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నాయి. డ్యూయల్ అపెర్చర్, స్లో మోషన్ వీడియో ఆప్షన్స్, డ్యూయల్ స్టీరియో స్పీకర్స్, డాల్బీ ఆటమ్ సరౌండ్ సౌండ్ ఈ ఫోన్ల ప్రత్యేకతలు. ఎస్9 సిరీస్ ఫోన్ల ద్వారా కస్టమర్లకు డేటా వేగంలో ముందెన్నడూ లేని అనుభూతిని కల్పించేందుకు భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోలతో జట్టు కట్టినట్లు సామ్‌సంగ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆసిమ్ వార్సీ తెలిపారు. సెకనుకు 250 మెగాబైట్ల వేగంతో డేటా స్ట్రీమింగ్‌కు అవకాశం ఉంటుందన్నారు. అంటే, సాధారణ స్మార్ట్‌కన్నా 2.5 రెట్ల అధిక వేగం తో డేటా యాక్సెస్ చేయొచ్చన్నమాట.

విమాన చార్జీలకు కళ్లెం!?

» పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదన

న్యూఢిల్లీ: పండగ సీజన్, అత్యవసర సమయాల్లో చుక్కలనంటుతున్న విమాన చార్జీలపై ఆందోళన వ్యక్తం చేసిన పార్లమెంటరీ కమిటీ.. టిక్కెట్ ధరలకు కళ్లెం వేయాలని ప్రతిపాదించింది. అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న విమాన చార్జీల విధానం భారత మార్కెట్‌కు సరిపోదని కమిటీ అభిప్రాయపడింది. ఎయిర్‌లైన్ ఆపరేటర్ల ఆగడాల గురించి పౌర విమానయాన శాఖకు తెలిసినప్పటికీ టిక్కెట్ ధరల నియంత్రణ విషయంలో ఎలాంటి చొరవ తీసుకోవడం లేదని పార్లమెంట్‌కు సమర్పించిన నివేదికలో కమిటీ పేర్కొంది. విమాన టిక్కెట్ ధరల నియంత్రణకు సంబంధించి గతంలో తాము ప్రతిపాదించిన చర్యలను మంత్రిత్వ శాఖ పెద్దగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదని రవాణా, పర్యాటక రంగాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభిప్రాయపడింది.

ఆంధ్రప్రదేశ్‌కు డెలాయిట్, హెచ్‌పి!



న్యూఢిల్లీ/అమరావతి (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలపై డెలాయిట్, హెచ్‌పీ సానుకూలంగా స్పందించాయి. త్వరలోనే పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ఏపీకి వస్తామని సూచించాయి. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటన సందర్భంగా మంగళవారం పలు కంపెనీల సిఇఒలతో భేటీ అయ్యారు. ఏపితో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, త్వరలోనే పూర్తిస్థాయి ప్రతిపాదనలతో వస్తామని డెలాయిట్ సిఇఒ పునీత్ రెంజెన్ తెలిపారు. హెచ్‌పి కంపెనీ ప్రతినిధులతోనూ లోకేశ్ భేటీ అయ్యారు. ఆ సంస్థ మేనేజర్ అమితాబ్ నాగ్ దీనికి సానుకూలంగా స్పందించారు. ఏపిలో హెచ్‌పి ఉత్పత్తుల ప్లాంటును ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. నోబెల్ గ్రూప్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ సరబ్‌జిత్ సింగ్, యాహూ మొబైల్ కంపెనీ ఎండీ చన్ప్రీత్ సింగ్, కిమాషీ ఎలక్ట్రానిక్స్ సిఇఒ అనిల్ గుప్తాలతో లోకేష్ విడివిడిగా భేటీ అయ్యారు.

మార్కెట్లలో మరింత కరెక్షన్

నాలుగేళ్ల పరుగుకు బ్రేక్ !.. బజాజ్ అలియాంజ్ సిఐఒ సంపత్ రెడ్డి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): దేశీ స్టాక్ మార్కెట్లు దిద్దుబాటుకు గురయ్యే అవకాశం ఉందని బజాజ్ అలియాంజ్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సంపత్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడిక్కడ బజాజ్ అలియాంజ్ సరికొత్త యులిప్ లైఫ్ గోల్ అష్యూర్ వివరాలను వెల్లడించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశీయంగా సానుకూల పరిణామాలు, కార్పొరేట్ కంపెనీల ఫలితాలు మెరుగ్గా ఉండటంతో గడచిన నాలుగేళ్లుగా దూకుడుగా పరుగులు పెట్టిన స్టాక్ మార్కెట్‌కు అంతర్జాతీయ పరిణామాలు చెక్ పెట్టే అవకాశాలు కన్పిస్తున్నాయన్నారు. గత ఏడాది డిసెంబరు వరకు జోరుగా సాగిన మార్కెట్లు ఈ ఏడాది జనవరి నుంచి ఒక అడుగు ముందుకు రెండడగులు వెనక్కు అన్నట్లు సాగుతున్నాయని పేర్కొన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై సుంకాలను విధించటంతో అంతర్జాతీయంగా మార్కెట్లపై ప్రభావం చూపించిందని, దీనికి భారత మార్కెట్లు అతీతం కాదని ఆయన పేర్కొన్నారు. మార్కెట్లలో ఈ కరెక్షన్ కొంతకాలం పాటు కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే అంతర్జాతీయ పరిణామాలతో పాటు దేశీయంగా నెలకొన్న పరిస్థితులు కూడా మార్కెట్ల దిద్దుబాటుకు కారణమవుతున్నాయన్నారు. వరుసగా నాలుగేళ్ల పరుగెట్టిన మార్కెట్లు కరెక్షన్‌కు గురికావటం సహజంగా వస్తోందని పేర్కొన్నారు. కాగా మార్కెట్లలో ఈ దిద్దుబాటు దాదాపు 10 నుంచి 15 శాతం వరకు ఉండొచ్చనా మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.


ఈ ఏడాది కమోడిటీలదే..

కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న కమోడిటీ విభాగం ఈ ఏడాది మంచి రాబడులను ఇచ్చే అవకాశం ఉందని సంపత్ రెడ్డి తెలిపారు. కమోడిటీతో పాటు ఐటి, ఎఫ్ఎంసిజి, కన్స్యూమర్ ఉత్పత్తుల రంగానికి చెందిన షేర్లు ఆకర్షణీయంగా ఉండనున్నాయన్నారు. స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించటంతో కమోడిటీ ధరల్లో కొంత ఆటుపోట్లు ఉండే అవకాశం ఉందని, అయితే ఇది పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యుఎస్ ఎఫ్‌డిఎ) ఆంక్షలతో ఫార్మా రంగం మరికొంత కాలం ఒత్తిడిలో సాగే అవకాశం ఉందని సంపత్ అన్నారు.

యులిప్‌లకు డిమాండ్..

సాధారణ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం.. ఈక్విటీ రాబడులపై దీర్ఘకాలిక మూలధనంపై ఆర్జన పన్ను (ఎల్‌టిసిజి)ను విధిస్తున్నట్లు ప్రకటించటంతో యూనిట్ లింక్డ్ ప్లాన్స్ (యులిప్)కు డిమాండ్ పెరగనుందని సంపత్ రెడ్డి తెలిపారు. గడచిన పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే యులిప్స్ 15-20 శాతం వరకు రాబడులను ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీ ఐదు యులిప్స్‌ను నిర్వహిస్తోందని, వీటి నిర్వహణ ఆస్తుల మొత్తం (ఎయుఎం) 23 వేల కోట్ల రూపాయల వరకు ఉన్నాయన్నారు. ఈ విభాగంలో మరింత పట్టును చేజిక్కించుకునే ఉద్దేశంతో లైఫ్ గోల్ అష్యూర్ పేరుతో కొత్త యులిప్‌ను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ యులిప్‌లో జీవిత బీమా కోసం వసూలు చేసిన ప్రీమియాన్ని తిరిగి ఇచ్చివేస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల లాకిన్ పీరియడ్ కలిగిన ఈ యులిప్‌లో నెలకు 3,000 రూపాయల నుంచి పెట్టుబడులు పెట్టవచ్చని సంపత్ రెడ్డి తెలిపారు.

ఎస్‌ఎఫ్ఐఒ బోనులో బ్యాంకర్లు



నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ కంపెనీలకు భారీగా రుణాలిచ్చిన బ్యాంకులు ఇప్పుడు సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఒ) దర్యాప్తును ఎదుర్కొంటున్నాయి. పిఎన్‌బి స్కామ్ నేపథ్యంలో బ్యాంకుల సీనియర్ అధికారులకు ఎస్ఎఫ్ఐఒ అధికారులు విచారణకు హాజరుకావాల్సిందిగా సమన్లు జారీ చేశారు. యాక్సిస్ బ్యాంక్ సీనియర్ అధికారులు మంగళవారం నాడు విచారణకు హాజరయ్యారు. బ్యాంకు డిజిఎం వి శ్రీనివాసన్ నాయకత్వంలో సీనియర్ అధికారులు, ట్రేడ్ అండ్ ట్రాన్సాక్షన్స్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లను ఎస్ఎఫ్ఐఒ కార్యాలయంలో మంగళవారం నాడు ప్రశ్నించారు. నీరవ్ మోదీ, చోక్సీల బృందం పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను 12,000 కోట్ల రూపాయల మేర దగా చేసిన విషయం తెలిసిందే. ఈ స్కామ్‌కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రాబట్టేందుకు రుణాలిచ్చిన బ్యాంకుల అధికారులను ప్రశ్నిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐఒ వెల్లడించింది. నీరవ్ మోదీ, చోక్సీలకు చెందిన కంపెనీలకు రుణాలు అందించిన లేదా ఇతరత్ర సర్వీసులు అందించిన దాదాపు 30 బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బందిని ఎస్ఎఫ్ఐఒ ప్రశ్నించనున్నట్టుగా చెబుతున్నారు. ఐసిఐసిఐ బ్యాంకు అధికారులు కూడా విచారణకు హాజరయ్యారు. గీతాంజలి జెమ్స్, నీరవ్ మోదీ సంస్థలకు రుణాల మంజూరు, ఆ సంస్థలతో బ్యాంకు జరిపిన లావాదేవీల గురించి తమ అధికారులను ఆరా తీసినట్టుగా యాక్సిస్ బ్యాంక్ వర్గాలు తెలిపాయి. మరోవైపు పిఎన్‌బి ఎండి, సిఇఒ సునీల్ మెహతా విచారణ నిమిత్తం బుధవారం.. ఎస్ఎఫ్ఐఒ ముందు హాజరుకానున్నారు.

- యాక్సిస్ బ్యాంక్‌కు గీతాంజలి జెమ్స్‌తో చోక్సీ ఇతర సంస్థలతో ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధం లేదు. అయితే పిఎన్‌బి ముంబైలోని బ్రాడీహౌజ్ శాఖ అధికారులు అనధికారికంగా, మోసపూరితంగా జారీ చేసిన ఎల్ఒయుల ఆధారంగా యాక్సిస్ బ్యాంక్ సీమాంతర శాఖలు నీరవ్ కంపెనీలకు పిఎన్‌బి పద్దులో రుణాలు ఇచ్చాయి.
- ఐసిఐసిఐ బ్యాంక్ సారథ్యంలోని 31 బ్యాంకుల కన్సార్షియం మాత్రం గీతాంజలి జెమ్స్‌కు 6,800 కోట్ల రూపాయల మేర రుణాలు ఇచ్చింది. నీరవ్ మోదీ కంపెనీలకు మాత్రం రుణాలు ఇవ్వలేదు.
- ఐసిఐసిఐ బ్యాంక్ సిఇఒ, ఎండి చందా కొచ్చార్‌కు యాక్సిస్ బ్యాంక్ సిఇఒ శిఖా శర్మకు ఎస్ఎఫ్ఐఒ నుంచి సమన్లు జారీ అయినట్టుగా వార్తలు పొక్కడంతో స్టాక్ మార్కెట్లో ఈ రెండు కంపెనీల షేర్లు పతనమయ్యాయి.

గీతాంజలి గ్రూప్ విసి అరెస్ట్

గీతాంజలి గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ విపుల్ చితాలియాను సిబిఐ అదుపులోకి తీసుకుంది. ముంబై విమానాశ్రయంలో ఆయన్ను అరెస్ట్ చేసి సిబిఐ కార్యాలయానికి తరలించారు. పిఎన్‌బి స్కామ్‌లో ఆయన పాత్రను గురించి ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది.

ఇడి జప్తులను ఆపండి...

పిఎన్‌బిని నిలువునా ముంచిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు దూకుడుగా వ్యవహరిస్తూ తమ ఆస్తులను జప్తు చేయడాన్ని నీరవ్ మోదీ కంపెనీ ఫైర్‌స్టార్ డైమండ్ తప్పుబట్టింది. ఇడి చర్యలను సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఫైర్‌స్టార్ ఆశ్రయించింది. కంపెనీ చరాస్తుల జప్తును నిలిపివేయాల్సిందిగా ఇడిని ఆదేశించాలని కోర్టును కోరింది. ఈ కేసులో ఇడి అధికారులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ, ఇతర డాక్యుమెంట్లు తమకు అందించాలని కోరింది. ఇడి సోదాలు, దాడులకు సంబంధించి మార్గదర్శకాలను కోర్టు ప్రకటించాలని ఈ సోదాల్లో బాధితులను కూడా భాగస్వాములుగా చేయవచ్చో లేదో కూడా కోర్టు స్పష్టం చేయాలని ఫైర్‌స్టార్ కోర్టును కోరింది.

ప్రధాని కార్యాలయానికి వివరాలు..

పిఎన్‌బి స్కామ్‌కు సంబంధించిన వివరాలను మార్చి 1న ప్రధాని కార్యాలయానికి నివేదించినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. బోగస్ ఎల్ఒయులతో నీరవ్ మోదీ ఆయన మేనమామ చోక్సీ పిఎన్‌బిని 12,000 కోట్ల రూపాయల మేర దగా చేసిన విషయం తెలిసిందే. ఈ స్కామ్‌పై రాజ్యసభలో పలువురు సభ్యులు ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానమిస్తూ పిఎన్‌బి వ్యవహారంలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను ప్రధాని కార్యాలయానికి ఫైనాన్షియల్ సర్వీసుల విభాగం ఈ నెల 1న నివేదించినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పిఎన్‌బి బ్యాంకుకు ఢోకా లేదనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా తగ్గినా మళ్లీ పుంజుకుంటుందని ఆర్థిక మంత్రి జైట్లీ మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. పిఎన్‌బి స్కామ్‌లో ఇప్పటి వరకు 18 మందిని అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు.

రుణ ఎగవేతదారుల కేసులు తగ్గుముఖం

బ్యాంకింగ్ రంగంలో మొండి బకాయిలతో పాటు అక్రమాలు పెరుగుతూపోతుంటే ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులను కోర్టుకీడ్చే కేసులు మాత్రం తగ్గుముఖం పడుతుండటం గమనార్హం. డిసెంబరు, 2017తో ముగిసిన త్రైమాసికానికి ట్రాన్స్‌యూనియన్ సిబిల్ విడుదల చేసిన డేటా ప్రకారం.. కోర్టులో విచారణ జరుగుతున్న విల్‌ఫుల్ డిఫాల్టర్ల కేసులకు సంబంధించిన మొండి బకాయిలు రూ.1.04 లక్షల కోట్లకు తగ్గాయి. సెప్టెంబర్ చివరినాటికి రూ.1.11 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. విల్‌ఫుల్ డిఫాల్ట్ కేసుల సంఖ్య కూడా 9,339 నుంచి 8,494కు తగ్గింది. రూ.25 లక్షలకు పైబడిన రుణాలను మాత్రమే సంస్థ పరిగణనలోకి తీసుకుంది.

బ్యాంకుల డేటాలో బడా బాబుల పాస్‌పోర్ట్ వివరాలు

బ్యాంకుల నుంచి అడ్డగోలుగా రుణాలు తీసుకొని దర్జాగా ఎగవేసి తాపీగా విదేశాలకు పారిపోతున్న మాల్యా, నీరవ్ మోదీ, చోక్సీ వారసులకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహంతో ముందుకువచ్చింది. భారీ ఎత్తున రుణాలు తీసుకున్న వారి పాస్‌పోర్ట్ వివరాలను బ్యాంకులు వెంటనే సేకరించి పెట్టుకోవాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది. 50 కోట్ల రూపాయల పైబడి రుణాలు తీసుకున్న వారి పాస్‌పోర్ట్ వివరాలను 45 రోజుల్లోగా సేకరించి పెట్టుకోవాలని మంత్రిత్వ శాఖ బ్యాంకులను నిర్దేశించినట్టు తెలిసింది. పాస్‌పోర్ట్ లేదని ఎవరైనా చెబితే ఆ మేరకు లిఖితపూర్వకంగా వారి నుంచి స్టేట్‌మెంట్ తీసుకోవాలని కూడా మంత్రిత్వ శాఖ బ్యాంకులకు సూచించింది.

రూ.81,683 కోట్ల రుణాల మాఫీ

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంకులు 2016-17 ఆర్థిక సంవత్సరంలో 81,683 కోట్ల రూపాయల విలువ గల రుణాలను మాఫీ చేశాయని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రాజ్యసభకు సమర్పించిన లిఖితపూర్వకంగా తెలిపారు. పన్ను ప్రయోజనాలు, మూలధనం పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవడం కోసమే ఈ మాఫీలు జరిగాయని, ఆ రుణాలను తిరిగి చెల్లించే బాధ్యత యథాతథంగా రుణగ్రహీతలపై ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ మొత్తంలో ఎస్‌బిఐ మాఫీ చేసిన మొత్తమే 20,339 కోట్ల రూపాయలని తెలిపారు. రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలు, బ్యాంకు బోర్డులు అంగీకరించిన మేరకు పూర్తి ప్రొవిజనింగ్ కల్పించిన మొండిబకాయిలు నాలుగు సంవత్సరాలు పూర్తయినట్టయితే వాటిని మాఫీగా చూపించి బ్యాలెన్స్ షీట్ నుంచి తొలగించవచ్చును. మాఫీ చేసిన బకాయిలను కూడా రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్, డెట్ రికవరీ ట్రిబ్యునల్స్, లోక్ అదాలత్‌ల ద్వారా పోరాడే అవకాశం బ్యాంకులకు ఉన్నందు వల్ల ఆ మాఫీ నుంచి రుణగ్రహీతలకు ఎలాంటి ప్రయోజనం సమకూరదని జైట్లీ స్పష్టం చేశారు.

ఆర్‌బిఐ సిబ్బంది మహా ధర్నా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ (యుఎఫ్ఆర్‌బిఒఇ) పిలుపు మేరకు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ఆర్‌బిఐ కార్యాలయం వద్ద సిబ్బంది మహాధర్నా నిర్వహించారు. పెన్షన్ అప్‌డేషన్, పెన్షన్ ఆప్షన్‌తోపాటు 2012 తర్వాత నియమితులైనవారికి అదనపు ప్రావిడెంట్ ఫండ్ (ఎపిఎఫ్) స్కీమ్ కోసం వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్న ధర్నా కార్యక్రమాన్ని ఆర్‌బిఐ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ఎ హుస్సేన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లు సబబే అన్నారు. తగినన్ని పెన్షన్ నిధులున్న నేపథ్యంలో ఆర్‌బిఐలో ఎప్పటికప్పుడు పెన్షన్ అప్‌డేషన్ జరగాలన్నారు.

మార్కెట్లోకి హావెల్స్

వాటర్ ప్యూరిఫైయర్స్

» ధర రూ.10,499 నుంచి రూ.23,999



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : హావెల్స్ ఇండియా సరికొత్త వాటర్ ప్యూరిఫైయర్స్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసింది. 'రివర్స్ ఆస్మోసిస్ (ఆర్ఒ) విధానంలో మంచినీటిని శుద్ధి చేసేటపుడు కొన్ని ఖనిజ లవణాలు, మూలకాలు నష్టపోతాయి. ఆరోగ్యానికి దోహదం చేసే వీటిని తిరిగి జోడిస్తూ నీటిలోని పిహెచ్ సమతుల్యతను కాపాడడం, ఈ వాటర్ ప్యూరిఫైయర్స్ ప్రత్యేకత' అని హావెల్స్ ఇండియా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శశాంక్ శ్రీవాస్తవ విలేకరులతో చెప్పారు. మొత్తం ఆరు వేరియంట్స్‌లో విడుదల చేసిన ఈ వాటర్ ప్యూరిఫైయర్స్ ధర వేరియంట్‌ను బట్టి రూ. 10,499 నుంచి రూ.23,999 మధ్య ఉంటుంది.

హరిద్వార్‌లోని హావెల్స్ ఇండియా ప్లాంట్‌లో కంపెనీ ఏటా ఐదు లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యంతో వీటి ఉత్పత్తి చేపట్టింది. 'ప్రస్తుతం దేశంలో ఏటా రూ.5,800 కోట్ల విలువైన వాటర్ ప్యూరిఫైయర్స్ అమ్ముడవుతున్నాయి. ఇందులో సంఘటిత రంగంలోని కంపెనీల వాటా రూ.3,500 కోట్లు. వచ్చే మూడు నాలుగు సంవత్సరాల్లో కనీసం 10 శాతం వాటా సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని శ్రీవాస్తవ చెప్పారు. ఈ వాటర్ ప్యూరిఫైయర్స్ ద్వారా తొలి ఏడాది రూ.100 కోట్లు, వచ్చే ఐదేళ్లలో రూ.500 కోట్ల టర్నోవర్ సాధించాలని హావెల్స్ ఇండియా భావిస్తోంది. డిజిటచ్, డిజిప్లస్, యుటిఎస్, మాక్స్, ప్రొ, యూవీ ప్లస్ ప్రొ పేరుతో విడుదల చేసిన ఈ ఆరు రకాల వాటర్ ప్యూరిఫైయర్స్‌ను కొనుగోలు చేసిన వారికి కంపెనీ తొలి ఏడాది ఉచితంగా నిర్వహణ సేవలు అందిస్తోంది. ఆ తర్వాతి నుంచి మాత్రం వేరియంట్‌ను బట్టి నిర్వహణ చార్జీలు ఉంటాయని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీవాస్తవ చెప్పారు. వచ్చే రెండు నెలల్లో మరిన్ని వేరియంట్స్‌లో వాటర్ ప్యూరిఫైయర్స్‌ను మార్కెట్‌లో విడుదల చేయాలని కంపెనీ భావిస్తోంది.

బ్యాంకర్లకు సమన్లు
మార్కెట్లో ప్రకంపనలు

మూడు నెలల కనిష్ఠ స్థాయికి సెన్సెక్స్
430 పాయింట్లు డౌన్
గంటలోనే రూ. 2 లక్షల కోట్లు సంపద ఆవిరి

సెన్సెక్స్ మంగళవారం కూడా ఇన్వెస్టర్లకు చుక్కలు చూపించింది. ట్రేడింగ్ చివర్లో అమ్మకాలు హోరెత్తడంతో ప్రధాన ఇండెక్స్‌లు రెండూ నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 429.58 పాయింట్ల నష్టంతో 33,317 దగ్గర, నిఫ్టీ 109.60 పాయింట్ల నష్టంతో 10,249 దగ్గర క్లోజయ్యాయి. గత ఏడాది డిసెంబరు 14 తర్వాత సెన్సెక్స్ ఇంత కనిష్ఠ స్థాయిలో ముగియడం ఇదే తొలిసారి. దీంతో మంగళవారం ఒక్క రోజే భారత స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్ల సంపద రూ.2 లక్షల కోట్లు తుడిచి పెట్టుకుపోయింది. సోమవారం రూ.146 లక్షల కోట్లు ఉన్న మార్కెట్ క్యాపిటలైజేషన్, మంగళవారానికి రూ.144 లక్షల కోట్లకు పడిపోయింది. గత ఐదు రోజుల నష్టాలను పరిగణనలోకి తీసుకుంటే మదుపరులు రూ.4.30 లక్షల కోట్లు వరకు నష్ట పోయారు.

మార్కెట్ ఎందుకు పడిందంటే.....

టాప్ బ్యాంకర్లకు సమన్లు: మెహుల్ చోక్సీ నాయకత్వంలోని గీతాంజలి గ్రూపు కంపెనీలకు రూ.5,000 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణాలు మంజూరు చేయడంపై ప్రశ్నించేందుకు ఐసిఐసిఐ బ్యాంక్ సిఇఒ చందా కొచ్చర్, యాక్సిస్ బ్యాంక్ సిఇఒ శిఖా శర్మకు తీవ్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఎస్ఎఫ్ఐఒ) సమన్లు జారీ చేయడం మార్కెట్‌ను వణికించింది. పిఎన్‌బి రూ.12,700 కోట్ల వరకు ముంచిన నీరవ్ మోదీ, చోక్సీలతో వ్యాపార సంబంధాలు నెరిపిన 31 బ్యాంకుల సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారులకు కూడా ఎస్ఎఫ్ఐఒ సమన్లు జారీ చేసిందన్న వార్తలతో బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు హోరెత్తాయి. దీంతో అన్ని ప్రధాన బ్యాంకుల షేర్లు మూడు శాతం వరకు నష్టపోయాయి. ఆంధ్రా బ్యాంక్ షేరు 3.51 శాతం నష్టంతో రూ.42.65 దగ్గర ముగిసింది. గత ఏడాది కాలంలో ఆంధ్రా బ్యాంక్ షేర్లు ఇంత కనిష్ఠ స్థాయిలో క్లోజవడం ఇదే మొదటిసారి.

వాణిజ్య యుద్ధం: స్టీలు, అల్యూమినియం ఎగుమతి, దిగుమతి సుంకాలపై అమెరికా, చైనా, ఇయు, కెనడా మధ్య ప్రారంభమైన మాటల యుద్ధం మరింత ముదరడం కూడా స్టాక్ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయంలో ముందుకెళితే అమెరికా ఉత్పత్తులపై తాము దిగుమతి సుంకాలు విధిస్తామని ఇయు, చైనా, కెనడాలు ప్రకటించాయి. దీంతో ఈ రంగాలకు చెందిన నాల్కో, హిందాల్కో వంటి కంపెనీల షేర్లు నీరసించాయి.

రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి: దిగజారుతున్న రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కారణంగా భారత ద్రవ్య లోటు లక్ష్యం తప్పే ప్రమాదం ఉందని, అదే జరిగితే ఆ ప్రభావం ఈక్విటీ మార్కెట్‌పైనా ఉంటుందని అక్సిస్ ఎకనామిక్స్ సంస్థ జారీ చేసిన నివేదిక కూడా మార్కెట్లను భయపెట్టింది. గత ఆరు నెలలుగా ముడి చమురు ధర నిరంతరం పెరుగుతూ ఉండడం, ద్రవ్యోల్బణం, రుణ పత్రాలపై పెరుగుతున్న రాబడులు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. రుణ పత్రాలపై రాబడులు పెరుగుతున్న నేపథ్యంలో కంపెనీల షేర్ల విలువను తిరిగి అంచనా వేయడం కష్టమని మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్ ఇప్పటికే ఒక నోట్‌లో పేర్కొంది.

ఎఫ్ఐఐల అమ్మకాలు

కొనసాగుతున్న ఎఫ్ఐఐల అమ్మకాలూ ఇండెక్స్‌లను కిందికి లాగుతున్నాయి. ఫిబ్రవరిలో రూ.11,037 కోట్ల అమ్మకాలు జరిపిన ఈ సంస్థలు మార్చిలో 3 సెషన్లలోనే రూ.1,200 కోట్ల విలువైన షేర్లు అమ్మాయి. అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగే వీలు అమ్మకాలు హోరు మరింత పెరిగే అవకాశం ఉందన్న అంచనాలూ మార్కెట్‌ను భయపెడుతున్నాయి.

వాల్యుయేషన్ల భయం

గత ఐదు నెలల్లో సెన్సెక్స్ 1,129 పాయింట్లు నష్ట పోయింది. అయినా భారత మార్కెట్‌లో షేర్ల ధర ఫండమెంటల్స్‌తో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయనే అంచనాలూ మార్కెట్‌ను దెబ్బతీశాయి. కొన్ని త్రైమాసికాల పాటు కంపెనీల ఆదాయాలు, జిడిపి వృద్ధి రేటు నిలకడగా పెరిగితే తప్ప ప్రస్తుత వాల్యుయేషన్లకు అర్థం లేదని మార్కెట్ వర్గాల అంచనా.



బంధన్ బ్యాంక్ ఐపిఒకు గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ: తాజాగా మరో ప్రైవేట్ బ్యాంక్ నిధుల సమీకరణ కోసం ప్రైమరీ మార్కెట్‌కు వస్తోంది. ఐపిఒకు అనుమతించాలన్న బంధన్ బ్యాంక్ ప్రతిపాదనకు సెబి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం ఈ సంవత్సరం జనవరి 1న బ్యాంక్ సమర్పించిన ముసాయిదా పత్రాలను సెబి గత నెల 28న పరిశీలించి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. దీంతో బంధన్ బ్యాంక్ రూ.2,500 కోట్ల ఐపిఒకు లైన్ క్లియర్ అయింది.

రూ.100 కోట్లు సమీకరించిన ట్రెంట్

న్యూఢిల్లీ : ప్రస్తుత అప్పుల రీఫైనాన్సింగ్ కోసం టాటా గ్రూపులోని రిటైల్ కంపెనీ 'ట్రెంట్ మార్కెట్' నుంచి రూ.100 కోట్లు సమీకరించింది. స్వల్ప కాలిక కమర్షియల్ పేపర్ల జారీ ద్వారా ఈ మొత్తం సమీకరించినట్టు రెగ్యులేటరీ సంస్థలకు ట్రెంట్ తెలిపింది.

బులియన్


బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,440	---	31,530	31,350	30,540
క్రితం ముగింపు	31,540	---	---	31,400	30,640
22 క్యారెట్లు	29,110	---	29,050	29,060	29,090
క్రితం ముగింపు	29,210	---	---	29,120	29,180
వెండి (కేజీ)	39,400	---	39,500	39,500	41,300
క్రితం ముగింపు	39,700	---	---	39,800	41,700

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెంకాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	68.00	విజయవాడ	68.00
కరీంనగర్	69.00	గుంటూరు	68.00
వరంగల్	68.00	ఒంగోలు	70.00
మహబూబ్‌నగర్	68.00	చిత్తూరు	65.00
కర్నూలు	68.00	నెల్లూరు	66.00
విశాఖపట్నం	72.00	అనంతపురం	68.00
గోదావరి	68.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.05 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	345.00	చిత్తూరు	378.00
వరంగల్	347.00	చెన్నై	385.00
విజయవాడ	340.00	నమక్కల్	370.00
గోదావరి	340.00	బెంగళూరు	375.00
విశాఖపట్నం	350.00	ముంబై	390.00

ఆర్‌కామ్ ఆస్తుల విక్రయానికి బ్రేక్

న్యూఢిల్లీ : 38 వేల కోట్ల రూపాయల రుణభారంలో కూరుకుపోయిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ తమ అనుమతి తీసుకోకుండా ఆస్తులను విక్రయించడం, బదిలీ చేయడం, విక్రయంపై ఇతరులకు అధికారం కట్టబెట్టడం వంటి చర్యలకు పాల్పడరాదని ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ ఆదేశించింది. టెలికాం గేర్ తయారీ సంస్థ ఎరిక్సన్ ఇండియా అప్పీలును పురస్కరించుకుని జస్టిస్ స్వతంత్రకుమార్, జస్టిస్ ఎస్‌బి సిన్హా, జస్టిస్ విఎస్ సిర్పుర్కర్ సభ్యులుగా గల ట్రిబ్యునల్ ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అనిల్ అంబానీ నాయకత్వంలోని ఆర్ కామ్ చెల్లించాల్సిన భారీ బకాయిల నుంచి తమకు ఊరట కల్పించాలని కోరుతూ ఎరిక్సన్ సంస్థ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఆర్ కామ్‌కు చెందిన స్పెక్ట్రమ్, మొబైల్ టవర్లు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను కొనుగోలు చేసేందుకు ముకేశ్ అంబానీ సారథ్యంలోని ఆర్‌జియో కుదుర్చుకున్న అంగీకారం ఈ మార్చి నాటికి పూర్తి కావలసి ఉన్న తరుణంలో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆర్‌కామ్ చర్యల నుంచి తమకు ఊరట కల్పించకపోతే కోలుకోలేని నష్టం జరుగుతుందన్న ఎరిక్సన్ వాదంతో తాము ఏకీభవిస్తున్నామని, చట్టం పరిధిలో ఉన్న రక్షణను ఆ సంస్థకు నిరాకరించలేమని వారు పేర్కొన్నారు. 1200 కోట్ల రూపాయల మేరకు బకాయిలు చెల్లించాల్సి ఉన్నట్టు ఆర్‌కామ్ అంగీకరించిందని, దానికి తోడు ఎన్ని లేఖలు పంపినా 1012 కోట్ల రూపాయల బకాయిని చెల్లించలేదని ఎరిక్సన్ నివేదించింది.

ఎయిర్‌టెల్ చేతికి జిబిఐ సబ్‌మెరైన్ కేబుల్

న్యూఢిల్లీ : గల్ఫ్ బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ సబ్‌మెరైన్ కేబుల్ భారతదేశంలోని భాగాన్ని కొనుగోలు చేసినట్టు భారతి ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఉభయ సంస్థల మధ్య ఒప్పందం ప్రకారం జిబిఐకి చెందిన ఇండియా-పశ్చిమాసియా-యూరప్ సబ్‌మెరైన్ కేబుల్‌లో భారత్‌లో ఉన్న భాగం తమ చేతికి వస్తున్నందు వల్ల డేటా సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని ఎయిర్‌టెల్ ఆ ప్రకటనలో తెలిపింది.

10300 కీలకం

టెక్ వ్యూ

నిఫ్టీ పాజిటివ్‌గానే ప్రారంభమైనా 10450 స్థాయిలో రియాక్షన్‌కు గురై బలహీనతతో పడి రోజంతా దిగజారుతూ 110 పాయింట్ల నష్టంతో ప్రధాన మద్దతుస్థాయి 10300 కన్నా దిగువన డే కనిష్ఠ స్థాయిలో క్లోజయింది. స్వల్పకాలిక మద్దతు స్థాయి కూడా అయిన 10300 కన్నా దిగజారడంతో తక్షణ అప్ ట్రెండ్ అవకాశం పోగొట్టుకుంది. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఇక్కడ బౌన్స్‌బ్యాక్ అయి తీరాలి. 100 డిఎంఎ కన్నా దిగజారడం కూడా మరింత అప్రమత్తతను సూచిస్తోంది.

బుధవారం స్థాయిలివే..
నిరోధం : 10300 **మద్దతు :** 10200

- 10300 కన్నా పైన బలంగా క్లోజయినప్పుడే స్వల్పకాలిక అప్‌ట్రెండ్ ఏర్పడుతుంది. ఇక్కడ కొద్ది రోజుల పాటు కన్సాలిడేషన్ అవసరం.
- 10300 వద్ద విఫలమైతే మరింత కరెక్షన్ ముప్పు ఎదుర్కొంటుంది. ప్రధాన మద్దతు స్థాయి 10200 కన్నా దిగజారితే మరింత కరెక్షన్‌లో పురోగమిస్తుంది. మరో ప్రధాన మద్దతు స్థాయి 10000.
- బ్యాంక్ నిఫ్టీ 24800 కన్నా దిగజారడం బలహీనత సంకేతం.

■ వి.సుందర్ రాజా

ముగింపు సెషన్ మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి : ఫాల్గుణ బహుళ షష్ఠి **నక్షత్రం :** విశాఖ
అశ్విని, మఖ, మూల నక్షత్ర జాతకులు, వృశ్చిక, మీన రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.
నిఫ్టీ : 10249.25 (-109.60)
ట్రెండ్ మార్పు వేళలు : 9.42
ధోరణి: గ్రహగతులను బట్టి నిస్తేజంగా ప్రారంభమై 9.45 నుంచి 11.35 వరకు మెరుగ్గా ట్రేడవుతూ తదుపరి 1.45 వరకు నిస్తేజంగా ఉండి ఆ తర్వాత చివరి వరకు తిరిగి మెరుగ్గా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...
నిఫ్టీ ఫ్యూచర్ 9.45 గంటల సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషను తీసుకుని 11.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషను తీసుకుని 1.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 1.45 తర్వాత ఎటిపి కన్నా పైన వస్తే మరొక్కసారి లాంగ్ పొజిషను తీసుకుని ముగింపు సమయంలో క్లోజ్ చేసుకోవచ్చు.
నిరోధం : 10290, 10325 **మద్దతు స్థాయిలు :** 10210, 10175
ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.
గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	59.09	68.52
పౌండ్	81.81	94.89
యూరో	72.96	84.61
ఆస్ట్రేలియా డాలర్	45.96	53.18
బహ్రెయిన్ దినార్	160.04	183.40
కువైట్ దినార్	179.12	223.05
ఒమని రియాల్	156.72	179.30
సౌదీ రియాల్	15.71	18.62
సింగపూర్ డాలర్	44.84	53.11
యుఎఇ దిరమ్	16.08	18.80

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు — BSE

ACI INFOCOM 4.16(4.37)206
ADITYA SPIN. 8.4(8)160
AGRO TECH FO 649.95(652.95)523
AISHWARYA TE 5.41(5.67)10643
ALPHAGEO (I) 791.6(797.55)1585
ALU FLUORIDE 110.95(114.55)3745
AMAR RAJA BA 798.75(804.5)9924
ANDHRA BANK 42.65(44.2)423253
ANDHRA CEMEN 10.81(10.75)10899
ANDHRA PETRO 55.1(57.25)76880
ANJANI PORTL 182.5(188)2346
ASTRA MICRO 89.95(90.3)38386
AUROB.PHARMA 606.2(600.8)272282
AVANTEL LTD 555.95(575.5)3306
AVANTI FEEDS 2421.4(2433.6)11966
B.N.RATHI SE 39.35(42.5)6237
BALAJI AMINE 613.3(624.4)8391
BAMBINO AGRO 238.95(241.1)2127
BARTRONICSIN 12.84(13.39)11715
BHAGIRA.CHEM 295.85(304.45)1849
BHAGYA INL 53.75(46.25)367750
BHARATFIN 1038.15(1028.15)59414
BNR UDYOG 28.65(29)2337
CAMBRIDGE 76.85(76.5)1300
CAT TECHN. 1.14(1.2)216
CCHHL 13.91(13.94)18377
CCL PRODUCTS 294.95(297.5)1109
CELESTIAL 16.1(16.3)5909
CIL SECURITS 28.6(30.35)522
COROM INTER 569.2(554.55)15358
CUBEX TUBING 26(25.6)1595
CYBERMATE 2.96(3.09)86612
CYIENT 623.4(627.8)9953
DANLAW TECH. 68.95(68.65)10321
DECAN CEMENT 561.05(568)234
DHAN ROTO SP 55.35(54.95)1432
DIAMONPOWER 12.84(11.78)239672
DIVI'S LAB. 1012(1010.2)160307
DIVYA.GRANIT 93(93.95)1272
DQ ENT 14(13.99)3600
DR.REDDY'S 2175(2182.45)20646
EMPEE SUGARS 3.93(3.91)1059
EVEREST ORG. 138.1(137.6)3938
FACOR ALLOYS 2.91(2.93)61645
FIRSTOBJ 16(16.5)1793
GATI LTD. 107.1(108.95)74516
GAYATRI BIO 7.17(7.96)990
GAYATRI PROJ 205.4(210.7)269709
GENNEX LAB 4.04(4.18)167300
GMR INFRASTR 18.05(18.5)2192977
GODAVARI DRU 34.9(34)1234
GOLDST INFRA 204.8(216.95)84195
GOLDSTONE EN 14.13(14.76)3796
GRANULES (I) 110.45(113.8)98852
GVK POWERINF 14.95(15.7)1030765
HBL P SYS 54.3(56.65)59624
HERITGFOOD 691.55(690.25)2464
HIND.FLUROCA 11.47(11.47)499
I.C.S.A. IND 3.1(3.15)5516
IKF TECHNO .65(.66)94261
INCAP LTD. 86.15(88)854
IPAPPM 299.5(301.15)5473
IVRCL LTD 4.15(4.36)239064
KAKATIYA CEM 289.5(290.05)1688
KALLAM SPG. 31.85(31.3)60346
KAVERI SEED 477.7(487.6)17481
KCP LTD 120.95(122.8)6729
KERNEX MICRO 40.65(42.25)20074
KNR CONST 296.9(302.05)10572
KREBS BIOCHM 181.1(172.5)2208
LANCO INFRA 1.2(1.25)771823
LOKESH MACH 60.7(63.05)23267
LOTUS CHOC 50.5(49.5)2426
MADHUCON PRJ 26.6(26.75)9097
MOLD-TEK TEC 57.5(59.9)117021
MOSCHIP SEMI 31.8(32.2)105429
MSR INDIA 48.5(48.4)9030
N C L IND. 217.6(223.25)15601
NACLIND 41.4(42.2)13595
NATCO PHARM 729.85(757.5)36124
NCC 122.4(126.8)269863
NEHA INTER. 7.27(7.24)24667
NETTLINX LTD 76.3(76.8)4739
NEULAND LAB. 690.4(703.3)521
NIHAR INFO 13.89(13.33)750
NILE LTD. 795.7(822.1)1850
NTL 3.9(3.8)7402
OIL COUNTRY 40(41.1)3970
PADMALAYA TE 4.4(4.58)13656
PALRED 83.55(86.3)109
PANYAM CEMEN 45.6(46.85)11121
PENNAR STEEL 56.35(57.5)60794
PFL INFOTECH 7.63(8)1268
PHYTOCHEM I. 64.4(63.35)4421
PITTI LAMIN. 89.95(90.55)16583
POKARNA LTD 202.6(206.25)8315
PRAJAY ENGS. 12.4(11.81)34180
PREMIER EXPL 377.15(379.65)895
PRISM CEMENT 121.95(123.6)121244
RAIN 366.9(369.15)552721
RAJ PACKAGIN 35.85(36.6)4069
REG.CERAMIC 5.42(5.61)5307
RESTILE CER. 6.69(6.6)5634
SAGAR CEM. 908.35(939.85)757
SAMKRG PIST. 294.45(297.9)5704
SAMPRE NUTRI 56.6(53.95)863
SANGHI IND. 115.55(114.4)14951
SATVAH.ISPAT 21.8(22.35)5750
SAVEN TECHNO 26.45(25.95)16559
SMPL 1.39(1.39)459
SMS PHARMACE 85.6(86.1)2188
SREE RAYALA 162.6(166.15)1868
STEEL EXCH 28(29.1)13534
SUJANA INDUS .85(.86)53962
SURANATP 5.3(5.5)6318
SURYACHAKRA .91(.9)36350
SURYAMBA SP 72.7(75.9)150
SURYAVA SPIN 6.09(5.8)1368
SURYLAK.COTT 76.25(77.95)674
SUVEN LIFE S 184.95(187.2)37419
TAJ GVK HOTL 160.8(164.7)5821
TANLA 33.95(33.45)150664
TRANSCORP IN 31.9(33.4)20765
TRANSGENE BI 2.67(2.69)22408
TRANSPORT CO 276.35(275.75)2369
USHER AGRO 5.9(6)12786
VICEROY HOTE 14.95(14.95)42356
VIJAY TEXTIL 52.5(50.45)4113
VIMTA LABS 205.2(203.05)4108
VIRAT CRANE 55.05(55.05)31076
VIRINCHI 114.2(116.85)43385
VISAKA IND. 678.95(693)10788
VISTA PHARMA 45.95(48.35)285709
VIVIMED LABS 73.15(75.6)99411
VST INDUS. 3012.65(3135.35)146
WATERBASE 297.45(307.3)102349
XLENERGY 2.55(2.64)7555
YBRANTDIGI 5.29(5.56)102833
ZEN TECH 130.7(130.8)158800
ZENOTECH 42.25(40.85)41389


ఎన్ఎస్ఇ-500 — NSE
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 587.2(589.7)3664
AARTIIND 1159.55(1161.85)11447
ABAN 164.45(166.75)626726
ABB 1475.45(1490.5)72789
ABFRL 143.8(145.2)911776
ABGSHIP 10(10.1)27416
ACC 1595.3(1606.15)238297
ADANIENT 186.2(200.9)8063223
ADANIPORTS 405.25(403.95)3321338
ADANIPOWER 29.5(30.85)7922751
ADANITRANS 194.65(202.05)689262
AEGISCHEM 236.75(245.75)202482
AHLUCONT 371.85(372.35)6701
AIAENG 1401.95(1414.85)8180
AJANTPHARM 1338.05(1364.15)471601
AKZOINDIA 1802.5(1780.1)18673
ALBK 48.8(50.4)3414987
ALLCARGO 170.4(173.85)193557
ALOKTEXT 3.05(3.15)5122894
AMARAJABAT 798.7(803.55)254905
AMBUJACEM 240.65(246.1)2727521
AMTEKAUTO 23.15(23.95)358321
ANANTRAJ 52.95(54.35)768634
ANDHRABANK 42.65(44.2)3371917
APARINDS 770.35(780.95)7575
APLLTD 550.85(548.65)195796
APOLLOHOSP 1160.8(1167.9)302547
APOLLOTYRE 258.55(259.15)3745933
ARVIND 398.25(402.3)1597438
ASHIANA 166.25(171.65)63164
ASHOKA 225.35(222.55)146183
ASHOKLEY 139.85(140.15)12648186
ASIANPAINT 1101.6(1105.95)702294
ASTRAL 851.5(864.05)46107
ASTRAZEN 1003.7(998.95)1686
ATUL 2652.6(2667.3)16293
AUROPHARMA 606.2(600.75)4505696
AVANTIFEED 2418.75(2438.45)67683
AXISBANK 517.35(524.55)12240160
BAJAJ-AUTO 2899.2(2943.55)258501
BAJAJCORP 468.4(481.45)391130
BAJAJELEC 567.95(546.55)1114400
BAJAJFINSV 4980.65(5037.45)86842
BAJAJHIND 11.75(12.2)3343081
BAJAJHLDNG 2761.35(2720.6)54499
BALKRISIND 1015.4(1035.3)172735
BALLARPUR 12.9(13.15)1206129
BALMLAWRIE 227.2(228)39221
BALRAMCHIN 100.3(107.45)6330628
BANKBARODA 135.25(138.8)10841359
BANKINDIA 103.5(110.65)12955555
BASF 2036.2(2080.4)8479
BATAINDIA 714.9(716.2)425438
BBTC 1416.15(1414.2)95538
BEML 1259.25(1360.3)2040021
BERGEPAINT 242.6(242.65)474721
BFUTILITIE 425.85(429.1)684887
BGRENERGY 113.8(116.2)43176
BHARATFIN 1038.85(1028.15)577249
BHARATFORG 762(763.05)863068
BHARTIARTL 413.9(421.45)3789549
BHEL 88.2(90.4)5104528
BHUSANSTL 44.6(46.95)3193926
BIOCON 632.4(623.3)3343002
BIRLACORPN 855.75(879.25)37596
BLISSGVS 186.35(187.35)45418
BLUEDART 4295.95(4310.5)24202
BLUESTARCO 791.55(786.85)127998
BOMDYEING 268.65(257.05)8996470
BOSCHLTD 18159.75(18348)27935
BPCL 445.2(434.3)7854169
BRFL 57.4(58.1)71544
BRIGADE 274.8(272.8)103111
BRITANNIA 4825.2(4902.45)78178
CADILAHC 389.6(391.9)681762
CANBK 267.95(280.25)5189913
CAPF 647.65(656.8)421205
CARERATING 1343.8(1356.6)27477
CASTEXTECH 4.4(4.6)2207034
CASTROLIND 201.75(200.8)2524304
CCL 294.9(297.55)49943
CEATLTD 1572.2(1572.25)418998
CENTRALBK 63.85(65)217353
CENTURYPLY 326.85(329.3)192189
CENTURYTEX 1179.5(1208.4)479926
CERA 3291.65(3298.95)8209
CESC 979.55(995.2)511661
CHAMBLFERT 155.55(163.6)772772
CHENNPETRO 353.9(356.1)569688
CHOLAFIN 1434.15(1453.7)168301
CIPLA 584.1(579.25)1891302
CLNINDIA 571.1(576.65)9261
COALINDIA 307(305.8)3693197
COLPAL 1038.45(1048.3)92786
CONCOR 1236.15(1280.35)370236
COROMANDEL 569.15(552.9)207488
CORPBANK 31.3(31.85)196537
COX&KINGS 249.75(249.85)197956
CRISIL 1961.8(1950.05)8340
CUB 182.05(181.75)1145322
CUMMINSIND 786.8(797.4)134102
CYIENT 622.3(630.1)105034
DABUR 322.7(325)678537
DALMIABHA 2669.15(2663.7)62137
DBCORP 334.4(344.1)66802
DBREALTY 53.95(55.65)401467
DCBBANK 161.1(163.45)1166500
DCMSHRIRAM 554.35(551.2)78919
DEEPAKFERT 316.3(317)180394
DELTACORP 328.05(339.45)2287287
DEN 96.8(99.25)352313
DENABANK 20(20.05)1027553
DHANUKA 613.6(620.2)20054
DHFL 508.4(532.1)5429872
DISHTV 67.05(70.4)16502341
DIVISLAB 1013.7(1012.1)409750
DLF 216.55(222.9)6144090
DREDGECORP 677.7(703.05)480063
DRREDDY 2176.45(2180.8)415000
DYNAMATECH 1826.85(1909.4)5347
ECLERX 1379.95(1388.6)12697
EDELWEISS 264.55(273.2)2137770
EICHERMOT 27488.45(27548.35)42735
EIDPARRY 304.95(308.7)77527
EIHOTEL 165.15(168.05)91595
ELECTCAST 29.3(30.05)185479
ELGIEQUIP 299.9(306.4)20361
EMAMILTD 1103(1097.55)63973
ENGINERSIN 164.7(168.3)1130534
EROSMEDIA 189.2(193.15)431134
ESCORTS 861.5(872.7)1025518
ESSDEE 56.25(59.2)23630
ESSELPACK 256.9(257.45)26140
EVEREADY 388.1(396.05)27402
EXIDEIND 208.1(206.9)2170232
FCONSUMER 56.45(58.95)4111106
FDC 288.9(287.25)89432
FEDERALBNK 91.65(92.8)6345324
FINCABLES 699.45(692.85)66287
FINPIPE 651.1(654.65)30954
FLFL 400.3(404.8)145636
FORTIS 161.35(163.3)30423475
FSL 51.9(53.35)12156571
GAIL 439.95(443.6)2476876
GATI 107.25(109.15)394722
GDL 203.85(207.45)47459
GEPIL 802.95(822.8)7336
GESHIP 355.9(360.5)25374
GET&D 407.15(416.1)121071
GILLETTE 6605.9(6664.1)1651
GLAXO 2344(2386.1)12564
GLENMARK 560.8(551.4)1641322
GLOBOFFS 29.4(30)41548
GMDCLTD 135.75(137.65)141517
GMRINFRA 18(18.55)28155206
GODFRYPHLP 840.25(855.15)103844
GODREJCP 1089.25(1075.3)729721
GODREJIND 543.6(544.4)432862
GODREJPROP 762.4(768.4)51178
GPPL 136.2(138.05)94923
GRANULES 110.3(113.75)2198443
GREAVESCOT 120.7(121.15)248914
GREENPLY 336.6(337.7)64131
GRINDWELL 504.75(503.3)7339
GRUH 538.25(543.25)182734
GSFC 124.05(126.95)980797
GSKCONS 6614.3(6716.95)6926
GSPL 200.1(204)389488
GUJFLUORO 789.5(786.6)51912
GUJGASLTD 877.35(862.6)41838
GULFOILLUB 978.1(981.1)12136
GVKPIL 14.95(15.7)4143545
HATHWAY 34.4(36.05)659503
HAVELLS 500.3(507.15)717755
HCC 32.35(33.3)5446866
HCL-INSYS 57.15(60.45)2366472
HCLTECH 932.8(932.1)1464878
HDFC 1782.8(1789.6)2899309
HDFCBANK 1846.25(1869.95)1144207
HDIL 46.3(46.7)7513488
HEIDELBERG 155.3(153.9)209601
HEROMOTOCO 3561.9(3556.45)380991
HEXAWARE 344.9(353.45)998703
HFCL 28.25(29)3912447
HIMATSEIDE 346.5(347.9)28817
HINDALCO 225.85(229.6)12488311
HINDCOPPER 69.6(71)1094452
HINDPETRO 365.6(366.75)3229531
HINDUNILVR 1293.2(1299.75)738512
HINDZINC 314.7(313.65)1813814
HMT 32.05(32.9)7506
HMVL 238.1(241.6)3147
HONAUT 16436.6(16774.55)708
HOTELEELA 18.1(18.55)347840
HSIL 427.85(438.75)14757
HTMEDIA 89(90.15)143179
IBREALEST 195.85(203.1)6526668
IBULHSGFIN 1238.75(1238.25)1416894
ICICIBANK 295.05(303.35)18951451
ICRA 3785.6(3776.85)5756
IDBI 82.6(84.65)90202290
IDEA 81.9(82.55)9836957
IDFC 50.1(51.25)1876131
IFBIND 1328.55(1358.1)4370
IFCI 21.7(22.35)5667517
IGARASHI 818.35(816.25)7252
IIFL 804.4(800.3)488400
IL&FSTRANS 69.85(69.85)320431
INDHOTEL 133.9(134.45)1009896
INDIACEM 148.95(153.35)3023565
INDIANB 290.2(305.75)2122710
INDOCO 252.25(255.15)90096
INDUSINDBK 1710.3(1689.2)1674469
INEOSSTYRO 929.25(924.5)7279
INFRATEL 331.95(339.15)10597788
INFY 1151.35(1155.9)3344867
INGERRAND 710.15(716.3)6015
INOXLEISUR 265.75(272)66115
INOXWIND 124.85(127.45)161003
INTELLECT 188.55(194.75)357583
IOB 19.2(19.45)1022214
IOC 382.2(379.25)7917497
IPAPPM 299.25(301.5)18708
IPCALAB 663.75(685.25)164048
IRB 216.3(219.35)751527
ITC 256.5(260.25)8180373
J&KBANK 63.8(66.4)356155
JAGRAN 160.8(165.95)103549
JAICORPLTD 141.85(149.75)1375502
JBCHEPHARM 307.85(317.25)44925
JBFIND 148.8(147.05)99573
JCHAC 2319.95(2328.45)4847
JETAIRWAYS 720.4(739.9)1751233
JINDALPOLY 344.1(341.05)111359
JINDALSTEL 233.65(238.05)15121389
JISLJALEQS 109(111.2)9700847
JKCEMENT 1010.15(1012.85)9118
JKIL 300.95(309.9)62631
JKLAKSHMI 426.25(428.1)54931
JKTYRE 155.7(157)874797
JMFINANCIL 137.15(136.95)922165
JPASSOCIAT 16.1(17)66531776
JPINFRATEC 11.5(12.1)3420014
JPPOWER 5.6(5.85)2217570
JSWENERGY 79.1(79.55)1815449
JSWHL 1765.05(1751.95)3419
JUBILANT 817.3(859.5)980795
JUBLFOOD 1989.25(1997.6)866691
JUSTDIAL 439.05(435.35)1327433
JYOTHYLAB 352.45(354.8)749342
KALPATPOWR 471.45(475.85)58155
KANSAINER 489.05(492.6)262804
KEC 406.3(418.25)508036
KESORAMIND 121.5(121.8)546454
KIRLOSENG 362.15(361)8041
KITEX 256.45(258.2)48109
KOLTEPATIL 328.7(330.6)205266
KOTAKBANK 1082.45(1100)2404151
KPIT 215.65(219.45)2640224
KRBL 526.8(522.35)123015
KSCL 477.2(489.75)446697
KSK 9.5(9.95)1211910
KTKBANK 127.9(130.2)1055111
KWALITY 84.45(84)2342261
L&TFH 159.7(161.15)2964624
LAKSHVILAS 99.8(100.25)706880
LAOPALA 639.05(641.95)15088
LAXMIMACH 6470.2(6585.15)8159
LICHSGFIN 513.05(514.85)1993052
LITL 1.2(1.25)1329042
LT 1283.4(1300.7)2381856
LUPIN 773.4(790.15)2526715
M&M 719.9(739.6)1763292
M&MFIN 433.35(436.65)1376669
MAGMA 158(159.45)30122
MAHINDCIE 230.8(231.05)188152
MAHLIFE 450.2(450.45)38384
MANAPPURAM 106(108.05)2580108
MANPASAND 384.15(399.05)340497
MARICO 309.5(308.5)643097
MARKSANS 37.85(38.25)2014118
MARUTI 8616.5(8795.1)543686
MAYURUNIQ 500(505.7)9844
MCDOWELL-N 3029.25(3191.35)773551
MCLEODRUSS 154.25(158.95)170518
MERCK 1499.5(1519.35)26424
MHRIL 291.2(293.9)52087
MINDACORP 185.2(186.75)84649
MINDTREE 826.1(859.55)2558913
MMTC 49.35(50.55)845102
MOIL 211.7(216)344506
MONSANTO 2571.95(2585.1)9034
MOTHERSUMI 307.2(309.9)3038607
MOTILALOFS 1139.05(1159.75)79161
MPHASIS 846.35(858.35)283051
MRF 71475.85(72324.65)5388
MRPL 115.75(113.7)1840184
MTNL 21.15(21.75)728121
MUTHOOTFIN 381.5(387.05)529750
NATCOPHARM 729.35(756.3)458009
NATIONALUM 62.2(63.85)14053132
NAUKRI 1232.35(1268.4)26114
NAVKARCORP 168.9(169.35)92500
NCC 122.4(126.9)3540126
NETWORK18 48.1(47.9)5533085
NHPC 27.7(27.75)6039018
NIITTECH 859.35(879.95)561544
NITINFIRE 5.3(5.45)265434
NLCINDIA 99.2(97.85)609121
NMDC 122.9(122.9)3463892
NTPC 163.35(163.3)5114754
OBEROIRLTY 481.35(492)1146787
OFSS 3763.7(3759.2)41024
OIL 346.55(350.3)427453
OMAXE 225(225.25)624260
ONGC 185.4(185.55)2906142
ORIENTBANK 95.25(98.2)4322611
ORIENTCEM 154.55(160)157863
ORISSAMINE 1647.65(1663)4035
PAGEIND 20989.45(21622.3)12236
PARSVNATH 19.3(20.2)181019
PCJEWELLER 340(333.25)9191994
PEL 2369.5(2440.9)274977
PERSISTENT 834.2(821.05)165157
PETRONET 233.95(235.5)3526424
PFC 99(101.75)7225144
PFIZER 2182.3(2221.7)10981
PFS 29.5(29.7)552173
PGHH 9319(9300.15)777
PHOENIXLTD 652.35(651.1)675067
PIDILITIND 882.05(889.95)296228
PIIND 877.5(876.35)61073
PNB 97.85(100.1)43475662
POLARIS 471.95(471.8)21307
POWERGRID 193.15(196.95)5357824
PRAJIND 84.85(88.45)467440
PRESTIGE 314.05(329.75)260601
PRISMCEM 122.3(123.95)644919
PTC 96.15(97.05)1500103
PUNJLLOYD 18.9(19.55)1191503
PURVA 140.1(137)1152704
PVR 1284.9(1267.65)464501
RADICO 319.8(340.95)1272591
RAIN 368.3(369.25)3958362
RAJESHEXPO 794.15(792.7)103488
RALLIS 229.25(230.55)93794
RAMCOCEM 742.25(734.75)132169
RAMCOSYS 446.2(452.4)13293
RATNAMANI 950.4(960.55)6421
RAYMOND 909.25(920.3)334641
RCF 80.6(82.35)1520000
RCOM 26.35(27.75)97104804
RECLTD 138.9(140.2)4116691
REDINGTON 139.85(139.7)308380
RELAXO 611.95(608.75)21251
RELCAPITAL 443(450.85)4321220
RELIANCE 910.85(924.1)7323680
RELINFRA 433.35(434.05)3318236
RENUKA 15.6(15.75)1612005
REPCOHOME 553.7(564.75)443015
RIIL 443.65(451.7)248865
RKFORGE 725(736.95)22965
RNAVAL 36(37.9)4153879
ROLTA 65.85(66.95)670031
RPOWER 41.2(42.4)5680107
RTNPOWER 5.7(5.8)2784326
RUCHISOYA 18(18.35)1632131
SADBHAV 391.25(394.95)34504
SADBHIN 131.4(133.4)38553
SAIL 75.75(78.05)21766297
SANOFI 5026.1(5071.9)11509
SBIN 256.55(263.5)20778164
SCHAEFFLER 5306.55(5358.9)477
SCHNEIDER 111.1(105.1)852600
SCI 67.85(69.2)648851
SHARDACROP 382.95(390.05)6879
SHILPAMED 417.2(409.05)20824
SHK 279.8(282.85)88562
SHOPERSTOP 521(530.7)335472
SHREECEM 16645.9(16626.1)9289
SHRIRAMCIT 1982(2023.65)4534
SIEMENS 1128.75(1142.25)240773
SIMPLEXINF 572.3(567.05)9977
SINTEX 19.4(19.9)3145604
SITINET 17.25(18.4)2729519
SJVN 34(34.4)558310
SKFINDIA 1708(1739.65)3939
SMLISUZU 784.55(806.35)14204
SNOWMAN 49.15(50.75)641182
SOBHA 542.15(554.95)174978
SOMANYCERA 669.7(668.7)14379
SONATSOFTW 307.95(320.95)217202
SOUTHBANK 25.7(26.05)7516897
SPARC 416.5(415.75)406000
SREINFRA 80.7(82.65)903359
SRF 1856.6(1881.55)127481
SRTRANSFIN 1356(1369.4)928960
STAR 677.85(704.65)300175
STCINDIA 151.1(153.85)34203
SUNDARMFIN 1645.75(1667.25)71084
SUNDRMFAST 553.5(559.75)143894
SUNPHARMA 531.75(548.55)9825945
SUNTV 926.8(912.25)1701591
SUPREMEIND 1180.55(1180.05)35888
SUVEN 185.1(186.7)121448
SUZLON 12.2(12.6)26681253
SWANENERGY 200.85(204.25)778078
SYMPHONY 1793.7(1772.15)51343
SYNDIBANK 56.3(59.3)4428803
SYNGENE 594.05(584.1)372777
TAKE 163.7(169.3)112379
TATACHEM 673.6(677.6)601845
TATACOFFEE 125.05(128.6)473903
TATACOMM 624.3(628.6)424371
TATAELXSI 1031.55(1041.7)470841
TATAGLOBAL 274.15(275.65)6601857
TATAMOTORS 346.5(352.05)8876632
TATAMTRDVR 196.15(199.7)2441804
TATAPOWER 81.75(82.15)4764070
TATASPONGE 1012.1(1030.1)71799
TATASTEEL 659.75(655.9)8414960
TBZ 96.4(102.15)239482
TCS 3042.8(3105.85)953382
TECHM 617.25(630.85)2424505
TECHNO 360.05(365.1)25906
TEXRAIL 91.45(94.3)318598
THERMAX 1179.05(1188.5)51996
THOMASCOOK 256.05(256.5)1184242
TIDEWATER 6431.2(6450.6)696
TIMKEN 770.15(774.5)23552
TITAN 807.65(808.9)1358775
TNPL 357.05(364.1)214507
TORNTPHARM 1345.95(1366.6)541245
TORNTPOWER 258.7(258.05)2256273
TREEHOUSE 10.85(11.4)107172
TRIDENT 70.05(70.4)300653
TRITURBINE 115.7(117.15)63727
TTKPRESTIG 6833.35(6869.65)2030
TTML 5.8(5.9)433629
TV18BRDCST 60.45(60.55)13639055
TVSMOTOR 644.4(665.75)1045478
TVSSRICHAK 3670.45(3677.8)5487
TVTODAY 450.5(456.65)52649
UBL 1030.35(1038.35)490345
UCOBANK 25.35(25.45)572710
UFLEX 353.1(362.55)147475
ULTRACEMCO 4150.3(4095.4)235296
UNICHEMLAB 332.05(326.3)110542
UNIONBANK 96.75(100.75)6838649
UNITECH 6.75(6.95)13947339
UPL 702.4(720.9)1118988
VAIBHAVGBL 687.35(692.75)7530
VAKRANGEE 170.4(162.3)4614668
VEDL 313.45(315.9)11634001
VIDEOIND 13.05(13.5)2923617
VIJAYABANK 53.95(56.55)1126594
VINATIORGA 792.25(807.65)14767
VIPIND 339.4(341.6)124874
VOLTAS 622.85(624.7)2662639
VRLLOG 403.95(409.55)13625
VSTIND 2995.7(3127.65)1521
VTL 1321.55(1306.8)18474
WABAG 515.15(548.9)289223
WABCOINDIA 7974.05(7834.15)7760
WELCORP 173.25(172.85)380479
WELSPUNIND 63.4(64.1)759047
WHIRLPOOL 1490.65(1468.45)91066
WIPRO 286.95(290.95)4726588
WOCKPHARMA 778.8(803.9)1078379
WONDERLA 362.5(376.7)48027
ZEEL 559.5(551.85)2853083
ZEELEARN 38.8(39.9)232377
ZENSARTECH 885.3(890.85)3275
ZYDUSWELL 1275.7(1266.55)13496

ఆంధ్రజ్యోతి
13
అనేక
నిజామాబాద్ • బుధవారం 7 మార్చి 2018



మగువ మనసు దోచుకోవడానికి మగాళ్లు అనేక కానుకలిస్తుంటారు. అచ్చం మనుషుల్లాగే.. వేటాడే మగ సాలీళ్లు కూడా వేటాడే ఆడ సాలీడును మచ్చిక చేసుకునేందుకు ఆహారాన్ని పట్టు(సిల్క్)తో చుట్టి వాటికి అందిస్తాయట. ఆ కానుక నచ్చితేనే ఆడ సాలీళ్లు స్నేహం చేస్తాయట. వేటాడే మగ సాలీళ్లు మాత్రమే ఇలా చేయగలవని జర్మనీ శాస్త్రవేత్తలు తెలిపారు.



కాలేజ్ కుర్రాళ్లను చూడండి..లేదా షాపింగ్ మాల్‌లో ఓ లుక్కేయండి..ఏం నడుస్తోంది? గడ్డం ఒకటే నడుస్తోంది! ప్రతి పది మంది కుర్రాళ్లలో ఆరుగురు గడ్డంతోనే తిరుగుతున్నారు. అమ్మాయిలు కూడా క్లీన్ షేవ్ బాయ్స్ కంటే..డిఫరెంట్ స్టైల్స్ బియర్డ్‌తో తిరిగే అబ్బాయిలనే ప్రియా ప్రకాష్‌లా షూట్ చేస్తున్నారు! ఇక ఫిల్మ్ స్టార్లు..క్రికెట్ వీరుల గడ్డం ట్రెండ్స్‌కు అడ్డే లేదు. ఓవర్‌నైట్‌లో వారి ఇమేజ్‌నే మార్చేస్తోంది గడ్డం! ఇక ప్రధాని మోదీని విభేదించినా ఆయన తరహాలో గడ్డాన్ని పెంచుతున్న నాయకులు పార్టీలకు అతీతంగా పెరుగుతున్నారు.






గడ్డం అడ్డం కాదు

గడ్డం గ్యాంగ్‌లో ఫిల్మ్‌స్టార్లు, క్రికెట్ వీరులు.. రాజకీయాల్లో అడ్డే లేని గడ్డం






'బాయ్‌ఫ్రెండ్ కుంచెలాంటి గడ్డంతో కనిపిస్తే.. గుండెల్లో గిలిగింతలు పెట్టినట్లు ఉంటుంది'- ఆస్ట్రేలియాకు చెందిన వర్సిటీ ఆఫ్ క్వీన్స్‌ల్యాండ్, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్‌వేల్స్ నిర్వహించిన సర్వేలో మెజారిటీ యువతుల అభిప్రాయం ఇది! 'మీ బాయ్‌ఫ్రెండ్‌గా క్లీన్ షేవ్ అబ్బాయిని ఇష్టపడతారా? లేక స్టయిలిష్ బియర్డ్ కుర్రాడిని కోరుకుంటారా?' అని 'జర్నల్ ఆఫ్ ఎవ ల్యూషనరీ బయోలజీ' దాదాపు 8500 మంది అమ్మాయిలపై సర్వే నిర్వహించింది. ఈ అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'అమ్మాయిలందరినీ ఒకే గాటిన కడుతున్నామని అనుకోవద్దు. కానీ ఎక్కువ మంది యువతులు గడ్డంతో ఉన్న విరాట్ కోహ్లీ, డేవిడ్ బెఖామ్‌లనే ఎక్కువ ఇష్టపడుతున్నారు. పూర్తి గడ్డంతో ఉన్నవారితో దీర్ఘకాలం బలమైన బంధం కొనసాగుతుందని నమ్ముతారు' అని పరిశోధన పేర్కొంది. క్లీన్ షేవ్‌లో ఉన్నవారి కంటే అందంగా ట్రిమ్ చేసుకున్నవారిని, కుంచెలాంటి గెడ్డం ఉన్నవారిని, స్టైల్‌గా గుబురు గడ్డం కల్గిన యువకులనే అమ్మాయిలు ఇష్టపడినట్లు తెలిపింది. 'వేలాదిమంది అమ్మాయిలకు.. అబ్బాయిల ఫొటోలు చూపించాం. ఆడపిల్లల్లా ఉండే మృదువైన ముఖాల కంటే..రఫ్‌గా కనిపించే హెయిరీ బియర్డ్ ఫేసులకు యువతులు ఎక్కువ ఆకర్షితులయ్యారు. వారితో రిలేషన్ ఎక్కువ కాలం ఉంటుందని నమ్ముతున్నారు' అని పరిశోధన వెల్లడించింది.

గడ్డం..ఇట్స్ ఏ బ్రాండ్

సక్సెస్‌కు ఇప్పుడు గడ్డం బ్రాండ్‌గా మారిపోయింది. ఆటతోబాటు..తన స్టైలిష్ బియర్డ్ విరాట్ కోహ్లీని యూత్‌కు మరింత దగ్గర చేసింది. ఏ సెలూన్‌కి వెళ్లినా కుర్రాళ్లు.. కోహ్లీ బియర్డ్ స్టైల్ కావాలంటున్నారు. స్టబుడ్, ఫుల్ స్టబుడ్, హెయిరీ బియర్డ్‌తో బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకూ హీరోలు చెలరేగిపోతున్నారు. 'నాన్నకు ప్రేమతో' తర్వాత జూనియర్ ఎన్టీఆర్ ఇమేజ్ మారిపోయింది. 'బాహుబలి' ప్రభాస్, రాణాలతోబాటు బన్నీ, రాంచరణ్, రామ్, నితిన్, వరుణ్‌తేజ్ వంటి యంగ్ హీరోలు గడ్డం గ్యాంగ్‌లో చేరిపోయారు. ఇక అర్జున్‌రెడ్డిలో విజయ్ దేవరకొండ కిర్రాక్ పుట్టించాడు. అటు నాగార్జున, జగపతి బాబు, వెంకటేష్‌లతోబాటు 'సైరా'గా వస్తున్న చిరంజీవి కూడా గడ్డానికి సై అంటున్నాడు. దర్శకులు త్రివిక్రమ్, రాజమౌళి, సుకుమార్‌లు ఎక్కువగా బియర్డ్‌లోనే కనిపిస్తారు. బాలీవుడ్‌లో రణబీర్ కపూర్, రణ్‌వీర్ సింగ్, షారూఖ్, అమీర్, హృతిక్, అక్షయ్, మాధవన్‌లు ఇటీవల గడ్డాలతో సరికొత్తగా కనిపించారు. తాజాగా 'ఆస్కార్' అవార్డుల ప్రదానోత్సవంలో కూడా హాలీవుడ్ నటులుగెడ్డాలతో కనిపించారు.

-సెంట్రల్ డెస్క్



పార్టీలకు అతీతంగా గడ్డానికి జై

ప్రధాని మోదీని గడ్డం లేకుండా ఊహించలేం! గల్లీ నుంచి ఢిల్లీ వరకూ నేతలు ఇప్పుడు మోదీ బియర్డ్ స్టైల్‌ను ఫాలో అవుతున్నారు. బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా, ఎంపీలు అనురాగ్ ఠాకూర్, గిరిరాజ్ సింగ్, బీజేపీ నేత సుశీల్ కుమార్ మోదీ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి గడ్డంతోనే కనిపిస్తారు. అటు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని కూడా గడ్డంలో చూడటానికి చాలామంది ఇష్టపడతారు. టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి కూడా గడ్డంతో కనిపిస్తున్నారు. స్టైల్‌కి స్టైల్‌తోబాటు.. మేధావులుగా కనిపిస్తామన్న ఆశతో..పార్టీలకు అతీతంగా ఖద్దరు చొక్కాలు గడ్డానికి జై అంటున్నాయి.



పాక్‌లో స్టైలిష్ గడ్డాలపై నిషేధం

పాకిస్తాన్‌లో స్టైలిష్ బియర్డ్ ట్రెండ్‌పై సంప్రదాయవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్టయిల్ పేరుతో మతాచారాలను ఉల్లంఘిస్తే సహించమని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈశాన్య పాకిస్తాన్‌లోని ఖైబర్-పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో క్షురకుల సంఘం.. ఫ్రెంచ్, ఇంగ్లిష్ బియర్డ్‌లపై నిషేధం విధించింది. ఖైబర్ పరిధిలో ఉన్న దాదాపు 2 లక్షల మంది క్షురకులు..తమ సెలూన్లలో స్టైలిష్ గడ్డాలు, హెయిర్ కట్‌లు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. 'మేం ఇస్లాం బోధనలను అనుసరిస్తాం. ఎవరికైనా ఫ్రెంచ్, ఇంగ్లిష్ స్టైల్స్ కావాలంటే మా సెలూన్లకు రావక్కర్లేదు' అని ఖైబర్-పఖ్తుంఖ్వా సులేమానీ క్షురకుల సంఘం పేర్కొంది.

బిట్.. బిట్‌కీ దోపిడీ

ఐస్‌ల్యాండ్‌లో 600 'బిట్‌కాయిన్ మైనింగ్' కంప్యూటర్లు చోరీ

మైనర్లను ఆకర్షిస్తున్న తక్కువ విద్యుత్ చార్జీ దేశాలు

క్రిప్టో మైనింగ్‌కు వెనుజులా అనుకూలం

దక్షిణ కొరియాలో ఎక్కువ ఖర్చు

వెల్లడించిన 'ఎలైట్ ఫిక్చర్స్'



ఐస్‌ల్యాండ్‌లో బిట్‌కాయిన్, ఇతర క్రిప్టో కరెన్సీ మైనింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన కంప్యూటర్లు చోరీ కావడం సంచలనం సృష్టించింది. డేటా సెంటర్ల నుంచి 600 సర్వర్లు, 600 గ్రాఫిక్ కార్డులు, 100 ప్రాసెసర్లు, 100 పవర్ సప్లైలు, 100 మదర్ బోర్డులతోబాటు 100 సెట్ల కంప్యూటర్ మెమొరీని దోచేయడం సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి ఓ సెక్యూరిటీ గార్డుసహా 11మందిని ఐస్‌ల్యాండ్‌పోలీసులు అరెస్టు చేశారు. అయితే చోరీ అయిన ఒక్క కంప్యూటర్ కూడా ఇంతవరకూ దొరకలేదు. ఆ కంప్యూటర్ల విలువ 2 మిలియన్ డాలర్లపైనే అని పోలీసులు చెబుతున్నారు. బిట్‌కాయిన్ మైనింగ్‌కు విపరీతంగా విద్యుత్ ఉపయోగించాల్సి ఉంటుంది. దీంతో బిట్‌కాయిన్ ట్రేడర్లు చవకగా నాణ్యమైన విద్యుత్ దొరికే ఐస్‌ల్యాండ్‌ను ఎంచుకుంటున్నారు.

బిట్‌కాయిన్ మైనింగ్ ఏ దేశాల్లో చవక?

బిట్‌కాయిన్ తరహాలో ప్రపంచంలో 2 వేలకుపైగా క్రిప్టో కరెన్సీలు ఉన్నాయి. దాదాపు ప్రతి వారం ఒక డిజిటల్ కరెన్సీ పుట్టుకొస్తోంది. అయితే కంప్యూటర్ నెట్‌వర్క్‌లతో క్రిప్టో మైనింగ్‌కు విపరీతంగా విద్యుత్తు ఖర్చు అవుతుంది. మరి బిట్‌కాయిన్ మైనింగ్‌కు అనుకూల దేశాలు ఏమిటి అన్న అంశాన్ని 'ఎలైట్ ఫిక్చర్స్' అనే సంస్థ విశ్లేషించింది. బిట్ కాయిన్‌వంటి క్రిప్టో కరెన్సీల మైనింగ్‌కు వెనుజులా అత్యంత చవకైన దేశమని ప్రకటించింది. కేవలం 530 డాలర్లతో వెనుజులాలో ఒక బిట్ కాయిన్ టోకెన్ సృష్టించవచ్చని పేర్కొంది. జాబితాలో రెండో స్థానంలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోలో ఒక్క బిట్ కాయిన్ మైనింగ్‌కు 1190 డాలర్లు.. మూడో స్థానంలో ఉన్న ఉజ్బెకిస్తాన్‌లో 1790డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని వెల్లడించింది.

ఏ దేశాల్లో ఖరీదు?

బిట్‌కాయిన్ వంటి డిజిటల్ కరెన్సీలకు దక్షిణ కొరియా అతిపెద్ద మార్కెట్‌గా మారింది. కానీ ఇక్కడ క్రిప్టో కరెన్సీ మైనింగ్ చాలా ఖరీదైన వ్యవహారం. ఇక్కడ సింగిల్ బిట్ టోకెన్ సృష్టికి ఏకంగా 26,170 డాలర్లు ఖర్చు అవుతుంది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో నువేయ్ ద్వీప దేశంలో ఒక్కో బిట్ కాయిన్ మైనింగ్‌కు 17,566 డాలర్లు, జాబితాలో మూడో స్థానంలో నిలిచిన బెహ్రాయిన్ 16,773 డాలర్లు ధారపోయాలని వెల్లడించింది.

మైనింగ్ అంటే?

బిట్‌కాయిన్ డిజిటల్ కరెన్సీ! ఈ సాఫ్ట్‌వేర్ ప్రపంచమంతా బిట్స్, బైట్స్‌తోనే నిండి ఉంటుంది. అందుకే ఇంటర్నెట్‌లో మాత్రమే చెల్లుబాటు అయ్యే కరెన్సీ కనుక (1 బైట్=8 బిట్లు) ఈ కరెన్సీకి బిట్ కాయిన్ అని పేరు పెట్టారు. శక్తిమంతమైన సర్వర్లు, నెట్‌వర్క్‌లను ఉపయోగించి ఆన్‌లైన్‌లో బిట్‌కాయిన్‌ను సృష్టిస్తారు. ఇలా సృష్టించడాన్ని 'మైనింగ్'గా, సృష్టించేవారిని 'మైనర్స్'గా పిలుస్తారు.



వేస్ట్ ప్లాస్టిక్‌తో బెస్ట్ రోడ్లు

ఒక్కసారి ఊహించండి.. మీరు చెత్తబుట్టలో పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు.. తళతళ మెరిసే తారు రోడ్డుగా మారితే ఎలా ఉంటుంది? ఉపయోగించుకునే ఆలోచన ఉండాలేగానీ ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు అంటున్నారు స్కాట్లాండ్‌కు చెందిన టోబి మెక్ కార్ధీ! 'మాక్ రిబర్' పేరుతో ఆయన మొదలుపెట్టిన స్టార్టప్.. యూకేలో ప్లాస్టిక్ రోడ్లను వేస్తోంది. ఏళ్లకు ఏళ్ల రోడ్లు చెక్కుచెదరకుండా ఉండటంతోబాటు.. ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి భూమిని కాపాడుకోవచ్చని చాటుతోంది.

రెండు ప్రపంచ సవాళ్లకు పరిష్కారం

ప్రపంచం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య చెత్త రోడ్లు! మన దేశంలో వేసవిలో వేసిన రోడ్లు వర్షాకాలానికి కొట్టుకుపోతాయి. తారు రోడ్డు వేస్తే కనీసం ఎనిమిదేళ్లు నిక్కచ్చిగా నిలవాలన్న నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రపంచం ఎదుర్కొంటున్న మరో అతిపెద్ద సవాల్! 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువగా ఉంటాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దృఢమైన, నాణ్యమైన రోడ్ల నిర్మాణంతోబాటు.. ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థంగా వినియోగించుకోవడానికి తన ప్లాస్టిక్ రోడ్ల ఫార్ములా దోహదం చేస్తుందని స్కాటిష్ ఇంజనీర్ ధీమాగా చెబుతున్నారు.

యూకేలో అబ్బురపరుస్తున్న ప్లాస్టిక్ రోడ్లు

సాధారణంగా రోడ్డు నిర్మాణంలో 90% రాళ్లు, సున్నపురాయి, ఇసుకతోబాటు 10% తారు వాడతారు. అయితే తారును ప్లాస్టిక్ గుళికలతో భర్తీ చేయవచ్చు. ఇళ్లలోని ప్లాస్టిక్ వ్యర్థాలతోబాటు పారిశ్రామిక వ్యర్థాలతో కూడా ఈ గుళికలను తయారు చేయవచ్చంటున్నారు టోబి మెక్ కార్ధీ! ఖర్చుతక్కువ, నాణ్యత ఎక్కువ మాత్రమే కాదు.. ప్లాస్టిక్ నుంచి భూమిని కాపాడే గొప్ప మార్గంగా భావిస్తూ.. యూకేలోని స్థానిక సంస్థలు రీసైకిల్డ్ ప్లాస్టిక్‌తో రోడ్ల నిర్మాణంపై దృష్టి సారిస్తున్నాయి.

-సెంట్రల్ డెస్క్






తిన్నవాళ్లకు తిన్నంత..!

క్యాషియర్ ఉండడు..బిల్లు ఉండదు.. కేరళలో పేదల ఆకలి తీరుస్తున్న వినూత్న హోటల్

కేరళలోని అలప్పుఝా జిల్లాలో కొత్తగా ఓ హోటల్ ప్రారంభమైంది. అక్కడ తిన్నవాళ్లకు తిన్నంత! హాయిగా వచ్చి..భేషుగ్గా తిని..కిళ్లీ వేసుకుని.. దర్జాగా వెళ్లిపోవచ్చు. ఎవ్వరూ బిల్లు అడగరు. ఈ హోటల్ ప్రజలకు అంకితం అన్నమాట! అందుకే దీనికి 'జనకీయ భక్షణశాల' (పీపుల్స్ రెస్టారెంట్) అని పేరు పెట్టారు. 'ఎంత తింటారో తినండి..ఇవ్వగలిగినంత ఇవ్వండి' అన్నది ఈ రెస్టారెంట్ నినాదం! ఈ హోటల్లో క్యాషియర్ ఉండడు. తిన్నదానికి బిల్లు వేయరు. కౌంటర్ దగ్గర ఒక బాక్స్ ఉంటుంది. ఇవ్వాలనిపిస్తే అందులో డబ్బులు వేయవచ్చు! ఒకవేళ రూపాయి కూడా ఇవ్వకపోయినా ఎవ్వరూ ప్రశ్నించరు! స్థానిక ప్రజలు ప్రత్యేకమైన రోజుల్లో స్వచ్ఛందంగా ఇచ్చే విరాళాలతో ఈ హోటల్ నడుస్తోంది. ఇలా ఇప్పటికే రూ.22 లక్షల విరాళాలు లభించాయి. ఫ్రీ భోజనం అని చీప్‌గా చూడకండి! శుభ్రత, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడరు! స్టార్ హోటళ్లను తలదన్నే రీతిలో ఆధునిక స్టీమ్ కిచెన్, వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఎలివేటర్, రోజుకు 2 వేలమంది తిన్నా సరిపడా సౌకర్యాలు ఈ రెండంతస్తుల హోటల్‌లో ఉన్నాయి. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలన్న లక్ష్యంతో కేరళ ప్రభుత్వం 'స్నేహ జలకం' స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ క్యాంటీన్ ప్రారంభించింది.



కేరళ సీపీఐ మహాసభల పోస్టర్‌లో..

ప్రియా ప్రకాశ్ కన్నుకొట్టే చిత్రం

ప్రియా ప్రకాశ్ వారియర్.. ఒరు ఆధార్ లవ్ చిత్రంతో తెరంగేట్రం చేసిన నటి.. ఆ సినిమాలో కన్నుకొడుతూ హావభావాలు వ్యక్తీకరించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ప్రముఖ నటులు ఆ చిత్ర ట్రయలర్‌లో ఆమె నటనకు ఫిదా అయ్యారు. ఇప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ ఏకంగా ఆమె కన్నుకొట్టే చిత్రాన్ని ఆ పార్టీ మహాసభల పోస్టర్‌లో చేర్చింది. ఈ నెల 1న కేరళలో ప్రారంభమై ఆదివారం ముగియనున్న మహాసభల సందర్భంగా ఈ పోస్టర్లను విడుదల చేసింది. 'ఒరు ఆధార్ లవ్ చిత్రం వివాదాలతో ఇంకా విడుదల కాలేదు. ఆ చిత్రానికి మా సంఘీభావం తెలుపడానికే పోస్టర్‌లో ప్రియా ఫొటోను చేర్చాం' అని కేరళ ఏఐఎస్ఎఫ్ సంయుక్త కార్యదర్శి జంషీర్ అన్నారు.



ఈ టెక్నాలజీతో ఫొటోలు సూపర్

మల్టీమీడియారంగంలో ఐఐటీ హైదరాబాద్ విద్యార్థి ఘనత

బ్యాంకాక్‌లో జరిగిన కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం

ఉదయాన్నే సూర్యోదయం అద్భుతంగా కనిపిస్తుంది. కానీ దానిని కెమెరాలో ఒడిసి పట్టాలంటే చాలా కష్టం. ఎందుకంటే ఆ సమయంలో కాంతి తక్కువగా ఉంటుంది. కొన్ని సార్లు కెమెరా ఎక్స్‌పోజర్ సరిగ్గా ఉండకపోవచ్చు. అలాంటి సమయాల్లో ఏం చేయాలి? దీనికి పరిష్కారం హైదరాబాద్‌లోని ఐఐటీలో చదువుతున్న సౌమ్య రావత్ కనుక్కొంది. ఇదే ఆమెను బ్యాంకాక్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మల్టీమీడియా మోడలింగ్‌లో పాల్గొనేలా చేసింది. మల్టీ మీడియా రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ సమావేశంలో పాల్గొన్న ఏకైక అండర్ గ్రాడ్యుయేట్ సౌమ్య కావటం విశేషం. ఆమెను 'ఆంధ్రజ్యోతి' పలకరించినప్పుడు కొన్ని అనుభవాలను పంచుకుంది. "ప్రపంచంలో ఉన్న అనేక మంది మల్టీమీడియా ప్రొఫెషనల్స్ వివిధ అంశాలపై ఈ సమావేశంలో తమ పరిశోధనాపత్రాలను సమర్పిస్తుంటారు. ఈ ఏడాది ఈ కాన్ఫరెన్స్‌లో 158 మంది తమ పరిశోధనపత్రాలు సమర్పించారు. వాటిలో 46 పత్రాలను వేదిక మీద నుంచి సమర్పించటానికి ఎంపిక చేశారు. అందులో నాది కూడా ఒకటి కావటం విశేషం." అని సౌమ్య వివరించారు. తన పరిశోధన గురించి వివరిస్తూ "మనం ఒక అందమైన దృశ్యం చూశాం. దానిని ఫొటో తీసాం. తీరా చూస్తే ఆ ఫొటోలో ఉన్న ఆకాశం రంగు పేలవంగా ఉంది. ఆ రంగును కలర్ కరెక్షన్ చేస్తే.. ఫొటోలోని మిగిలిన రంగులన్నీ తేలిపోతాయి. ఈ రెండింటికి సమతౌల్యం కుదుర్చటానికి చాలా కష్టపడాలి. దీనికి టెక్నాలజీ పరంగా ఏదైనా పరిష్కారం దొరుకుతుందా అని ప్రయత్నాలు ప్రారంభించా. నా సహవిద్యార్థి సిద్ధార్థతో కలిపి పరిష్కార మార్గాలు కనుగొనటానికి ప్రయత్నాలు మొదలుపెట్టాను. డేటా డ్రివెన్ మెథడ్ ద్వారా దీనికి ఒక పరిష్కారం కనుగొనగలిగాం." అని సౌమ్య వివరించారు. -స్పెషల్ డెస్క్



గ్రాడ్యుయేట్లలో పెరిగిన ఉద్యోగిత



- ప్రతి ఇద్దరిలో ఒకరు కొలువుకి అర్హులు
- తాజా సర్వేలో వెల్లడి

ఏటేటా బైటకి వస్తున్న గ్రాడ్యుయేట్లలో ఉద్యోగాలకు అర్హులు కొద్ది మంది మాత్రమేనన్నది ఇంతవరకూ మనం వింటున్న మాట. అయితే ఈ ఏడాది మాత్రం బైటికి వస్తున్న ప్రతి ఇద్దరు గ్రాడ్యుయేట్లలో ఒకరు ఉద్యోగానికి అర్హులని ఒక సర్వే తేల్చింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్, ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, హెచ్‌ఆర్ కన్సల్టెన్సీ సంస్థ వీబాక్స్ ఉమ్మడిగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం స్పష్టమైంది. ఫ్రెష్ గ్రాడ్యుయేట్లలో 52 శాతం మంది ఉద్యోగాలకు అర్హులని పేర్కొంది. అయిదు లక్షలకు మించి విద్యార్థులు, 120 వరకు కంపెనీలను సర్వే చేసి మరీ ఈ విషయాన్ని నిగ్గుదేల్చింది. ఐటిఐలకు తోడు మేనేజ్‌మెంట్, కామర్స్ కోర్సు చేసిన గ్రాడ్యుయేట్ల ఉద్యోగిత విషయంలో మాత్రం నెగెటివ్ ధోరణి వ్యక్తమవుతోంది. ఈ పరిణామం మూడు విధాలుగా ప్రభావం కనబరుస్తుంది. గ్రాడ్యుయేట్లలో పోటీతత్వం పెరుగుతుంది. జాబ్ మార్కెట్‌పై చర్చ పదునుదేలుతుంది. పరిశ్రమలకు 'రెడీ టు వర్క్ ఫోర్స్' లభ్యమవుతుంది. ఢిల్లీ గ్రాడ్యుయేట్లు 75 శాతం ఎంప్లాయిబిలిటీతో అగ్రస్థానంలో ఉన్నారు. పట్టణాలను పరిగణనలోకి తీసుకుంటే బెంగుళూరు, చెన్నై, ఇండోర్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ప్రస్తుతం ఉన్న జాబ్స్‌పై ఆటోమేషన్ పది నుంచి నలభై శాతం మేర ప్రభావం చూపుతోంది. అలాగే ఫ్రెష్ నుంచి అయిదేళ్ళ వరకు అనుభవం ఉన్న గ్రాడ్యుయేట్లకు డిమాండ్ ఉంది. వారిలో ఉద్యోగిత పెరిగిన పక్షంలో ఉత్పాదకతపై సానుకూల ప్రభావం చూపుతుందని సర్వే విశదీకరించింది.

గవర్నమెంట్ జాబ్స్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్

ఖాళీలు 201

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్)- వివిధ రిఫైనరీ యూనిట్లలో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ 181, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్ 10, జూనియర్ మెటీరియల్స్ అసిస్టెంట్ 9, జూనియర్ నర్సింగ్ అసిస్టెంట్ 1
- అర్హత: ఐటిఐ/ ఇంజనీరింగ్ డిప్లొమా/ బీఎస్సీ - నర్సింగ్/ డిప్లొమా (నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, స్కిల్/ ప్రొఫిషియెన్సీ / ఫిజికల్ టెస్ట్ ద్వారా
- రాత పరీక్ష: మార్చి 25న
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 10
- వెబ్‌సైట్: www.iocl.com

ఎయిమ్స్ రిషికేష్

ఖాళీలు 1349

రిషికేష్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

నర్సింగ్ ఆఫీసర్(గ్రేడ్ 2)

- ఖాళీలు: 1126
- అర్హత: బీఎస్సీ (ఆనర్స్ నర్సింగ్/ నర్సింగ్)/ బీఎస్సీ - నర్సింగ్ (పోస్ట్ సర్టిఫికెట్/ పోస్ట్ బేసిక్)/ డిప్లొమా(జనరల్ నర్సింగ్ మిడ్ వైఫరీ) ఉత్తీర్ణత.
- వయసు: 21 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 12

టీచింగ్ పోస్టులు

- ఖాళీలు: 223
- పోస్టుల వివరాలు: అసిస్టెంట్ ప్రొఫెసర్ 81, అడిషనల్ ప్రొఫెసర్ 36, అసోసియేట్ ప్రొఫెసర్ 75, ప్రొఫెసర్ 31
- అర్హత: ఎంబీబీఎస్/ బీడీఎస్ ఉత్తీర్ణతతోపాటు ఎండీ/ ఎంఎస్/ ఎండీఎస్/ ఎంసీహెచ్ పూర్తిచేసి ఉండాలి. లేదా సంబంధిత విభాగంలో పీజీ/ డాక్టొరేట్ ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: మార్చి 17
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: www.aiimsrishikesh.edu.in

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్

ఖాళీలు 1223

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) - ఢిల్లీ పోలీస్, కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్) కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకోసం ప్రకటన విడుదల చేసింది. సీఐఎస్ఎఫ్‌లోని అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఖాళీలకు సంబంధించిన ప్రకటన విడుదల కావాల్సి ఉంది.

- 'ఢిల్లీ పోలీస్'కు కేటాయించిన ఎస్సై పోస్టులు: 150 (పురుషులకు 97, మహిళలకు 53)
- 'సీఏపీఎఫ్'కు కేటాయించిన పోస్టులు: 1073 (పురుషులకు 1035, మహిళలకు 38)
- 'ఫోర్స్'లవారీ ఖాళీలు: సీఆర్‌పీఎఫ్ 274, బీఎస్ఎఫ్ 508 (మహిళలకు 25), ఐటీబీపీ 85 (మహిళలకు 13), ఎస్ఎస్‌బీ 206
- అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. లైట్ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.
- వయసు: ఆగస్టు 1 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్ (పేపర్ 1 & పేపర్ 2), ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ) / ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్ (పీఈటీ), మెడికల్ టెస్ట్ ద్వారా
- రాత పరీక్ష తేదీలు: జూన్ 4 నుంచి 10 వరకు పేపర్ 1, డిసెంబరు 1న పేపర్ 2 పరీక్షలు జరుగుతాయి.
- దరఖాస్తు ఫీజు: రూ.100(ఎస్సీ/ఎస్టీ/ఎక్స్ సర్వీస్‌మెన్/ మహిళలకు మినహాయింపు వర్తిస్తుంది)
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 2
- వెబ్‌సైట్: www.ssc.nic.in

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

ఖాళీలు 195

కపుర్తలాలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సీఎఫ్)- అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 55, వెల్డర్ 50, మెషినిస్ట్ 17, పెయింటర్ 9, కార్పెంటర్ 16, మెకానిక్ (మోటార్ వెహికిల్) 6, ఎలక్ట్రీషియన్ 28, ఎలక్ట్రానిక్ మెకానిక్ 4, ఏసి & ఫ్రిజ్ మెకానిక్ 10
- అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఎన్‌సీవీటీ వారి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ పొంది ఉండాలి.
- వయసు: 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 19
- వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

బిహెచ్ఇఎల్‌లో అప్రెంటీస్‌లు

ఖాళీలు 918

తిరుచిరాపల్లిలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్)- అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 330, వెల్డర్ 240, టర్నర్ 25, మెషినిస్ట్ 35, ఎలక్ట్రీషియన్ 75, వైర్‌మెన్ 20, ఎలక్ట్రానిక్ మెకానిక్ 15, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 20, ఏసీ & రిఫ్రిజిరేషన్ 20, డీజిల్ మెకానిక్ 15, డ్రాఫ్ట్స్‌మన్(మెకానికల్) 15, షీట్ మెటల్ వర్కర్ 15, ప్రోగ్రామ్ & సిస్టం అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ 50, ఫోర్జర్ అండ్ హీట్ ట్రీటర్ 10, కార్పెంటర్ 15, ప్లంబర్ 15, ఎంఎల్‌టి పాథాలజీ 3
- అర్హత: ట్రేడ్‌ను అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఎన్‌సీవీటీ వారి ఐటిఐ సర్టిఫికెట్ ఉండాలి. నిర్దేశించిన మేర అనుభవం తప్పనిసరి.
- వయసు: ఏప్రిల్ 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 20
- వెబ్‌సైట్: www.bheltry.co.in

ఐజీసీఏఆర్‌లో అప్రెంటీస్‌లు

ఖాళీలు 300

కల్పక్కంలోని ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ ఆటమిక్ రీసెర్చ్ (ఐజీసీఏఆర్) - అప్రెంటీస్‌షిప్ ప్రోగ్రామ్‌నకు దరఖాస్తులు కోరుతోంది.

- ట్రేడ్స్: ఫిట్టర్/ టర్నర్/ మెషినిస్ట్/ ఎలక్ట్రీషియన్/ వెల్డర్ (జి & ఇ)/ ఎలక్ట్రానిక్ మెకానిక్/ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్/ డ్రాఫ్ట్స్‌మన్ (మెకానికల్)/ మెకానిక్ ఆర్& ఏసీ/ కార్పెంటర్/ ప్రోగ్రామింగ్ అండ్ సిస్టం అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్/ గార్డెనర్/ హార్టికల్చర్ అసిస్టెంట్.
- అర్హత: సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ ఉత్తీర్ణత
- వయసు: 14 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా
- ఇంటర్వ్యూలు: మార్చి 13 నుంచి 15 వరకు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 15
- వెబ్‌సైట్: www.igcar.gov.in

కొత్త జాబ్

ఇవి పాటిస్తే బెస్ట్

కొత్తగా ఉద్యోగం వచ్చింది. ఎంతో ఆనందం, అంతకుమించి ఉద్విగ్నత. 'ఫిదా' పాటలో పేర్కొన్నట్టు కుదురుగా కూర్చోనివ్వటం లేదు అన్నట్టు ఉంటుంది పరిస్థితి. 'ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్' అన్నట్టు చేరిన మొదట్లోనే మంచి మార్కులు కొట్టేయాలి. మీ విషయంలో సానుకూల దృక్పథం ఏర్పడాలి. అయితే అదే పరిస్థితి అక్కడున్నంత కాలం కొనసాగాలంటే కొన్నింటిని మీరు తప్పక పాటించాలి.

- ***అందరితో కలవాలి:*** ఉద్యోగంలోకి చేరిన రోజునుంచి ఒకటే లక్ష్యం కావాలి. అందరితో కలిసిపోవాలి. అక్కడి పని సంస్కృతికి అలవాటుపడాలి. సూక్ష్మ స్థాయిలో ఏవైనా తేడాలు ఉంటే తెలుసుకుని సరిదిద్దుకోవాలి. కంపెనీ విధానాలు, రాయని నిబంధనలు, మర్యాదలు, వివిధ విషయాలకు సంబంధించి అందరూ ఉపయోగించే భాష, క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొనే విధానం తదితరాలన్నింటినీ తెలుసుకోవాలి. అక్కడ అంతా కొత్తగా అనిపిస్తే చెప్పినట్టు చేయడమే ఉత్తమం. మీకు ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుని రాసుకోవాలి. అందుకు అనుగుణంగా ప్రవర్తించాలి.
- కొత్త సంస్థలో క్యాంటిన్, కాఫీ లభించే ప్రదేశం, ప్రింటౌట్లు ఎక్కడ తీసుకోవచ్చు, సిస్టమ్ రిపేరు వంటి విషయాలను తొలి రోజుల్లోనే తెలుసుకోవాలి. కొత్త ప్రదేశంలో ఆఫీసు పద్ధతులన్నీ భిన్నంగా ఉండొచ్చు. మీరు ఆ తానులో ముక్కలా కలిసి పోయేలా ఉండాలి. భిన్నత్వం చూపాల్సిన అవసరం లేదు. మీ అభిప్రాయాలనూ వెంటనే వ్యక్తం చేయాల్సిన పనికూడా లేదు.
- ***నమ్మకాన్ని పెంచుకోవాలి:*** మొదట్లో మీ బాస్ నేతృత్వంలోనే పనిచేయాల్సి ఉంటుంది. మీ నియామకానికి ఆ వ్యక్తే కారణం కావచ్చు. ప్రతిరోజూ బాస్ ఆదేశాల మేరకు పని చేయడమే మేలు. తనతో మాట్లాడి, సలహాలు తీసుకోండి. అప్‌డేట్ అవ్వండి. బాస్ విశ్వాసం పొందే పని మొదట చేయాలి.
- ***పోల్చుకోవడాలు వద్దు:*** కొత్త కార్యాలయం సరికొత్తదనానికి నాంది. పాత ఆఫీసులో అనుభవం లేదంటే ఖేదాన్ని మోయాల్సిన పని లేదు. అలాగే వాటిని కొత్త వాటితో పోల్చుకోవాల్సిన పని లేదు. ఇప్పుడు మీరు కొత్త పథంలోకి వచ్చారు. ఆ మార్గంలో ప్రయాణించడానికి సిద్ధమైతే చాలు.
- ***ఎల్లకాలం కొత్తకాదు:*** కొత్త అన్నది కలకాలం ఉండదు. ఆ హనీమూన్ రోజులు త్వరలోనే ఆవిరి అవుతాయి. కొత్త అన్న టాగ్ వదలగానే మీ పని పర్యవేక్షణ పరిధిలోకి వెళుతుంది. అప్పట్నించి బాధ్యతలనూ తలకెత్తుకోవాల్సి ఉంటుంది. పనితీరు ద్వారా ఆఫీసులో పేరు సంపాదించుకున్న ఉద్యోగులు ఉన్నారో తెలుసుకుని అనుసరించడానికి ప్రయత్నించండి. ఇది ఎప్పటికీ తప్పు కాదు. ఎదుగుదలకు సంబంధించి ఒక చార్ట్ రూపొందించుకోండి.

వివిధ టాస్కులు ఎలా చేయాలో తెలుసుకున్న తరవాత ఒక వారాంతంలో పనితీరును సమీక్షించుకోండి. మీకుగా మీరే నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోండి. పని చేసే క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలకు ఏ మేరకు చేరువ అయ్యారు అన్నది చెక్ చేసుకోండి. సీనియర్ పొజిషన్ లేదంటే ట్రైనీగా చేరినా సరే, తక్కువ మాట్లాడండి, ఎక్కువ పని చేయండి. పరిశీలన, వినడం, పనిలో లీనం కావడం అన్నది మీ మంత్ర కావాలి. స్వతసిద్ధ అనుకోవద్దు. త్వరితగతిన నేర్చుకునేందుకు ముందు వినండి. ఆ సమయంలో మీరు మాట్లాడటం మొదలుపెడితే, చెప్పే వ్యక్తి ఆగిపోవచ్చు. మీరు ఎక్కడ సేవలు బలంగా అందించగలరో అక్కడే మాట్లాడాలి. నిశ్శబ్దంగా ఉండటం ఒంటరితనానికి సంకేతం కాదు. మీ చుట్టూ ఉన్న సహోద్యోగులను పరిచయం చేసుకోండి. కొత్త స్నేహాలను చిగురింపచేసుకోండి. టీమ్ పరిధి ఆవలవైపు దృష్టిసారించండి. ఆఫీసు నిర్వహించే వివిధ కార్యక్రమాలు, కార్యకలాపాల్లోనూ పాలుపంచుకోండి. అంతిమంగా కొత్త జాబ్‌లో సక్సెస్ మీ లక్ష్యంగా పెట్టుకోండి.



ప్రైవేట్ జాబ్స్

బాక్స్‌టర్

- ఉద్యోగం: జావా డెవలపర్
- అర్హత: ఎమ్మెస్సీ/ఎంసిఏ/బిఇ
- అనుభవం: 3 - 6 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: http://jobs.baxter.com/ShowJob/Id/153795/Java%20Developer

గెస్ట్ హౌజర్

- ఉద్యోగం: పెయిడ్ సోషల్ మీడియా స్పెషలిస్ట్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: కనీసం రెండు సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://www.guesthouser.com/jobs /paid-social-media-specialist

టెరాడేటా

- ఉద్యోగం: టెస్ట్ ఇంజనీర్
- అర్హత: బిటెక్, ఎంసీఏ
- అనుభవం: మూడు సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్:https://careers.teradata.com/index.gp?method=cappportal.showJob&layoutid=2092&inp1541=&inp1375=176512&opportunityid=176512

ఇన్ఫోసిస్

- ఉద్యోగం: ఆటోమేషన్ టెస్టర్
- అర్హత: బిఇ / బిటెక్ / ఎంసిఏ / ఎమ్మెస్సీ
- అనుభవం: 2 - 5 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://careers.infosys.com/CareerSite/aspx/JobsToWeb/JobDescriptionDetail.aspx?Postingguid=0017A4773C0E1ED887C1AEBC76AE7422&LoginType=IL

వెబ్‌దురా టెక్నాలజీస్

- ఉద్యోగం: గ్రాఫిక్ డిజైనర్
- అర్హత: ఏదైనా డిగ్రీ/డిప్లొమా
- అనుభవం: 1 - 2 సంవత్సరాలు
- వెబ్‌సైట్: http://www.webduratech.com/career-openings/graphic-designer/

దిక్సూచి

భారత్ - ఇరాన్ చారిత్రక అనుబంధం

భారత ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమాసియా, గల్ఫ్ ప్రాంతంలోని నాలుగు దేశాల్లో పర్యటన తరవాత ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీకి భారత్ వచ్చారు. 2003లో అప్పటి ఇరాన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖతామి భారత్‌ను సందర్శించారు. ఆ తరవాత పదిహేనేళ్లకు ఇరాన్ అధ్యక్షుడు భారత్‌కు వచ్చారు. హసన్ రౌహానీ 2013 ఆగస్టులో ఇరాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.



ఇరాన్, భారత్‌కు ప్రధాన ఇంధన వనరు. 2017 - 18లో ఇరాన్ విదేశీ వాణిజ్య విలువ 12.89 బిలియన్ డాలర్లు. ఇందులో భారత్ క్రూడాయిల్‌తో కలిపి 10.5 బిలియన్ డాలర్ల విలువ గల వస్తువులను దిగుమతి చేసుకుంటుండగా 2.4 బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేస్తోంది.

షియాలు ఎక్కువ

షియాలు ఎక్కువగా ఉన్న ఇరాన్‌కి గల్ఫ్‌లోని సౌదీ అరేబియా, యుఎఈ, బహ్రెయిన్, కువైట్, ఇజ్రాయెల్‌తో భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఇటీవల భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమాసియా, గల్ఫ్ దేశాల్లో పర్యటిచారు. ఈ నేపథ్యంలో రౌహానీ భారత పర్యటన అందరినీ ఆకర్షించింది.

కీలకం ఎందుకంటే ?

ఇరాన్ పి 5 + 1 దేశాలతో 2015లో కుదుర్చుకొన్న పౌర అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలగుతున్నట్లు ప్రకటించడంతో రౌహానీ పర్యటన ఇరాన్‌కి కీలకంగా మారింది (ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకొన్న దేశాలు - అమెరికా, యు.కె, రష్యా, ఫ్రాన్స్, చైనా, జర్మనీ). అమెరికా ప్రకటన భారత్‌ను కలవరపెట్టింది. ఎందుకంటే మధ్య ఆసియా, ఆఫ్ఘనిస్తాన్ చేరడానికి పాకిస్థాన్‌కు ప్రత్యామ్నాయ మార్గంగా భారత్, ఇరాన్‌లోని చాబహార్ పోర్టుని అభివృద్ధి చేస్తోంది. ఇటీవల భారత్, గోధుమలతో కూడిన కన్‌సైన్‌మెంట్‌ని ఈ మార్గం ద్వారా మొదటిసారిగా ఆఫ్ఘనిస్థాన్‌కు పంపింది. 2016 మేలో ఇండియా, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య కుదిరిన త్రైపాక్షిక ఒప్పందానికి అనుగుణంగా భారత్ ఈ రవాణా చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి స్థాపన బాధ్యతను భారత్‌కి అప్పగించారు.

పర్షియా ప్రభావం

- భారత్‌కు ఇరాన్‌తో చారిత్రక అనుబంధం ఉంది. రాజకీయ సంబంధాలకు మించిన సామాజిక, సాంస్కృతిక బంధాలు పెనవేసుకొని ఉన్నాయి. వేషభాషల్లోకానీ ఆహార వ్యవహారాల్లోకానీ భారత జీవనంలో పర్షియా ప్రభావం గుర్తించలేనంతగా మిళితమైంది. తాజ్‌మహల్ మొదలుకొని కుతుబ్‌షాహీ సమాధుల వరకు అనేక నిర్మాణాలు భారత్ పర్షియన్ వాస్తు కళా సమ్మేళనానికి చారిత్రక సాక్ష్యాలుగా నిలుస్తాయి. రౌహానీ తన పర్యటనను హైదరాబాద్ నుంచి ప్రారంభించారు. కౌన్సిలేట్ జనరల్ ఆఫ్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉంది. ఈ కార్యాలయం ఉన్న వీధికి మాజీ ఇరాన్ అధినేత అయతొల్లి కొమీని పేరు మీద ఇమామ్ కొమినీ రోడ్ అని నామకరణం చేశారు.
- రౌహానీ పర్యటనలో భారత్ - ఇరాన్ ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా వ్యాపారం, ఇంధనం, భద్రతా రంగాల్లో సహకారం పెంచుకోవాలని, ఉగ్రవాదం, తీవ్రవాదం వంటి అంశాలపై ఉమ్మడిగా పోరాడాలని అంగీకారానికి వచ్చాయి. ఈ సందర్భంగా సంబంధాల బలోపేతం కోసం తొమ్మిది ఒప్పందాలను కుదుర్చుకొన్నాయి.

డాక్టర్ పి.వి. లక్ష్మయ్య
(డాక్టర్ లక్ష్మయ్య
ఐఎఎస్ స్టడీ సర్కిల్)



అనుసంధానత - షాహిద్ బెహెష్తి పోర్టు లీజు

- ఇరాక్ ఆగ్నేయ ప్రాంత చాబహార్‌లోని షాహిద్ బెహెష్తి పోర్టులోని కొంత భాగాన్ని 18 నెలలపాటు భారత్‌కు లీజుకు ఇవ్వడానికి ఇరాన్ అంగీకరించింది. ఈ విషయమై ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ కంపెనీ, ఇరాన్‌లోని పోర్ట్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ మధ్య ఒప్పందం కుదిరింది.
- భారత్ చాబహార్ - జహేదాన్ రైల్వే లైన్ నిర్మాణానికి సన్నద్ధత తెలిపింది. దీని ద్వారా ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు వరకు వస్తువులను రవాణా చేయవచ్చు.
- ఇరాన్, చాబహార్ స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతంలో భారత్ నుంచి ప్రైవేటు, ప్రభుత్వ పెట్టుబడులను ఆశిస్తోంది.
- భారత్, ఇరాన్ తూర్పు తీరంలోని చాబహార్ పోర్ట్‌ని అభివృద్ధి పరచి పాకిస్థాన్ రవాణా మార్గానికి ప్రత్యామ్నాయంగా ఈ పోర్టు నుంచి మధ్య ఆసియా, ఆఫ్ఘనిస్థాన్‌కి తన మార్కెట్‌ని విస్తరించాలని నిర్ణయించింది.
- చాబహార్ పోర్టుకి 72 కిమీ దూరంలో ఉన్న గ్వాదార్ పోర్ట్ (పాకిస్థాన్)ని చైనా అభివృద్ధి చేస్తోంది. దీని కోసం ఇప్పటిదాకా చైనా ఒక బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. చైనా వన్ బెల్ట్ - వన్ రోడ్ ప్రాజెక్టులో భాగంగా పాకిస్థాన్‌లోని గ్వాదార్‌ని, జింగ్ ప్రావిన్స్‌లోని కాష్గర్‌ని కలుపుతూ 3,000 కిమీ ఆర్థిక నడవని నిర్మించేందుకు మరో 46 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించింది.

ఆంధ్రజ్యోతి

15

స్పోర్ట్స్

నిజామాబాద్ • బుధవారం 7 మార్చి 2018

న్యూజిలాండ్ x ఇంగ్లండ్

నాలుగో వన్డే
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్ 1
తెల్లవారుజాము 03.30 నుంచి

అంతా కలగా ఉంది

'నేను అస్సలు ఊహించలేదు. సీనియర్ ప్రపంచకప్‌లో ఒకేసారి రెండు స్వర్ణాలు గెలవడం కలగా ఉంది. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తూ భవిష్యత్‌లోనూ మరిన్ని పతకాలు సాధించేందుకు సిద్ధంగా ఉన్నా' - మను భాకర్


మను భాకర్ - ఓం ప్రకాశ్

మను మరో చరిత్ర

• ప్రపంచకప్‌లో వరుసగా రెండో స్వర్ణం • ఓం ప్రకాశ్ జతగా మిక్స్‌డ్ ఈవెంట్‌లో పసిడి కైవసం

న్యూఢిల్లీ: భారత టీనేజ్ సంచలనం మను భాకర్ మరోసారి అదరగొట్టింది. 16 ఏళ్ల ఈ హర్యానా షూటర్.. మెక్సికోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో వరుసగా రెండో స్వర్ణం కొల్లగొట్టి మరో చరిత్ర సృష్టించింది. సోమవారం మహిళల 10 మీటర్ల వ్యక్తిగత ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో పసిడి పతకం నెగ్గి రికార్డు సృష్టించిన మను.. మంగళవారం జరిగిన ఇదే ఈవెంట్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత షూటర్ ఓం ప్రకాశ్ మిథర్వాల్‌తో కలిసి బంగారు పతకం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ క్వాలిఫికేషన్స్‌లో జర్మనీ జంట తర్వాత రెండో స్థానంలో నిలిచి ఫైనల్స్ చేరిన మను-ఓం ప్రకాశ్ జోడీ.. సిసలైన పోరులో సత్తాచాటింది. ఫైనల్స్‌లో మను ద్వయం 476.1 స్కోరు నమోదుచేసి విజేతగా నిలిచింది. 0.1 స్కోరుతో వెనకబడి జర్మనీ జంట క్రిస్టియన్-సాండ్రా రిట్జ్ రజతానికి పరిమితమవగా.. ఫ్రాన్స్‌కు చెందిన సెలిన్ గోబర్‌విల్లె-ఫ్లోరియాన్ జోడీ మూడోస్థానంతో కాంస్య పతకాన్ని దక్కించుకుంది. భారత్‌కే చెందిన మరో జంట మహిమా అగర్వాల్-షాజర్ రిజ్వీ 372.4 స్కోరుతో నాలుగోస్థానంలో నిలిచింది. ఇక ఇదేరోజు భారత్ ఖాతాలో మరో పతకం చేరింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మెహులి ఘోష్-దీపక్ కుమార్ జోడీ కాంస్య పతకం సాధించింది. చైనా జంటకు స్వర్ణం, రొమేనియా ద్వయానికి రజతం దక్కాయి. సీనియర్ విభాగంలో తొలిసారి ప్రపంచకప్‌లో పాల్గొంటున్న మను భాకర్.. ఈ మెగా ఈవెంట్‌లో రెండు స్వర్ణాలు నెగ్గిన పిన్న వయసు భారత షూటర్‌గా చరిత్ర సృష్టించింది.


కోచ్ రమేశ్‌తో ద్యుతీ

ద్యుతీచంద్‌కు స్వర్ణం

• ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి) : ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో ద్యుతీచంద్ స్వర్ణంతో మెరిసింది. పటియాలలో మంగళవారం జరిగిన ఈ పోటీల 100 మీటర్ల విభాగంలో ఈ ఒడిశా అమ్మాయి ద్యుతీ 11.60 సెకన్లతో పసిడి పతకం కైవసం చేసుకుంది. కర్ణాటకకు చెందిన ప్రజ్ఞా ప్రకాష్ (11.81 సె.), రాజస్థాన్ అథ్లెట్ హీనా (11.83 సె.) రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. పురుషుల 100మీ. విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుండు ప్రవీణ్ (10.71) ఏడో స్థానంతో నిరాశపరిచాడు.

ఫైనల్ ఆశలు ఆవిరి!

• ఆసీస్ చేతిలో భారత్ ఓటమి
• అజ్లాన్ షా కప్


రమణ్‌దీప్ సింగ్

ఇపో: సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో భారత జట్టుకు వరుసగా రెండో పరాజయం ఎదురైంది. మంగళవారం తమ మూడో మ్యాచ్‌లో ప్రపంచ నెంబర్‌వన్ ఆస్ట్రేలియాపై 2-4 తేడాతో చిత్తుగా ఓడింది. ఆసీస్‌కు వరుసగా ఇది మూడో విజయం. తొలి మ్యాచ్‌లో అర్జెంటీనా చేతిలో ఓటమి.. ఇంగ్లండ్‌పై డ్రా, ఇప్పుడు ఓటమితో భారత్ కేవలం ఒక్క పాయింట్‌తో ఐదో స్థానంలో ఉంది. మరో రెండు మ్యాచ్‌లే మిగిలి ఉన్న దశలో భారత్ ఫైనల్‌కు చేరడం దాదాపు అసాధ్యమే.. బుధవారం నాలుగో మ్యాచ్‌లో మలేసియాతో తలపడనుంది. మ్యాచ్‌లో నమోదైన రెండు గోల్స్‌ను రమణ్‌దీప్ సింగ్ (52, 53 నిమిషాల్లో) సాధించాడు.

అమ్మాయిలకు మరో గెలుపు

ఇంచియాన్: దక్షిణకొరియా పర్యటనలో భారత మహిళల హాకీ జట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-2తో ఆతిథ్య దక్షిణ కొరియాపై నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో ముందంజ వేసింది. రెండుసార్లు భారత స్కోరును సమం చేసిన కొరియా దీటుగానే బదులిచ్చింది. అయితే పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచిన భారత్ మూడో గోల్‌తో గట్టెక్కింది. టీమిండియా తరపున పూనమ్ రాణి (6వ నిమిషం), కెప్టెన్ రాణి (27వ), గుర్జీత్ కౌర్ (32వ) గోల్స్ చేయగా.. కొరియా ప్లేయర్లు యురీమ్ లి (10వ), జుంగెవున్ (31వ) చెరో గోల్ సాధించారు. మూడో మ్యాచ్ గురువారం జరగనుంది.



వార్నర్‌కు డికాక్ సోదరి వార్నింగ్!

డర్బన్: ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ డేవిడ్ వార్నర్‌తో వివాదంలో దక్షిణాఫ్రికా వికెట్ కీపర్ క్వింటన్ డికాక్‌కు అతడి సోదరి డేలీన్ మద్దతుగా నిలిచింది. వార్నర్‌పై ట్విట్టర్‌లో ఫైర్ అయింది. 'వార్నర్ నిన్ను కొడతా..' అంటూ నాటుగా వార్నింగ్ ఇచ్చింది. దక్షిణాఫ్రికా-ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు నాలుగో రోజు వార్నర్, డికాక్ మధ్య ఘర్షణ జరిగింది. ఇద్దరూ వ్యక్తిగత దూషణలకు దిగడంతో సహచరులు విడదీశారు.

ఇక్కడ మేమేమీ ఫేవరెట్లం కాదు.. టోర్నీకి ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్య ఇది.. దీనికి తగ్గట్టుగానే ఆతిథ్య శ్రీలంక టీమిండియాకు దిమ్మతిరిగే షాకే ఇచ్చింది. ఓపెనర్ శిఖర్ ధవన్ ధనాధన్ దూకుడు మినహా భారత ఇన్నింగ్స్‌లో మెరుపులు లేకపోవడం కొంపముంచింది. ఆ తర్వాత ఓ మాదిరి లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కుశాల్ పెరీరా (37 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 66) వీర బాదుడుకు భారత బౌలర్లు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. శార్దూల్ ఠాకూర్ వేసిన ఓ ఓవర్‌లో ఏకంగా 27 పరుగులు సాధించాడు. అతడికి మిగతా వారి నుంచి పెద్దగా సహకారం లేకపోయినా అంతా తానై లంక ఇన్నింగ్స్‌ను నడిపించాడు. కుశాల్ అవుటయ్యాక మ్యాచ్ కాస్త భారత్ వైపు మొగ్గు చూపినా తిసార పెరీరా వరుస బౌండరీలతో లంకను గట్టెక్కించి అదిరిపోయే విజయాన్ని అందించాడు. ఈ స్టేడియంలో ఇదే అత్యధిక లక్ష్య ఛేదన కావడం విశేషం.


కుశాల్ పెరీరా (37 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 66)

పంచ్ పడింది!

• ప్రారంభ మ్యాచ్‌లో భారత్‌పై లంక విజయం • చెలరేగిన కుశాల్ పెరీరా • ధవన్ దూకుడు వృథా • ముక్కోణపు టీ20 టోర్నీ

కొలంబో: ముక్కోణపు టీ20 సిరీస్‌లో శ్రీలంక జట్టు అద్భుత విజయంతో శుభారంభం చేసింది. ఇటీవలి కాలంలో తమను చిత్తు చిత్తుగా ఓడించిన భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం జరిగిన ఉత్కంఠ పోరులో ఆతిథ్య జట్టు 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 18 బంతుల్లో 24 పరుగులు చేయాల్సి ఉండగా తిసార పెరీరా (10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 22 నాటౌట్) మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. భారత జట్టు ఆరంభంలో నిదానంగా ఆడడం కూడా దెబ్బతీసింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 174 పరుగులు చేసింది. శిఖర్ ధవన్ (49 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 90) చెలరేగగా మనీష్ పాండే (35 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 37), రిషభ్ పంత్ (23 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్‌తో 23) ఫర్వాలేదనిపించారు. చివర్లో దినేశ్ కార్తీక్ (6 బంతుల్లో 2 ఫోర్లతో 13) వేగంగా ఆడాడు. చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత లక్ష్యం కోసం బరిలోకి దిగిన లంక 18.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 175 పరుగులు చేసింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా కుశాల్ పెరీరా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ అరంగేట్రం చేశాడు.


ధవన్ (49 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 90)

ధవన్ ధనాధన్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు లంక బౌలర్లు ప్రారంభంలోనే చుక్కలు చూపించారు. కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్‌ను ఇక్కడా కొనసాగిస్తూ తొలి ఓవర్‌లోనే డకౌట్‌గా వెనుదిరిగాడు. అతడిచ్చిన క్యాచ్‌ను మిడాఫ్‌లో వెనక్కి పరిగెడుతూ జీవన్ మెండిస్ అద్భుతంగా అందుకున్నాడు. ఆ తర్వాతి ఓవర్‌లోనే ప్రదీప్ ఫుల్‌టాస్‌కు సురేశ్ రైనా (1) బౌల్డ్ అయ్యాడు. ఈ దశలో ధవన్, మనీష్ పాండే నిలకడను ప్రదర్శించారు. ఐదో ఓవర్‌లో ధవన్ వరుసగా రెండు ఫోర్లు బాదగా పాండే మరో ఫోర్ సాధించడంతో 17 పరుగులు వచ్చాయి. ఎనిమిదో ఓవర్ రెండో బంతికి పాండే ఎల్బీపై లంక రివ్యూకు వెళ్లినా నిరాశ తప్పలేదు. మరుసటి బంతినే తను భారీ సిక్స్‌గా మలిచాడు. తొమ్మిదో ఓవర్‌లో ధవన్ చెలరేగి వరుసగా రెండు సిక్సర్లు బాదడంతో పాటు 30 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. అయితే మూడో వికెట్‌కు 95 పరుగులు జోడించిన అనంతరం జీవన్ బౌలింగ్‌లో ముందుకు వచ్చి ఆడిన పాండే... గుణతిలకకు క్యాచ్ ఇచ్చాడు. మరోవైపు ధవన్ మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అతడికి యువ ఆటగాడు రిషభ్ కూడా తోడవడంతో 15వ ఓవర్ నుంచి పరుగుల వరద పారింది. ఆ ఓవర్‌లో ఇద్దరూ చెరో సిక్స్ బాదగా ఆ తర్వాత రెండు ఓవర్లలో ధవన్ మూడు సిక్సర్లతో స్కోరును పరిగెత్తించాడు. కానీ తన తొలి సెంచరీకి చేరువవుతున్న సమయంలో 18వ ఓవర్‌లో గుణతిలక బౌలింగ్‌లో క్యాచ్ అవుటయ్యాడు. దీంతో నాలుగో వికెట్‌కు 32 బంతుల్లో 49 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. చివరి ఓవర్‌లో దినేశ్ కార్తీక్ రెండు ఫోర్లు, రిషభ్ మరో ఫోర్ బాదడంతో 14 పరుగులు వచ్చాయి. ఆఖరి బంతికి రిషభ్ అవుటయ్యాడు.

కుశాల్ పెరీరా విధ్వంసం: 175 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ రెండో ఓవర్‌లోనే తొలి వికెట్‌ను తీసింది. కానీ ఆ సంతోషం కుశాల్ పెరీరా ఊచకోతతో ఆవిరైపోయింది. ఇన్నింగ్స్ మూడో ఓవర్ వేసిన శార్దూల్ ఠాకూర్ బంతులకు అతడు శివతాండవమే చేశాడు. వరుసగా 4, 4, 4, 6, 4 (నోబ్), 4తో 27 పరుగులు సాధించాడు. అటు గుణతిలక (19) కూడా వేగంగా ఆడి అవుట్ కాగా లంక పవర్ ప్లేలో తమ అత్యధిక పరుగుల (75)ను సాధించింది. ఆ తర్వాత 22 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న కుశాల్ పెరీరా తమ జట్టు తరపున రెండో వేగవంతమైన ఫీట్ సాధించాడు. చాహల్ వేసిన 11వ ఓవర్‌లో 4,6తో చెలరేగాడు. లక్ష్యం వేగంగా కరుగుతున్న దశలో 13వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ భారత్‌కు ఊరటనిచ్చాడు. పెరీరా ముందుకు వచ్చి ఆడే క్రమంలో స్టంప్ అయ్యాడు. ఆ తర్వాత తరంగ (17)ను చాహల్ అవుట్ చేయడంతో లంక ఇబ్బంది పడింది. ఈ దశలో షనక (15 నాటౌట్), తిసార జంట క్రీజులో నిలిచింది. 18వ ఓవర్లో పెరీరా 6,4తో చెలరేగి విజయాన్ని సులువు చేశాడు.

స్కోరు బోర్డు

భారత్: రోహిత్ (సి) మెండిస్ (బి) చమీర 0; ధవన్ (సి) పెరీరా (బి) గుణతిలక 90; రైనా (బి) ప్రదీప్ 1; పాండే (సి) గుణతిలక (బి) జీవన్ 37; రిషభ్ (సి) ప్రదీప్ (బి) చమీర 23; దినేశ్ కార్తీక్ నాటౌట్ 13; **ఎక్స్‌ట్రాలు: 10; మొత్తం: 20 ఓవర్లలో 5 వికెట్లకు 174. వికెట్ల పతనం:** 1-1, 2-9, 3-104, 4-153, 5-174; **బౌలింగ్:** చమీర 4-0-33-2; ప్రదీప్ 3-0-38-1; ధనంజయ 4-0-37-0; తిసార పెరీరా 3-0-25-0; జీవన్ మెండిస్ 3-0-21-1; గుణతిలక 3-0-16-1.

శ్రీలంక: గుణతిలక (సి) రిషభ్ పంత్ (బి) ఉనాద్కట్ 19; కుశాల్ మెండిస్ (సి) ధవన్ (బి) సుందర్ 11; కుశాల్ పెరీరా (స్టంప్డ్) దినేశ్ కార్తీక్ (బి) సుందర్ 66; చాందిమల్ (బి) చాహల్ 14; తరంగ (బి) చాహల్ 17; షనక నాటౌట్ 15; తిసార పెరీరా నాటౌట్ 22; **ఎక్స్‌ట్రాలు: 11; మొత్తం: 18.3 ఓవర్లలో 5 వికెట్లకు 175. వికెట్ల పతనం:** 1-12, 2-70, 3-98, 4-127, 5-136.**బౌలింగ్:** ఉనాద్కట్ 3-0-35-1; సుందర్ ; 4-0-28-2; ఠాకూర్ 3.3-0-42-0; చాహల్ 4-0-37-2; శంకర్ 2-0-15-0; రైనా 2-0-14-0.

భద్రతా వలయంలో 'ముక్కోణం'

కొలంబో/న్యూఢిల్లీ: శ్రీలంకలో అత్యవసర పరిస్థితిని ప్రకటించినా నిదహాస్ టీ20 ముక్కోణపు సిరీస్‌కు ఎలాంటి అంతరాయం కలగబోదని బీసీసీఐ తెలిపింది. శ్రీలంకలోని కాండీ పట్టణంలో మత కల్లోలాలు రేగడంతో ప్రభుత్వం అత్యవసర స్థితిని ప్రకటించింది. అయితే కాండీలోనే కర్ఫ్యూ కొనసాగుతోందని, టోర్నీ జరిగే కొలంబోలో సాధారణ పరిస్థితులే ఉన్నందున సిరీస్‌కు వచ్చిన ముప్పేమీ లేదని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం కొలంబోలో పరిస్థితి అదుపులోనే ఉందని, అల్లర్లు లేవని, తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని బీసీసీఐ మీడియా సెల్ వివరించింది.

ఫైనల్లో కర్ణాటక

• దేవధర్ ట్రోఫీ

న్యూఢిల్లీ: ఫుల్‌ఫామ్‌లో ఉన్న కర్ణాటక.. దేవధర్ ట్రోఫీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగే టైటిల్ ఫైట్‌లో భారత్-బితో అమీతుమీ తేల్చుకోనుంది. మంగళవారం జరిగిన డే/నైట్ మ్యాచ్‌లో కర్ణాటక 65 పరుగులతో భారత్-ఎపై నెగ్గింది. తొలుత కర్ణాటక..పవన్ దేశ్‌పాండే (95), రవికుమార్ (85) చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఛేదనలో కృష్ణప్ప గౌతమ్ (4/52) దెబ్బకు భారత్-ఎ 39.5 ఓవర్లలో 274 పరుగులకే ఆలౌటైంది. ఉన్ముక్త్ చాంద్ (81), ఇషాన్ కిషన్ (73) పోరాడినా..'ఎ' టీమ్‌కు పరాజయం తప్పలేదు.


గేల్ (123)

గేల్ 'రికార్డు' శతకం

హరారే: విధ్వంసకర బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ (91 బంతుల్లో 4 ఫోర్లు, 11 సిక్సర్లతో 123) రికార్డు సెంచరీతో అదరగొట్టాడు. ప్రపంచకప్ క్వాలిఫయర్ మ్యాచ్‌ల్లో భాగంగా యూఏఈతో జరిగిన ఈ మ్యాచ్‌లో తన సహజశైలిలో చెలరేగిన గేల్ 11 దేశాలపై శతకాలు బాదిన మూడో ఆటగాడిగా నిలిచాడు. ఇంతకముందు సచిన్ టెండూల్కర్, హషీమ్ ఆమ్లా ఈ ఫీట్ సాధించారు. బంగ్లాదేశ్, కెనడా, ఇంగ్లండ్, భారత్, కెన్యా, న్యూజిలాండ్, పాక్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, జింబాబ్వేలపై ఇదివరకు గేల్ సెంచరీలు సాధించాడు. 38 ఏళ్ల గేల్ కెరీర్‌లో ఇది 23వ శతకం. షిమ్రోన్ హెట్‌మైర్ (127) కూడా సెంచరీ చేయడంతో విండీస్ 50 ఓవర్లలో 357/4 స్కోరు సాధించింది. ఆ తర్వాత యూఏఈ 50 ఓవర్లలో 297/6 పరుగులు చేసి ఓడింది. హోల్డర్‌కు ఐదు వికెట్లు దక్కాయి.

ఆసీస్ గ్రాండ్ విన్

• ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్-ఎ చిత్తు

ముంబై: భారత పర్యటనను ఆస్ట్రేలియా మహిళలు గ్రాండ్‌గా ఆరంభించారు. టూర్‌లో భాగంగా మంగళవారం జరిగిన తొలి ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆసీస్ 321 పరుగుల భారీ తేడాతో ఆతిథ్య భారత్-ఎను చిత్తు చేసింది. మొదట ఆసీస్.. వికెట్ కీపర్ బెత్ మూనీ (115) శతకంతో చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 413 పరుగులు చేసింది. గార్డెనర్ (90), పెర్రీ (65), ఓపెనర్ బోల్టన్ (58) అర్ధ శతకాలు నమోదు చేశారు. అనంతరం ఛేదనలో ఆసీస్ బౌలర్ల ధాటికి భారత బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలింది. స్కట్(3/24)తోపాటు పెర్రీ, వెల్లింగ్టన్ చెరో రెండో వికెట్లతో విజృంభించడంతో భారత్-ఎ 29.5 ఓవర్లలో 92 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ అనూజ పాటిల్ చేసిన 16 పరుగులే జట్టులో అత్యధికం.



బర్తోలిపై సెరెనా గెలుపు

న్యూయార్క్: టై బ్రేక్ టెన్స్ టోర్నమెంట్లో అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ సత్తాచాటింది. ఫ్రాన్స్ మాజీ టెన్నిస్ క్రీడాకారిణి మరియన్ బర్తోలితో జరిగిన మ్యాచ్‌లో సెరెనా విజయం సాధించింది. సూపర్ టైబ్రేక్‌లో 10-6తో సెరెనా గెలిచింది. వింబుల్డన్ మాజీ విజేత బర్తోలికి పునరాగమనంలో ఇదే తొలి మ్యాచ్ కావడం విశేషం.

ఫెడరర్-గేట్స్ చారిటీ మ్యాచ్



కాలిఫోర్నియా: అతడికి టెన్నిస్ ఆదాయ మార్గమే కాదు, సమాజ సేవ కూడా. టెన్నిస్ స్టార్ రోజర్ ఫెడరర్, ఐటీ దిగ్గజం బిల్ గేట్స్ జోడీగా చారిటీ మ్యాచ్ నిర్వహించి 2.5 మిలియన్ డాలర్లను విరాళంగా సేకరించారు. ఆఫ్రికాలోని చిన్నారుల విద్య, ఆరోగ్యం కోసం విరాళాల సేకరణకు నిర్వహించిన చారిటీ మ్యాచ్‌లో ఫెడరర్, గేట్స్ జోడీ 6-4, 6-3 తేడాతో అమెరికాకు చెందిన జాక్ సాక్-సవానా గుత్రిల జోడీపై గెలుపొందారు. అధికారిక మ్యాచ్ కాకపోయినప్పటికీ ఈ పోటీని తిలకించేందుకు 15 వేలమందికి పైగా అభిమానులు హాజరయ్యారు.

రంజీ ఆటగాళ్ల బకాయిలు ఇవ్వరా!

న్యూఢిల్లీ: బీసీసీఐ.. ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డు. ఐపీఎల్‌తో బీసీసీఐపై కాసుల వర్షం కురుస్తోంది. ఐపీఎల్ కాంట్రాక్ట్ దక్కించుకున్న అనామక ఆటగాళ్లు కూడా రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా మారుతున్నారు. అయితే ఆదాయ వనరులు అంతంత మాత్రమే ఉన్న దేశవాళీ ఆటగాళ్లు రెండు సీజన్ల బకాయిలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. యువ ఆటగాళ్లపట్ల బోర్డు ఉదాసీన వైఖరిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కాగా, ఆటగాళ్లకు బకాయిలు చెల్లించకపోవడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నట్టు తెలుస్తోంది. లోధా కమిటీ సిఫార్సులను అమలు చేసే వరకు రాష్ట్ర యూనిట్లకు ఎలాంటి చెల్లింపులు చేయవద్దని వినోద్ రాయ్ నేతృత్వంలోని క్రికెట్ పరిపాలక కమిటీ (సీఓఏ) బీసీసీఐకి సూచించింది. అలాగే ప్రస్తుతం ఆటగాళ్లకు కొత్త చెల్లింపుల విధానంపై సీఓఏ కసరత్తు చేస్తోంది.

పుణె క్యురేటర్‌పై వేటు



ముంబై: పుణె పిచ్ క్యురేటర్ పాండురంగ సాల్గాంకర్‌పై ఐసీసీ ఆరు నెలల నిషేధం విధించింది. గత ఏడాది అక్టోబర్ 25న భారత్-న్యూజిలాండ్ వన్డే సందర్భంగా పిచ్ సమాచారాన్ని బయటి వ్యక్తులకు అందజేశాడన్న ఆరోపణలపై విచారించిన ఐసీసీ పుణె క్యురేటర్‌పై ఆరు నెలల నిషేధం విధిస్తూ, ఈ నిషేధాన్ని గత అక్టోబర్ 25 నుంచి అమలులోకి వచ్చేలా బీసీసీఐకి సమాచారం అందజేసింది.

మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం



- కోల్‌కతాలో దారుణం.. బస్సులో బంధించి ఘాతుకానికి పాల్పడ్డ క్లీనర్
- కాపాడేందుకు యత్నించిన ఐదేళ్ల సోదరుడు..
- థానేలో మరో ఘటన.. ప్రియుణ్ని చంపి.. ప్రియురాలిపై అఘాయిత్యం

కోల్‌కతా, థానే, మార్చి 6: అది కోల్‌కతాలోని పశ్చిమ కెనాల్ రోడ్డు. సోమవారం సాయంత్రం ఓ మూడేళ్ల బాలిక తన సోదరుడి (5)తో కలిసి బంతితో ఆడుకుంటోంది. ఆట మధ్యలో.. బంతి సమీపంలో పార్క్ చేసిన ఓ ప్రైవేటు బస్సు దగ్గర పడింది. ఆ బంతిని తెచ్చేందుకు వెళ్లిన బాలికకు చాక్‌లెట్ చూపించిన క్లీనర్.. లోనికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బస్సు తలుపు వేసి ఉండడంతో.. బయట ఉన్న ఆ బాలిక సోదరుడు తన చెల్లిని వదిలేయాలంటూ బస్సు తలుపులను బాదాడు. ఏడుస్తూ.. ప్రాధేయపడ్డాడు. లోపల చిన్నారి బాధతో కేకలు పెడుతుంటే.. తట్టుకోలేక పరుగున ఇంటికెళ్లి తల్లికి విషయం చెప్పాడు. ఇరుగుపొరుగుతో కలిసి ఆ తల్లి అక్కడికి చేరేసరికి అఘాయిత్యం జరిగిపోయింది. పోలీసులు బాలికను చికిత్స నిమిత్తం ఆర్‌జీ కర్ మెడికల్ కళాశాలకు తరలించారు. 'నిందితుడు షేక్ మున్నా (45)ను అరెస్టు చేశాం. అతని ప్యాంట్, చేతులకు రక్తపు మరకలున్నాయి. బస్సులో ఓ సీటుపై బాలిక అపస్మారక స్థితిలో.. రక్తపు మడుగులో పడి ఉంది. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాం. ప్రస్తుతం కోలుకుంటోంది. మెడికల్ రిపోర్ట్స్ అందాల్సి ఉంది' అని పోలీసులు తెలిపారు. ఆ బాలికను ఆసుపత్రికి తెచ్చిన సమయంలో తీవ్ర రక్తస్రావం అయిందని వైద్యులు తెలిపారు. సోమవారం రాత్రి ఆమె పరిస్థితి కొంత కుదుట పడిందని వివరించారు. కాగా.. బాలిక తల్లి తన పిల్లలతో కలిసి ఒంటరిగా ఉంటోంది. స్థానికంగా చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తోంది. మరో ఘటనలో.. సోమవారం సాయంత్రం ప్రియురాలితో కలిసి సరదాగా థానే సమీపంలోని నలింబీ గ్రామ శివార్లలోని గుట్టలపైకి వెళ్లిన ప్రియుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగుడు అతని ప్రియురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. హతుడిని గణేశ్ దినకర్‌గా పోలీసులు గుర్తించారు. 'ఆ జంట గుట్టపైకి వెళ్లగా.. ఓ దుండగుడు అటకాయించి డబ్బు డిమాండ్ చేశాడని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ వద్ద డబ్బుల్లేవని చెప్పడంతో.. గణేశ్‌ను తుపాకీతో కాల్చి చంపాడు. ఆ తర్వాత బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడి కోసం గాలిస్తున్నాం' అని పోలీసులు తెలిపారు.



త్రిపురలో లెనిన్ విగ్రహాల కూల్చివేత



త్రిపురలో మాది సైద్ధాంతిక విజయం: మోదీ

న్యూఢిల్లీ, మార్చి 6: త్రిపురలో వామపక్షాల మీద బీజేపీ సైద్ధాంతిక విజయం సాధించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీలో కొత్త ఉత్సాహం, ఉత్తేజాలను నింపిందన్నారు. ప్రస్తుత సానుకూల పరిస్థితిని రానున్న కాలంలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీలకు ఆయన పిలుపునిచ్చారు. కర్ణాటక సహా పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోదీ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సమావేశానికి మోదీ వస్తున్నప్పుడు.. 'జీత్ హమారీ జారీ హై.. అబ్ కర్ణాటకాకీ బారీ హై' (మన విజయ పరంపర కొనసాగుతోంది.. ఇప్పుడిక కర్ణాటక వంతు) అంటూ పార్టీ ఎంపీలు ఆయనకు స్వాగతం పలికారు. 'త్రిపుర చాలా చిన్న రాష్ట్రం. రెండే రెండు లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రం. ఇంత చిన్న రాష్ట్రంలో సాధించిన విజయం ఒక విజయమేనా అంటూ.. మా గెలుపును తక్కువ చేసి చూపడానికి ప్రయత్నించారు. కానీ, ప్రతి రాష్ట్రమూ.. ప్రతి ఎన్నికా ముఖ్యమైనదే' అని ప్రధాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. త్రిపురలో బీజేపీ విజయం చరిత్రాత్మకమైనదని ఆయన అభివర్ణించారు. 'త్రిపుర గడిచిన పాతికేళ్లుగా మార్క్సిజానికి పెట్టనికోటగా ఉంది. అలాంటి త్రిపురలో మా పార్టీ సైద్ధాంతిక విజయం సాధించింది. దీనివల్ల మా పార్టీలోనూ.. దేశంలోనూ కొత్త ఉత్సాహం ఉరకలేస్తోంది' అని ఆయన అన్నారు. విజయ పరంపర కొనసాగించడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ మూడూ ముఖ్యమైన రాష్ట్రాలేనని, వాటి అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ప్రధాని భరోసా ఇచ్చారు. బడ్జెట్‌లోని ప్రధానాంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లవలసిందిగా ఈ సందర్భంగా ఎంపీలను ఆయన కోరారు. త్రిపురలో ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసాకాండలో మృతిచెందిన తొమ్మిది మంది బీజేపీ కార్యకర్తలకు ఆయన నివాళులు అర్పించారు. ఈ హింసకు వామపక్షాలే కారణమని ఆరోపించారు. త్రిపురలో విజయం నేపథ్యంలో.. పార్టీ ఎంపీలందరికీ శుక్రవారం విందు ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. పార్టీ కొత్త కార్యాలయంలో.. త్రిపుర విజయానికి కృషి చేసిన అమిత్‌షా తరపున ఈ విందు ఇస్తున్నట్లు వివరించారు.

(మొదటి పేజీ తరువాయి)

రెండు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు దిగ్గజం లెనిన్ విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా ఎక్స్‌కవేటర్‌తో పెకిలించారు. ఇది బీజేపీ కార్యకర్తల పని అని సీపీఎం ఆరోపించింది. ఐదడుగుల ఫైబర్ గ్లాస్ లెనిన్ విగ్రహాన్ని కొద్ది నెలల కిందట పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాశ్ కరత్ ఆవిష్కరించారని, దానిని బీజేపీ కార్యకర్తలు కుప్పకూల్చారని సీపీఎం జిల్లా కార్యదర్శి తపస్ దత్తా ఆరోపించారు. విగ్రహాన్ని కూల్చేసిన తర్వాత 'భారత్ మాతా కీ జై' అని నినాదాలు చేశారన్నారు. ఎక్స్‌కవేటర్ డ్రైవర్‌ను అరెస్టు చేశామని, ఆ తర్వాత బెయిలుపై విడుదల చేశామని జిల్లా ఎస్పీ మాంఛక్ తెలిపారు. రెండు రోజుల కిందటే మరో విగ్రహాన్ని కూల్చివేశారని తెలిపారు. త్రిపుర గవర్నర్ తథాగత రాయ్, డీజీపీ ఏకే శుక్లాలకు కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ శాంతిని నెలకొల్పాలని ఆదేశించారు. హింసాత్మక ఘటనలకు ఎవరు పాల్పడినా శిక్షిస్తామని సీఎం పదవి చేపట్టబోతున్న బిప్లవ్ దేవ్ హెచ్చరించారు. కాగా, లెనిన్ విగ్రహాన్ని కూల్చివేసిన ఫొటోను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్ ట్వీట్ చేశారు. తప్పితే, దాని కింద ఎటువంటి కామెంట్ చేయలేదు. ఇక, లెనిన్ విగ్రహం కూల్చివేతపై బెంగాల్లో సీపీఎం బద్ధ శత్రువు తృణమూల్ కాంగ్రెస్ కూడా బీజేపీపై మండిపడింది. కాగా, త్రిపురలో వామపక్ష కార్యకర్తలను బీజేపీ భయోత్పాతానికి గురి చేస్తోందని, ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రధాని మోదీకి సీపీఎం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పార్లమెంటులో ప్రధానికి సీపీఎం వినతి పత్రం అందజేసింది.

కాషాయ నియంతృత్వంపై పోరాటమే: ఏచూరి

కాషాయ పార్టీ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజాస్వామ్య, లౌకిక శక్తులన్నీ చేతులు కలపాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు.



త్రిపుర గవర్నర్ తథాగత్‌రాయ్ ట్వీట్ 'దురదృష్టకరం' అని చెప్పారు. త్రిపురలో గతంలో ఎన్నడూ లేని హింస, విధ్వంసం జరుగుతోందని, తద్వారా, బీజేపీ, ఆరెస్సెస్‌లు తమ ప్రజాస్వామ్య వ్యతిరేక, ఫాసిస్ట్ ఎజెండాను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీకి చెందిన 514 మందిపై దాడులు చేశారని, 1539 ఇళ్లల్లో విధ్వంసం సృష్టించారని, 196 ఇళ్లకు నిప్పు పెట్టారని తెలిపారు. బీజేపీ-ఐపీఎఫ్‌టీ భయోత్పాతాలను సృష్టిస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి బిజాన్ ధార్ ఆరోపించారు. 134 సీపీఎం కార్యాలయాలను లూటీ చేశారని, 64 కార్యాలయాలకు నిప్పు పెట్టారని తెలిపారు. వివిధ సంఘాలు సీపీఎంకు చెందిన 90 కార్యాలయాలను కబ్జా చేశాయని వివరించారు. లెనిన్ విగ్రహాన్ని కూల్చివేయడం సంఘ్ పరివార్ శక్తుల ఫాసిస్టు ధోరణికి అద్దం పడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. ఆర్థిక, సామాజిక,రాజకీయ రంగాల్లో బీజేపీ నిరంకుశ పోకడలు పతాకస్థాయికి చేరాయని సీపీఎం జాతీయ నేత బీవీ రాఘవులు విమర్శించారు.

విదేశీయుల విగ్రహాలు ఉండరాదు: కేంద్రం

భారత గడ్డపై విదేశీయుల విగ్రహాలకు చోటు లేదని కేంద్ర మంత్రి హన్స్‌రాజ్ గంగారాం ఆహిర్ స్పష్టం చేశారు. అన్ని రకాల హింసలను ప్రభుత్వం ఖండిస్తోందన్నారు. లెనిన్ విగ్రహం కూల్చివేత నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాతికేళ్ల వామపక్ష పాలనలో అణచివేతకు గురైన వ్యక్తులే ఇప్పుడు లెనిన్ విగ్రహాన్ని కూల్చివేసి ఉండవచ్చని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు. లెనిన్ విగ్రహం కూల్చివేతపై త్రిపుర గవర్నర్ తథాగత్ రాయ్ ట్విటర్లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్నాయి. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ప్రభుత్వం చేసిన పనిని.. మరొక ప్రభుత్వం ఉపసంహరిస్తుంది. ఇది అటూ ఇటూ అవుతుంది కూడా" అని వ్యాఖ్యానించారు. దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి.

విగ్రహం కూల్చివేత సబబే: స్వామి

త్రిపురలో లెనిన్ విగ్రహం కూల్చివేతను బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి సమర్థించారు. ఆయనను ఉగ్రవాదిగా అభివర్ణించారు. అటువంటి వ్యక్తి విగ్రహాన్ని భారత్‌లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. "మీకు కావాలనుకుంటే మీ కార్యాలయాల్లో పెట్టుకుని పూజించుకోండి. లెనిన్ విదేశీయుడు. ఇంకా చెప్పాలంటే, నియంతృత్వాన్ని అమలు చేసి ఎంతోమందిని చంపిన ఉగ్రవాది" అని పార్లమెంటు బయట విలేకరులతో అన్నారు. ఆ విగ్రహాన్ని సీపీఎం కార్యాలయానికి పంపుతామన్నారు.

పెరియార్ విగ్రహం ధ్వంసం

చెన్నై, మార్చి 6: త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కుప్పకూల్చారు. ద్రవిడ ఉద్యమ వ్యవస్థాపకుడు పెరియార్(ఈవీఆర్ రామస్వామి)కూ భవిష్యత్తులో ఇదే గతి పడుతుందని ఫేస్‌బుక్‌లో తమిళనాడు బీజేపీ నేత హెచ్.రాజా, బీజేవైఎం ఉపాధ్యక్షుడు ఎస్జీ సూరయ మంగళవారం వ్యాఖ్యానించారు. వారి వ్యాఖ్య వివాదాస్పదమైంది. సాయంత్రానికే పెరియార్ విగ్రహం ధ్వంసమైంది.వెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్న పెరియార్ విగ్రహాన్ని రాత్రి 9 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కంటి అద్దాలు, ముక్కును పగలగొట్టారు. ఘటనకు సంబంధించి ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ముత్తురామన్ బీజేపీ కార్యకర్త అయితే, ఫ్రాన్సిస్ సీపీఐ కార్యకర్త అని పోలీసులు తెలిపారు.



త్రిపురలో లెనిన్ విగ్రహం కూల్చివేతను నిరసిస్తూ బెంగాల్‌లో ఎస్‌యూసీఐ ర్యాలీ

లెనిన్ విగ్రహాలపై ఆగ్రహావేశాలు

- ప్రపంచంలో ఎన్నో దేశాల్లో కూల్చివేత
- ఉక్రెయిన్‌లోనే 5500 విగ్రహాలు ధ్వంసం

న్యూఢిల్లీ, మార్చి 6: ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేస్తూ లెనిన్ విగ్రహాలను కూల్చివేయడం, ధ్వంసం చేయడం అన్నది ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో జరిగింది. దేశాల మధ్య రాజకీయ భావజాల వైరుధ్యమే ఇందుకు కారణం. గత రెండు దశాబ్దాల్లో యూరప్ నుంచి ఆఫ్రికా వరకూ ఎన్నో దేశాల్లో లెనిన్ విగ్రహాలను కూల్చివేశారు. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత ఇథియోపియా, జర్మనీ, ఉక్రెయిన్‌ల్లోనూ లెనిన్ విగ్రహాలను కూల్చివేశారు. సోవియట్ యుగం ముద్రను చెరిపివేయడానికి ఉక్రెయిన్ ప్రభుత్వం 1320 లెనిన్ విగ్రహాలనూ తొలగించింది. ఇందుకు ఏకంగా ప్రభుత్వం తరఫునే డ్రైవ్ చేపట్టడం విశేషం. నిజానికి, ఉక్రెయిన్‌లో 5500 లెనిన్ విగ్రహాలు ఉండేవి. 1991 నుంచి 2014 వరకూ నాలుగు దశల్లో వాటిని కూల్చివేసింది. ఏ ఊరు, పట్టణం, నగరంలోనూ ఆయన విగ్రహం కనిపించకుండా చేసింది. సోవియట్ నేతల పేరిట ఉన్న వీధులు, నగరాల పేర్లను కూడా మార్చింది. ఇక, ఇథియోపియా నియంత మెంగిస్టు మరియం పారిపోయిన రెండు రోజులకు అంటే, 1991 మే 23న లెనిన్ విగ్రహాన్ని కూల్చివేశారు. అలాగే, జర్మనీలో బెర్లిన్ గోడ కూల్చివేత తర్వాత ప్రజల ఆగ్రహానికి గురైంది లెనిన్, మార్క్స్ విగ్రహాలే.

ఇప్పుడు లెనిన్.. రేపు పెరియార్: రాజా

లెనిన్ విగ్రహాన్ని కూల్చేసిన తర్వాత రాజా ట్విటర్లో స్పందించారు. "ఈ లెనిన్ ఎవరు? అతడికి, భారత్‌కు సంబంధం ఏంటి? భారత్‌కు, కమ్యూనిస్టులకు లింకేంటి? త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని తొలగించారు. ఈరోజు త్రిపురలో లెనిన్ విగ్రహం. రేపు, కుల పిచ్చోడు ఈవీఆర్ రామస్వామి (పెరియార్) కావచ్చు" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆయనపై చర్య తీసుకోవాలంటూ తమిళ పార్టీలు డిమాండ్ చేసిన వెంటనే ఆయన తన ట్విటర్ హ్యాండిల్ నుంచి ఆ పోస్టును తొలగించారు.

సౌదీ మీదుగా ఇజ్రాయెల్‌కు భారత విమానాలు

- రెండున్నర గంటలు తగ్గిన ప్రయాణ సమయం

వాషింగ్టన్, మార్చి 6: న్యూఢిల్లీ, టెల్ అవివ్‌ల మధ్య విమాన ప్రయాణ సమయం రెండున్నర గంటలు తగ్గనున్నది. సౌదీ అరేబియా ఇకనుంచి తన గగనతలం మీదుగా టెల్ అవివ్‌కు వెళ్లే ఎయిరిండియా విమానాలను అనుమతించనున్నది. దీనికి సంబంధించి ఎయిరిండియా, సౌదీ అరేబియాల మధ్య ఒక ఒప్పందం కుదిరిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం తెలిపారు. దీనితో న్యూఢిల్లీ, టెల్ అవివ్‌ల మధ్య నేరుగా విమాన సర్వీసులను ఎయిరిండియా త్వరలో ప్రారంభించనున్నది.

మేఘాలయ సీఎంగా కన్రాడ్ సంగ్మా ప్రమాణం



షిల్లాంగ్, మార్చి 6: బీజేపీ, ప్రాంతీయ పార్టీల మద్దతుతో మేఘాలయ 12వ ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) అధ్యక్షుడు కన్రాడ్ సంగ్మా మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సంగ్మా, 11 మంది మంత్రులతో గవర్నర్ గంగా ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిలో నలుగురు ఎన్‌పీపీ, ముగ్గురు యూడీపీ, ఇద్దరు పీడీఎఫ్, హెచ్ఎస్‌పీడీపీ, బీజేపీకి చెందిన చెరొకరు ఉన్నారు. కన్రాడ్ సంగ్మా సోదరుడు జేమ్స్ పి.కె.సంగ్మా కూడా మంత్రివర్గంలో ఉన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా హాజరయ్యారు. సంగ్మాకు ప్రధాని మోదీ ట్విటర్‌లో శుభాకాంక్షలు తెలిపారు.

సిరియాలో విమానం కూలి 32 మంది మృతి

మాస్కో, మార్చి 6: రష్యాకు చెందిన ఓ ప్రయాణికుల విమానం సిరియాలో కూలిపోయింది. ఈ ఘటనలో 32 మంది మృతిచెందారు. వీరిలో 26 మంది ప్రయాణికులు, ఆరుగురు విమాన సిబ్బంది ఉన్నారు. సోమవారం సాయంత్రం సిరియాలోని రష్యా ఎయిర్ బేస్ కహామీమ్‌లో విమానం దిగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సాంకేతిక లోపాలతో విమానం కూలినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు చెబుతున్నారు.

ఆధార్ గడువు పొడిగించే అవకాశం: కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 6: ప్రభుత్వ పథకాలు, ఇతరత్రా సేవలు పొందేందుకు విధించిన 'మార్చి 31' ఆధార్ అనుసంధాన గడువును పొడిగించే అవకాశాలున్నట్లు కేంద్రం సూచనప్రాయంగా సుప్రీం కోర్టుకు వెల్లడించింది. మంగళవారం ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఆధార్ అనుసంధాన కేసుపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ మాట్లాడుతూ 'గతంలో ఆధార్ గడువును పొడిగించాం. ఇప్పుడు కూడా మార్చి 31 గడువును పొడిగించే అవకాశం ఉంది' అని కోర్టుకు విన్నవించారు.

ఏప్రిల్‌లో ఉభయ కొరియా అధినేతల భేటీ!

సియోల్, మార్చి 6: దశాబ్దం తర్వాత ఉభయ కొరియా దేశాధినేతలు వచ్చే నెలలో సమావేశం కానున్నారు. భద్రతాపరమైన హామీ లభిస్తే, అణ్వాయుధాలను త్యజించేందుకు ఉత్తర కొరియా అంగీకరించిందని దక్షిణ కొరియా వెల్లడించింది. ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్యాంగ్‌లో ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో సమావేశం అనంతరం దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్ జాతీయ భద్రతా సలహాదారు చుంగ్ ఈ యోంగ్ ఈ విషయాలను వెల్లడించారు. సైనిక పరమైన ఉద్రిక్తతలు తగ్గించేందుకు, దేశాల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు మూన్, కిమ్ మధ్య ఫోన్ సంప్రదింపులు ప్రారంభించేందుకూ ఇరుదేశాలు అంగీకరించాయని తెలిపారు.

ఛోటా మోదీ ఎక్కడ..?

- రెండోరోజూ స్తంభించిన పార్లమెంట్
- ఇది బజారు కాదు: వెంకయ్య



లోక్‌సభలో వెల్‌లోకి దూసుకెళ్లిన విపక్షాల సభ్యులు

న్యూఢిల్లీ, మార్చి 6: పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణంపై వరుసగా రెండో రోజు కూడా పార్లమెంట్ ఉభయసభలు స్తంభించాయి. "ఛోటా మోదీ (నీరవ్ మోదీ) ఎక్కడికి పోయాడు? ప్రధానమంత్రీ.. జవాబివ్వండి... నీరవ్‌ను వెనక్కి తీసుకురండి" అని కాంగ్రెస్ సభ్యులు లోక్‌సభ సమావేశమైన వెంటనే నినదించడం మొదలెట్టారు. చర్చకు సిద్ధమని, బ్యాంకింగ్ రంగ అవకతవకలపై కేసీ వేణుగోపాల్ (కాంగ్రెస్), ఎన్‌కే ప్రేమచంద్రన్ (ఆర్ఎస్పీ) లు ఇచ్చిన నోటీసులపై చర్చిద్దాం రండంటూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంతకుమార్ పదేపదే విజ్ఞప్తి చేశారు. చర్చకు దూరంగా ఎందుకు పారిపోతున్నారని కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు సభమధ్యలోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలోనే ఈ రగడ సాగింది. దీనికి తోడు- ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ టీడీపీ, రిజర్వేషన్ కోటాపై టీఆర్ఎస్, కావేరీ బోర్డు ఏర్పాటు కోసం అన్నాడీఎంకే ఎంపీలు నినదించడంతో సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. రాజ్యసభలోనూ ఇవే అంశాలు, ఇదే పరిస్థితి.. విపక్ష సభ్యుల నినాదాల హోరుపై ఛైర్మన్ వెంకయ్యనాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇలా చేస్తే ప్రజల్లో మనపట్ల ఉన్న అభిప్రాయం నిజమే అని అనిపిస్తుంది. ఇది బజారు కాదు, పార్లమెంటు.. హుందాగా మెలగాలి. మిమ్మల్ని మీరే అవమానించుకుంటున్నారు.. పార్లమెంట్‌ను చూసి ప్రజలు నవ్వుకొనేలా చేస్తున్నారు.. నేను ఇలాంటి యుక్తులకు లొంగను" అని వెంకయ్య అన్నారు. మూడుసార్లు వాయిదావేసినా సద్దుమణగకపోవడంతో సభను బుధవారానికి వాయిదా వేశారు.

రాజకీయంగా బలి చేశారు: కార్తి

న్యూఢిల్లీ, మార్చి 6: ఐఎన్ఎక్స్ మీడియా కుంభకోణంలో కార్తి చిదంబరాన్ని మరో మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీలో ఉంచాలని ఢిల్లీలోని ఓ ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఐదు రోజులుగా చేసిన ఇంటరాగేషన్‌లో కొన్ని కొత్త విషయాలు బయటపడ్డాయని, వీటిపై లోతైన శోధనకు కస్టడీని మరో వారం పొడగించాలని సీబీఐ కోరింది. న్యాయమూర్తి సునీల్ రాణా మూడు రోజుల కస్టడీకి అనుమతించారు. "విచారణకు కార్తి సహకరించడం లేదు. తన ఫోన్ల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. ఏ ప్రశ్న అడిగినా తనను రాజకీయంగా బలిచేశారని సమాధానం ఇస్తున్నారు" అని సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ కేసులో కీలక సాక్షులను కూడా బెదిరించారని, వారూ నోరు మెదపట్లేదని, సాక్ష్యాలను కూడా ధ్వంసం చేశారని సీబీఐ ఆరోపించింది. కార్తి పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించింది. మరో పక్క తనను ఈడీ అరెస్టు చేయకుండా ఉత్తర్వులివ్వాలని కార్తి చిదంబరం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. కార్తి తరఫున కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.

నలుగురు నక్సల్స్.. ఒక పోలీసు

- ఏకే-47 లాక్కొని కాల్పులు.. కత్తితో ఛాతీపై పోటు
- రక్తమోడుతున్నా ప్రతిఘటించి వీరత్వం చాటిన మట్టామి



నాగపూర్, మార్చి 6: నలుగురు మావోయిస్టులు.. ఒక పోలీసుపై కత్తితో దాడి చేసి, తన వద్ద ఉన్న ఏకే-47ను లాక్కునేందుకు తుపాకీ గురి పెడితే? ఆ స్థితిలో ఎవరైనా తమ ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తారు. 33 ఏళ్ల సీ-60 కమాండో మట్టామి మాత్రం వారిపై తిరగబడ్డాడు. గడ్చిరోలిలో విధులు నిర్వర్తిస్తున్న ఆయన.. ఆదివారం ఏటపల్లి తాలూకా జాంబియా గట్టా పోస్టు నుంచి తిరుగు ప్రయాణం అయ్యారు. ఓ మార్కెట్ వద్ద సాధారణ దుస్తుల్లో వచ్చిన నలుగురు మావోయిస్టులు మట్టామిని చుట్టుముట్టారు. అతను అప్రమత్తమయ్యేంతలోనే నేలపై పడేశారు. మట్టామి వద్ద ఉన్న ఏ-47ను లాక్కుని.. తుపాకీతో కణతకు గురిపెట్టి కాల్చారు. అదృష్టవశాత్తు అది పేలలేదు. అంతలో మట్టామి.. పైకి లేచి తనకు తుపాకీ గురి పెట్టిన వ్యక్తిని గట్టిగా తన్నాడు. ఇంకో వ్యక్తి.. మట్టామి ఛాతీలో కత్తితో పొడిచాడు. తీవ్ర గాయమై రక్తం కారుతున్న దశలోనూ మట్టామి ఆ నలుగురితో ఒట్టిచేతులతోనే ధైర్యంగా పోరాడాడు. వారి నుంచి తన ఏకే-47ను, నాలుగు మేగజీన్లను లాక్కున్నాడు. మావోయిస్టులపై కాల్పులు జరిపాడు. జనం రద్దీని ఆసరాగా చేసుకుని వారు తప్పించుకున్నారు. నాగపూర్‌లోని ఆస్పత్రిలో మట్టామిని చేర్పించారు.

శ్రీలంకలో ఎమర్జెన్సీ

- బౌద్ధులు, ముస్లింల మధ్య ఘర్షణలు.. ఇద్దరి మృతి
- క్యాండీ జిల్లాలో కర్ఫ్యూ.. భద్రతా దళాల మోహరింపు

కొలంబో, మార్చి 6: శ్రీలంకలో 10 రోజుల ఎమర్జెన్సీ విధించారు. క్యాండీ జిల్లాలో మెజారిటీ బౌద్ధులు, మైనారిటీ ముస్లింల మధ్య మతకలహాలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందడంతో పాటు పలు మసీదులు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఘర్షణలు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా దేశంలో ఎమర్జెన్సీ విధించాలని దేశాధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన నేతృత్వంలో మంత్రివర్గం అత్యవసర సమావేశంలో నిర్ణయించింది. పర్యాటక ప్రాంతమైన థెల్దినియలో గత వారం ఓ అల్లరిమూక చేతిలో ఓ బౌద్ధుడు మృతి చెందడంతో మతకలహాలు చెలరేగాయి. ఘర్షణలు చెలరేగిన క్యాండీలో కర్ఫ్యూ విధించిన ప్రభుత్వం భద్రతా దళాలను, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కమాండోలను పెద్ద ఎత్తున తరలించింది. బౌద్ధ సింహళుల దాడిలో మైనారిటీలకు చెందిన 10 మసీదులు, 75 దుకాణాలు, 32 ఇళ్లు ధ్వంసమయ్యాయని ముస్లింలు చెప్తున్నారు. ఘర్షణలు తీవ్రమవడంతో భాష్పవాయువు గోళాలు ప్రయోగించిన భద్రతా సిబ్బంది రాత్రికి రాత్రే కర్ఫ్యూ విధించారు. దగ్ధమైన ఇంట్లో మంగళవారం ఓ ముస్లిం మృతదేహం బయట పడటంతో క్యాండీలో మళ్లీ ఉద్రిక్తత నెలకొంది. శ్రీలంకలో 2011 తర్వాత ఎమర్జెన్సీ విధించడం ఇదే తొలిసారి. కాగా, శ్రీలంకలో జరుగుతున్న 3దేశాల ట్వంటీ20 క్రికెట్ సిరీస్‌కు ఇబ్బంది లేదని, అందులో భారత జట్టు పాల్గొంటుందని బీసీసీఐ ప్రకటించింది. కొలంబోలో పరిస్థితి ప్రశాంతంగానే ఉందని తెలిపింది.

గుజరాత్‌లో ట్రక్కు బోల్తా.. 30 మంది మృతి



గుజరాత్‌లోని భావ్‌నగర్ జిల్లా రంఘోలా సమీపంలో మంగళవారం పెళ్లి బృందంతో వెళ్తున్న ఓ ట్రక్కు వంతెనపై నుంచి బోల్తా పడి 30 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో మరో 8 మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ, గుజరాత్ సీఎం విజయ్ రూపానీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.